ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 08.08.2025 | సంపుటి : 12 సంచిక : 20 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




## కొండెక్కిన బంగారం..

**టారీఫ్‌ల మోతతో మళ్లీ పసిడి పరుగులు**

న్యూఢిల్లీ(జనంసాక్షి):బంగారం ధర మళ్లీ కొండెక్కి కూర్చుంది. అమెరికా అధ్యక్షుడు టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. దీంతో అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగింది. ఆ ధరలను అనుసరించి దేశీయంగానూ

మిగతా 3లో..



## త్వరలో భారత్‌కు పుతిన్..!


న్యూఢిల్లీ(జనంసాక్షి):రష్యా అధ్యక్షుడు పుతిన్ త్వరలో భారత్ పర్యటనకు రానున్నట్లు తెలుస్తోంది. ఆయన పర్యటన తేదీలు ఖరారు చేస్తున్నట్లు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డొభాల్ వెల్లడించారు.ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న డొభాల్.. రష్యా భద్రతామండలి

మిగతా 3లో..

### బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంట్‌లో
## ఒత్తిడిపెంచండి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి వినతి
- కాంగ్రెస్ అధ్యక్షుడుతో మంత్రులతో కలసి ముఖ్యమంత్రి భేటీ
- బీసీ బిల్లును బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ

2లో



### తెలంగాణ విద్యా రంగానికి
## సేవలు అందిస్తాం

- సీఎం రేవంత్‌తో అమిటి యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అతుల్ చౌహాన్
- స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగస్వాములవుతామని వెల్లడి
- యూనివర్సిటీకి ఆమోదం తెలపడంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

2లో



### బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం
# మోకాలడ్డు

**రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకకుండా మోదీ,అమిత్‌షా అడ్డుకుంటున్నారు : సీఎం రేవంత్**

- భాజపా, బీఆర్ఎస్ బీసీ ద్రోహులు
- బీసీ వ్యతిరేకులకు గుణపాఠం చెప్పేలా త్వరలో కార్యచరణ
- బీసీలపై ప్రేముంటే బిల్లును వెంటనే ఆమోదించండి
- చిత్తశుద్ధిని నిరూపించుకోండి
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి

> బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడేందుకు ఢిల్లీ వచ్చాం. బుధవారం మహాధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం.రిజర్వేషన్లపై బీజేపీ విధానం ఏమిటో చెప్పాలి. ఢిల్లీలో ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. దేశంలో మైనార్టీలు సీఎంలు కావద్దా? మతం సాకుతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోంది కేంద్రం తలచుకుంటే 2 రోజుల్లోనే చట్టం ఆమోదం పొందుతుంది
> - సీఎం రేవంత్ రెడ్డి



ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్. మంత్రులు వివేక్, పొన్నం, సురేఖ, శ్రీధర్‌బాబు,తుమ్మల, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్, విజయరమణరావు, మేడిపల్లి సత్యం, ఎంపీ చామల తదితరులు

న్యూఢిల్లీ(జనంసాక్షి): బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో

మిగతా 2లో..

### అనేక రాష్ట్రాల ఓటర్ల జాబితాలో
# అవకతవకలు

**కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గంలో ఏకంగా లక్ష నకిలీ ఓట్లు**

- ఓటరు లిస్టును ఈసీ ఇవ్వకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది
- ఎగ్జిట్ పోల్స్, ఒపీనియన్ పోల్స్‌కు వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వచ్చాయి
- హరియాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఫలితాలే అందుకు ఉదాహరణ : రాహుల్



న్యూఢిల్లీ(జనంసాక్షి):కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. అనేక రాష్ట్రాల ఓటర్ల జాబితాలో నకిలీ వ్యక్తుల పేర్లు ఉన్నాయని ఆరోపించారు.ఎగ్జిట్ పోల్స్, ఒపీనియన్ పోల్స్‌కు వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వస్తున్నాయని, హరియాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఫలితాలు తమ అనుమానాలకు బలం చేకూర్చాయని చెప్పారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపించిన ఆయన.. ఇందుకు సంబంధించి మీడియా సమావేశంలో ఆ వివరాలు వెల్లడించారు. "మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారు. ఐదేళ్లలో నమోదైన

మిగతా 2లో..

> "ఏ పార్టీకైనా ప్రభుత్వ వ్యతిరేకత తప్పదు. కానీ కొన్ని కారణాల వల్ల ఒక్క బీజేపీకి మాత్రం ఆ సూత్రం వర్తించటంలేదు. ఎగ్జిట్‌పోల్స్, ఒపీనియన్ పోల్స్ ఒకరకంగా ఉంటే హరియాణా, మధ్యప్రదేశ్ ఎన్నికల ఆకస్మాత్తుగా ఫలితాలు భిన్నంగా వచ్చాయి. ప్రభుత్వ వ్యతిరేకత లేకపోవటానికి, ఫలితాలు మారటానికి వారు చెప్పిన కారణాలు అనేకం. ఆకస్మాత్తుగా కర్ణాటక, హరియాణా ఎన్నికల తేదీలు మార్చారు. దాంతో మా అనుమానం నిజమైంది. - రాహుల్‌గాంధీ,

## రాజగోపాల్‌రెడ్డికి షోకాజ్..!



**తీవ్రంగా పరిగణిస్తున్న క్రమశిక్షణ కమిటీ**

హైదరాబాద్(జనంసాక్షి):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ఇవాళ రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నారు. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ,

మిగతా 2లో..

### రష్యా యుద్ధం ఆపేస్తే భారత్‌పై సుంకాల తగ్గింపు గురించి
# ఆలోచిస్తా



- లేకుంటే మరిన్ని ఆంక్షలు తప్పవు
- మరోసారి హెచ్చరించిన ట్రంప్

వాషింగ్టన్(జనంసాక్షి):భారత్‌పై పెనాల్టీగా మరో 25 శాతం టారిఫ్ విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంపై సర్వత్రా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రష్యాతో చమురు వాణిజ్యం కారణంగానే ఆయన ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు చెబుతుండగా.. ఇదే పని చేస్తున్న ఈయూ, చైనాలాంటి దేశాల విషయంలో ట్రంప్ ఉదాసీనతపై భారత్ నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలో.. భారత్‌పై అదనపు సుంకాల నిర్ణయంపై ట్రంప్ వెనక్కి తగ్గుతారా?.. ఆయన ఏమన్నారంటే..స్థానిక కాలమానం ప్రకారం.. బుధవారం సాయంత్రం(భారత కాలమానం ప్రకారం గురువారం వేకువజామున) వైట్‌హౌజ్‌లోని తన ఓవెల్ ఆఫీస్‌లో మీడియా సమావేశంలో పాల్గొన్నారాయన. ఈ సందర్భంలో రష్యాతో చమురు వాణిజ్యం ఇంకా కొనసాగితే భారత్‌పై ద్వితీయ శ్రేణి ఆంక్షలు తప్పవంటూ హెచ్చరించారు. అయితే.. రష్యా నుంచి చైనా కూడా చమురును కొనుగోలు చేస్తోంది కదా.. కేవలం భారత్‌ను మాత్రమే ఎందుకు లక్ష్యంగా సుంకాల మోత మోగిస్తున్నారు? అని కొందరు మీడియా ప్రతినిధులు ట్రంప్‌నుప్రశ్నించారు. "ఇప్పటికి 8 గంటలకేగా గడిచింది. చూద్దాం ఏం జరుగుతుందో అంటూ సమాధానం ఇచ్చారాయన. మరిన్ని సుంకాలను మీరు చూడబోతున్నారు" అంటూ

మిగతా 2లో..



## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

- నామినేషన్లకు చివరితేదీ 21 ..25న ఉపసంహారణ
- సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక

న్యూఢిల్లీ (జనంసాక్షి): సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ పక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటు- వర్షాకాల సమావేశాల మొదటిరోజే ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ

మిగతా 2లో..

# వామ్మో వాన..

**హైదరాబాద్‌లో ఒకే గంటలో 9 సెం.మీల వర్షం**

### అధికారులు అప్రమత్తంగా ఉండండి :సీఎం రేవంత్



హైదరాబాద్(జనంసాక్షి):హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పంజాగుట్ట, ఎస్‌ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదాపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ-, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్

మిగతా 2లో..

### డబ్బులు చెలించండి.. వేగంగా గ్రీన్‌కార్డ్ సొంతం చేసుకోండి

ఏళ్లతరబడి నిరీక్షణకు చెక్‌పెట్టేలా కొత్త విధానానికి అమెరికా ఆమోదం

2లో..

### అధికారమిస్తే పింఛన్లు రద్దు చేశారు: హరీశ్



2లో..

### జస్టిస్ యశ్వంత్‌వర్మకు
## చుక్కెదురు

పిటిషన్‌ను కొటటేసిన సుప్రీం ధర్మాసనం

పార్లమెంట్‌లో అభిశంసనకు మార్గం సుగమం

2లో..




# మళ్లీ అధికారం మాదే..

**కేటీఆర్ జోస్యం.. అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తాం**

- మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు
- కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగెత్తారని వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి):రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు

మిగతా 2లో..



### మోదీ విదేశాంగ విధానాల వైఫల్యం వల్లే
## సుంకాల మోత

**కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే**

న్యూఢిల్లీ(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మన దేశంపై సుంకాల మోత మోగించారు. ఇదంతా ప్రధాని నరేంద్రమోదీ అనుసరిస్తోన్న విదేశాంగ విధానం వైఫల్యం వల్లేనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

మిగతా 9లో..

### టారీఫ్ బెదిరింపులకు
## భయపడేది లేదు

- దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడం
- ట్రంప్ 'టారిఫ్ వార్'పై ప్రధాని మోదీ స్పందన
- స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం



న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని,ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్దంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు- ప్రకటించారు. ఈ పరిణామాలపై

మిగతా 2లో..

### చేనేత ఉపాధి మాత్రమే కాదు...
# వారసత్వ కళ



- ఈ రంగానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం
- పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్(జనంసాక్షి):చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్త కళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రాన్నిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్రర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును

మిగతా 2లో..

# రష్యా యుద్ధం ఆపేస్తే భారత్‌పై సుంకాల తగ్గింపు గురించి ఆలోచిస్తా

బదులిచ్చారు.ఉక్రెయిన్ సంక్షోభ నేపథ్యంతో.. అమెరికా రష్యాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. తాను వద్దన్నా కూడా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోళ్లు జరుపుతోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గుర్రుగా ఉన్నారు. ఈ క్రమంలోనే.. రెండు విడతలుగా భారత్‌పై 50 టారిఫ్ విధించారు. ఇప్పుడు ఆంక్షల హెచ్చరికలూ జారీ చేయడం గమనార్హం.అయితే ఉక్రెయిన్‌-రష్యా శాంతి చర్చల్లో భాగంగా అతిత్వరలో ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్‌స్కీలను కలవనున్నట్లు వైట్‌హౌజ్ అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో.. ఒకవేళ ఉద్రిక్తతలు చల్లారితే భారత్‌పై అదనపు సుంకాల నిర్ణయాన్ని తొలగిస్తారా? అనే ప్రశ్న ట్రంప్‌కు ఎదురైంది. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. ఆ అంశాన్ని తర్వాత పరిశీలిస్తాం అని పేర్కొన్నారు.ఇక రష్యాతో ఆయిల్ కొనుగోలు జరుపుతున్న చైనాపైనా సుంకాల మోత తప్పదా? అనే ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. ''ఇప్పుడే ఏం చెప్పలేను.. బహుశా అది జరగొచ్చు. భారత్ విషయంలో అది జరిగింది. అలాగే మరి కొన్ని దేశాలకూ అది తప్పకపోవచ్చు. అందులో చైనా కూడా ఉండొచ్చు'' అని అన్నారాయన.ఉక్రెయిన్ దురాక్రమణకు ప్రయత్నిస్తున్న రష్యాతో వాణిజ్య ఒప్పందాలు చేసే దేశాలను ఉపేక్షించబోనంటూ ట్రంప్ మొదటి నుంచి చెబుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్‌పై తొలుత 25 శాతం, తాజాగా మరో 25 శాతం టారిఫ్‌లను ప్రకటించారు. దీంతో.. భారత్‌పై అమెరికా సుంకాలు 50 శాతానికి చేరిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిర్ణయంపై భారత్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది.

## టారీఫ్ బెదిరింపులకు భయపడేది లేదు

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే అని మోదీ వ్యాఖ్యానించారు. ఎం.ఎస్.స్వామినాథన్ గౌరవార్థం స్మారక నాణెం, స్టాంపును కూడా విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సహా భారతీయ వస్తువులపై సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక, కొత్తగా విధించిన అదనపు 25శాతంసుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడింది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అగ్రరాజ్యం ఆగ్రహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ- ఇచ్చారు. ట్రంప్ మతిపోయేలా సమాధానం ఇచ్చారు. మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్దమే. భారత్ కూడా సిద్దమే అని మోదీ స్పష్టం చేశారు.

## జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ- విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణనలోకి తీసుకొన్నట్లు- పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హమని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు-చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపోవడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది..

## డబ్బులు చెలించండి.. వేగంగా గ్రీన్‌కార్డ్ సొంతం చేసుకోండి

**న్యూయార్క్(జనంసాక్షి):**అమెరికాలో శాశ్వత నివాసం కోసం జారీ చేసే గ్రీన్ కార్డులను పొందడం కోసం భారత్ సహా చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ దేశస్థులు ఏళ్లతరబడి నిరీక్షించాల్సి వస్తుంది.దానికి చెక్ పెట్టేలా ఓ షార్ట్‌కట్ మార్గాన్ని అమెరికా ప్రభుత్వం ప్రతిపాదించింది. గ్రీన్‌కార్డు కోసం 10 ఏళ్లుగా ఎదురుచూస్తున్నవారు 20 వేల డాలర్లు (రూ.17.5 లక్షలు) చెల్లిస్తే త్వరగా వారి దరఖాస్తును పరిశీలించే అవకాశాన్ని ఆ ప్రతిపాదిత బిల్లులో పేర్కొంది. డిగ్నిటీ యాక్ట్ ఆఫ్ 2025 పేరిట ఆ బిల్లును తీసుకువచ్చారు. ''దశాబ్దాలుగా నలుగుతోన్న సమస్యకు పరిష్కారం చూపేందుకు ఈ బిల్లును ప్రవేశపెట్టాం'' అని చట్టసభ సభ్యురాలు మారియా ఎల్విరా సలజార్ పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం మోకాలడ్డు

రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాల న్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పింద న్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

## తెలంగాణ విద్యా రంగానికి సేవలు అందిస్తాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమిటి యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అతుల్ చౌహాన్**

**- స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగస్వాములవుతామని వెల్లడి**

**- యూనివర్సిటీకి ఆమోదం తెలపడంపై కృతజ్ఞతలు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**తెలంగాణ విద్యా రంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని అమిటీ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్స్‌లర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీతో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీకి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ యూనివర్సిటీ ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

## తుదివరకు పోరాడుతాం

**కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం: మంత్రి పొన్నం ప్రభాకర్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

న్యూఢిల్లీ,ఆగస్ట్7(జనంసాక్షి)

:బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని ఖర్గేకు సీఎం వివరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుం టుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు.రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని ఇ÷ూ చట్టం చేసిందని, ఇ÷ూ చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు.

## రాజగోపాల్‌రెడ్డికి షోకాజ్..!

నియోజకవర్గ ప్రజల కోస మే మునుగోడు నుంచి పోటీ చేసినట్లు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. త నకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయో గపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాటాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుం టానన్నారు.''పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టుకుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలనుకుకోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయను'' అని అన్నారు.

## వామ్మో వాన..

అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చే 2 రోజులపాటు- రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు.రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు- సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్‌డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు- అవసరం. ఎన్‌డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

## అధికారమిస్తే పింఛన్లు రద్దు చేశారు

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2 లక్షల పింఛన్లను రద్దు చేసిందని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. పింఛను మొత్తం రూ.4వేలకు పెంచుతామని ఇంకా పెంచలేదని ఆయన విమర్శించారు. చంద్రబాబుకు గురుదక్షిణగా గోదావరి జలాలను తరలిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కన్నేపల్లి పంపులను ఆన్‌చేస్తే అన్ని ప్రాజెక్టులు నిండుతాయన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా చేస్తే కేసులు పెట్టారన్నారు.

# అనేక రాష్ట్రాల ఓటర్ల జాబితాలో అవకతవకలు

వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువ. మహారాష్ట్రలో లోక్‌సభ, విధానసభ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారు. ఓటర్ల జాబితా మాకు ఇచ్చేందుకు ఈసీ నిరాకరించింది. అది దేశ సంపద.. దానిని ఎందుకు చూపించట్లేదు'' అని రాహుల్ ప్రశ్నించారు.అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న తమ అనుమానం మహారాష్ట్ర ఫలితాలతో నిజమైందన్నారు. మెషిన్ రీడ్ చేయగల ఓటరు లిస్టును ఎన్నికల సంఘం ఇవ్వకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందన్నారు. అటు కర్ణాటకలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 6.5లక్షల ఓట్లకు గాను లక్ష ఓట్లు నకిలీవి, తప్పుడు చిరునామావేనని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ, మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ ఓటర్ల జాబితాను విశ్లేషించామని రాహుల్ గాంధీ వెల్లడించారు. ''ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో 11,965 డూప్లికేట్ ఓటర్లు, 40,009 నకిలీ, తప్పుడు చిరునామా, 10,452 బల్క్ లేదా సింగిల్ అడ్రస్, 4132 తప్పుడు ఫొటోలు ఉన్న ఓటర్లు, మరో 33,692 ఓటర్లు ఫారం-6 దుర్వినియోగం చేశారు'' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. కర్ణాటకలో ఓటర్ల జాబితా విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం స్పందించింది. ''ఓటర్ల జాబితాలో అనర్హులను చేర్చారని, అర్హులైన ఓటర్లను మినహాయించారని ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో.. సంబంధిత ఓటర్ల వివరాలు డిక్లరేషన్ రూపంలో అందజేయండి. తద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటాం'' అని రాహుల్ గాంధీకి ఓ లేఖ రాసింది.



# మళ్లీ అధికారం మాదే..

ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెల్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-కై-÷-వరీ పెట్టి

## చేనేత ఉపాధి మాత్రమే కాదు.. వారసత్వ కళ

సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు- వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు-చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు- విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒఐఐ ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

## తెలుగు చలనచిత్ర కార్మికుల సమ్మెకు సిపిఎం మద్దతు

### ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలి : రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆగస్టు 4వ తేదీ నుండి తెలుగు రాష్ట్రాల్లోని చలనచిత్ర కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటిస్తున్నట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. 24 క్రాఫ్ట్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ లో పనిచేస్తున్న వేలాది కార్మికులకు సంబంధించిన వేతనాల పెంపు విషయంలో చలనచిత్ర రంగంలోని నిర్మాతలు మొండి పట్టుదలకు పోకుండా వారితో చర్చలు జరిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు వేతనాలు పెంచాలని కార్మికులు కోరుతున్నారని, 2022 సంవత్సరంలో అగ్రిమెంట్ జరిగిందని తెలిపారు. మూడేళ్ల నుండి వేతనాలు పెంచలేదని, పైగా గతంలోనే వేతన ఒప్పందం సందర్భంగా 30% పెంపుదలకు హామీనిచ్చారని, ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని కార్మికులు డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్నారని, అసంఘటిత రంగంగా వున్న కార్మికులు ఏరోజు కారోజు పని దొరికితే గానీ కుటుంబాలు గడవని కార్మికులే ఎక్కువగా వున్నారని తెలిపారు. భారీ బడ్జెట్ వున్న సినిమాలు, వందల కోట్ల రూపాయల మార్కెట్ చేస్తున్న సందర్భంలో కార్మికుల వేతనాల కోసం బేషజాలకు పోకుండా నిర్మాతలు పరిష్కారం కోసం పూనుకోవాలని, ఈ పరిస్థితులలో ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం జరిగే విధంగా పరిష్కారం చేయాలని, ఫిల్మ్ ఛాంబర్, నిర్మాతల మండలి వారితో చర్చలు జరిపి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## అంతర్గాంలో విమానాశ్రయ ఏర్పాటుకు మార్గం సుగమం చేయాలి

### పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు



**గోదావరిఖని (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా, అంతర్గం మండలంలో విమానాశ్రయం నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరుతూ రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్, పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు విజయరమణరావు కలిసి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిని న్యూఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పెద్దపల్లి జిల్లా భౌగోళికం, పరిశ్రమలు, జనాభా వృద్ధి, రవాణా అవసరాలు తదితర అంశాలను మంత్రికి వివరించి, విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాలో వాణిజ్య, పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. కేంద్ర మంత్రి ఈ అంశాన్ని సానుకూలంగా పరిగణించారని, అవసరమైన సాంకేతిక పరిశీలనల అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ చర్యలతో పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి మరింత ఊపునిచ్చే అవకాశం ఉందని శాసనసభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు

- నగరంలో నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం
- ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి
- జీహెచ్ఎంసీ అధికారులు, హైడ్రా అధికారుల సమన్వయం చేసుకోవాలి
- హైదరాబాద్ మహానగర మేయర్ గద్వాల విజయలక్ష్మి



**హైదరాబాద్, ఆగస్ట్ 7 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. నగరంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో దృష్ట్యా గురువారం సాయంత్రం మేయర్ శ్రీమతి గద్వాల విజయలక్ష్మి జోనల్ కమిషనర్లు, జీహెచ్ఎంసీ విభాగాల ఉన్నతాధికారులు, డిప్యూటీ కమిషనర్ లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, నగరంలో ఈ రోజు, రేపు వర్షాలు కురిసే అవకాశం ఉందని మేయర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జోనల్ కమిషనర్లు, జీహెచ్ఎంసీ విభాగాల ఉన్నతాధికారులు, డిప్యూటీ కమిషనర్ లు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని సూచించారు. హైడ్రాతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వర్షం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, నీటి నిలిచే ప్రాంతాల (వాటర్ లాగింగ్ పాయింట్స్)పై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. వర్షానికి సంబంధించిన ఫిర్యాదులు లేదా సహాయం కోసం ప్రజలు జీహెచ్ఎంసీ-డీఆర్ఎఫ్‌ను 040-29555500, 040-21111111 లేదా 9000113667 నంబర్లలో సంప్రదించాలని, లేదా హైడ్రాకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వర్షాల వల్ల ప్రజలకు అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ అవసరమైన చర్యలు తీసుకుంటుందని మేయర్ స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని మేయర్ విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణి రక్షణ విభాగంలో పనిచేసే ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు తమ వేతనాలు పెంచాలని నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెరిగాయని,సింగరేణిలో మాత్రం అమలు చేయడం లేదన్నారు.వేతనాలు పెంచుతామని సింగరేణి యాజమాన్యం లేబర్ కమీషనర్ వద్ద ఒప్పందం చేసిందని కానీ అమలు చేయలేదని ఆరోపించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమను రెగ్యులర్ చేస్తామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి ఆ హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు.బేసిక్ పై 8.33 శాతం చెల్లిస్తున్నా బోనస్ ని 20 శాతానికి పెంచాలని కోరారు.ఖాళీ క్వార్టర్లను తమకు కేటాయించాలని,తమ ఒక్కరికే కాకుండా కుటుంబ సభ్యులకు సైతం వైద్య సౌకర్యం అందించాలన్నారు.అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతున్నారని, సింగరేణిలో సైతం పెంచాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది సిరిపురం రాజేశం,రాందేని శ్రీనివాస్, కలవేన స్వామి,జె.భరత్ కుమార్,ఎం.సంతోష్,రామినేని ప్రసాద్,పేరం రాజేశ్,సురేష్,గురునాథం,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన బంగారం

పసిడి ధరకు రెక్కలొచ్చాయి. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒకేరోజు రూ.3,600 మేర పెరిగి రూ.1.02,620 వద్ద రికార్డు స్థాయికి చేరింది. బుధవారం నాటికి దిల్లీలో 10 గ్రాముల బంగారం రూ.99,020గా ఉందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. సాయంత్రం 7 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ 10 గ్రాములు రూ.1.03 లక్షలు పలుకుతోంది.మరోవైపు వెండి ధర సైతం కిలోకు రూ.1500 మేర పెరిగి రూ.1.14 లక్షలకు చేరింది. అంతర్జాతీయ విపణి విషయానికొస్తే.. న్యూయార్క్ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఔన్సు 3,379 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 38.34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర ఒక్కసారిగా పెరుగుదల వెనుక వాణిజ్య అనిశ్చితులే కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్‌పై అదనంగా అమెరికా 25 శాతం సుంకం విధించడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం విషయంలో అనిశ్చితి నెలకొందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని ప్రవీణ్‌సింగ్ అనే మరో అనలిస్ట్ పేర్కొన్నారు. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు, డాలర్ విలువ క్షీణించడం వంటివి కూడా పసిడి వైపు పెట్టుబడులు మళ్లడానికి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# త్వరలో భారత్‌కు పుతిన్..!

సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశమైన అనంతరం ఈ ప్రకటన చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన వేళ ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఏడాది చివర్లో పుతిన్ భారత్‌కు వచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దండయాత్ర అనంతరం ఆయన భారత్‌కు రావడం ఇదే మొదటిసారి అవుతుంది. ఇదిలా ఉండగా.. గత ఏడాది ప్రధాని మోదీ, పుతిన్ రెండుసార్లు కలుసుకున్నారు. జుల్కైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ మాస్కోకు వెళ్లారు. ఆ సందర్భంలో ఆయన ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్' అందుకున్నారు. అక్టోబరులో బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో మరోసారి సమావేశమయ్యారు.

# ఇన్‌స్టాలో భార్య ఫోటోలతో వేధింపులు

### ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు

**హైదరాబాద్, ఆగస్ట్7 (జనంసాక్షి) :** సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ విషయం వెలుగు చూసింది. ఓ వ్యక్తి తన సొంత భార్య ఫోటోలను ఇన్‌స్టాలో పెట్టి వేధింపులకు దిగాడు. పెళ్లయిన మూడు నెలలకే భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమె ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టి వేధింపులకు పాల్పడ్డాడు. రాంగోపాల్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమ్ రాజ్, ఓ యువతి మూడు నెలల క్రితం ఆర్య సమాజ్‌లో వివాహం చేసుకున్నారు. మద్యానికి బానిసైన భీమ్‌రాజ్ కొన్ని రోజులుగా భార్యను వేధిస్తున్నాడు. ఆమెకు సంబంధించిన అసభ్యకరమైన ఫోటోలతో పాటు- దుర్భాషలాడుతూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టులు పెట్టాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి పుట్టింటికి వచ్చి ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త భీమ్‌రాజ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## బీఆర్ఎస్వీ ప్రత్యేక గూగుల్ స్కానర్ పోస్టర్ విడుదల



**హైదరాబాద్ (జనంసాక్షి) :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంటల తారకరామారావు ఆధ్వర్యంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌ను రాష్ట్ర బీఆర్ఎస్వీ కార్యదర్శి రాజేష్ నాయక్ రూపొందించారు. ఎన్నికల ముందు యువతను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన యూత్ డిక్లరేషన్, 420 హామీలు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలు నేటికి కేవలం కాగితపు ప్రకటనలగానే మిగిలిన నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బహిర్గతం చేయడమే ఈ ప్రచార పోస్టర్ లక్ష్యం. దాదాపు సంవత్సరం కాలం గడుస్తున్నా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిన ప్రభుత్వం ఈరోజు నాటికి కూడా తన హామీలను అమలు చేయలేదని నేతలు విమర్శించారు. ఈ పోస్టర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా కాంగ్రెస్ మేనిఫెస్టో, యూత్ డిక్లరేషన్, 420 హామీలు, అలాగే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క చేసిన హామీల వీడియోలు అన్ని ఒకే చోట పొందుపర్చడం జరిగింది. ఈ కోడ్ ద్వారా ప్రజలు నిజాలను తెలుసుకునే వీలుంటుంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను తెరిచి, యువతను మోసం చేసిన తీరును గమనించి, తక్షణమే తమ హామీలను అమలు చేయాలి" అంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగానికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. యువతను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లా ప్రవీణ్ రెడ్డి , వల్లమల్ల కృష్ణా, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలి

### తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్ అన్నారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించవలసిన 5 పెండింగ్ డిఎలు వెంటనే విడుదల చేయాలని 51% ఫిట్మెంట్తో వెంటనే పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాపిత సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి. ఫసియొద్దీన్, కె. యాదనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే పిఆర్సి ప్రకటించి 5 పెండింగ్ డిఎలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనిపక్షంలో అన్ని సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్ర వ్యాపితంగా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సదస్సులో వైద్య ఆరోగ్య రంగంలోని వివిధ సంఘాల నాయకులు ఎస్. మురళీధర్ రెడ్డి, ఎ. రమేష్ నాయక్, కె. బలరాం, బి. దేవిసింగ్, ఎస్. హరిశంకర్, బైరపాక శ్రీనివాస్, ఎస్.కె. ప్రసన్న, వి. మరియమ్మ, వై. ప్రమీల, వి. భూలక్ష్మి, వి. నవీన్, ఎన్. దేవయ్య, జె. సుధాకర్, వి. విజయవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

- 430 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన స్టేషన్ ఘన్పూర్ సిఐ వేణు

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 07 ( జనం సాక్షి ) :** గంజాయి అమ్మిన, గంజాయి సేవించిన అట్టివారిపై చట్టపరంగా చర్యలు తప్పవని స్టేషన్ ఘన్పూర్ సిఐ వేణు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు06 న ఘనపూర్ ఎస్ఐ జి రమేష్ తన సిబ్బంది తో ఘనపూర్ బస్టాండ్ వద్ద మధ్యాహ్నం పెట్రోలింగ్ చేయుచుండగా కొత్తపెల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మహమ్మద్ ఇంతియాజ్ ఒక చేతి సంచి పట్టుకొని నడుచుకుంటూ అనుమానస్పదంగా ఉండి పోలిసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే అతనిని ఆపి సంచిని చెక్ చేయడం జరిగిందన్నారు. అందులో 430 గ్రాములు ఎండు గంజాయి ఉండి, దాని విలువ సుమారు 21,500 రూపాయలు గల దానిని ఇతరులకు అమ్మడానికితెచ్చినానని తెలుపగా అట్టి వ్యక్తిని పట్టుకొని,గంజాయిని స్వాదీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి గురువారం అతనిని రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నా రు. ఎవరైనా విద్యార్థులకు, యువతకు అమ్ముతూ వారిని గంజాయికి బానిసలుగా చేస్తున్నావారిని, ఇటు వంటి చెడు అలవాట్లను ప్రోత్సహించిన గంజాయి తాగడానికి ప్రేరేపించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసు కుంటామని,యువత గంజాయికి అలవాటు పడి తమ భవిష్యత్ ను పాడు చేసుకోవద్దని అలాగే గంజాయి ను ఎవరైనా అమ్మిన రవాణా చేసిన సేవించిన వారిపై ఎన్ డిపిఎస్ ఆక్ట్ ప్రకారం కటిన చర్యలు ఉంటాయని ఘనపూర్ సీఐ వేణు తెలిపారు. ఇట్టి గంజాయి పట్టు కున్న ఎస్ఐ జి రమేష్, హెడ్ కానిస్టేబుల్ మగ్దుం, కాని స్టేబుల్స్ నరేష్, శ్రీనివాసరావు, మల్లేష్, జమాలుద్దిన్, మారుతిలను సీఐ వేణు అభినందించారు.

## స్ట్రక్చర్ మీటింగ్‌లో ఒప్పుకున్న డిమాండ్ల అమలుకు సర్క్యులర్ లు జారీ చేయండి..

- జూలై 31 న జరిగిన మెడికల్ బోర్డు లో అనారోగ్యం తో బాధపడుతున్న వారిని ఫిట్ చేసి వారికి అన్యాయం చేశారు..
- వారికి మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి అన్ఫిట్ చేయండి..
- సిఅండ్ ఎండి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటియుసి తో యాజమాన్యం జరిపిన స్ట్రక్చర్ కమిటీ మరియు డైరెక్టర్ ఫా స్థాయి సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్ల పై ఇంత వరకు అమలు కోసం సర్క్యులర్ లు యాజమాన్యం జారీ చేయలేదని, దీని వల్ల కార్మికులు సమస్యలు పరిష్కారం కాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సర్క్యులర్ లు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ కు గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు గురువారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు కార్మికుల సమస్యల పై సి అండ్ ఎండి తో చర్చలు జరిపారు, ప్రధానంగా సింగరేణి సి అండ్ ఎం డి, డైరెక్టర్ల స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం ఒప్పుకున్న పలు డిమాండ్లపై ఇంత వరకు అమలు కోసం సర్క్యులర్ లు జారీ కాలేదని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లగా పదిహేను రోజుల్లో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్ల పై సర్క్యులర్ లు జారీ చేయించి అమలు చేస్తామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ప్రధానంగా మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్ అనారోగ్యం తో అండర్ గ్రౌండ్ లో మెడికల్ అన్ఫిట్ ఐతే వారికి సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి మరియు ఈపీ ఆపరేటర్లకు డి నుంచి సి, సి నుంచి బి కి ఖాళీలతో సంబంధం లేకుండా ప్రమోషన్ల ఇవ్వడానికి, మారుపేర్ల సమస్యను పరిష్కరించేందుకు నోట్ ఫైల్ రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ దగ్గర ఉన్నందున యాజమాన్యం మారుపేర్ల సమస్య వెంటనే పరిష్కారం అయ్యేలాగా గవర్నమెంట్ తో పాటు అడ్వకేట్ జనరల్ ను సంప్రదించి కృషి చేయాలని వారు కోరారు. జూలై 31 న కొత్తగూడెం లో జరిగిన మెడికల్ బోర్డులో 55 మంది మెడికల్ బోర్డుకి హాజరు కాగా ఐదుగురిని మాత్రమే అన్ఫిట్ చేశారని, అనారోగ్యం తో బాధపడుతున్న వారికి మళ్లీ మెడికల్ బోర్డు పెట్టాలని వారు సి అండ్ ఎండి ని కోరారు.

# అనిల్ శాస్త్రిని కలిసిన ఉప్పల



**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** లాల్ బహదూర్ శాస్త్రి కుమారుడు అనిల్ శాస్త్రిని టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కలిసారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఆయన పార్లమెంటు సభ్యుడిగా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర ఆర్థిక మంత్రి పదవిని కూడా నిర్వహించారని తెలిపారు. ఆయన్ని కలవడం ఆనందంగా ఉందని అభిప్రాయపడ్డారు.

# చెట్టును ఢీకొన్న కారు.. ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

**మెదక్, ఆగస్ట్ 7 (జనంసాక్షి) :** మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదంజరిగింది. ఇందులో ఇద్దరు దుర్మరణం చెందారు. కారు చెట్టుకు ఢీకొనడంతో వీరు ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామం వద్ద నర్సాపూర్ - తూప్రాన్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. శివ్వంపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కొడకంచి బాలమణి (70), నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కారు డ్రైవర్ ఉప్పలపు ఆంజనేయులు (35) శివంపేట నుంచి నర్సాపూర్‌కు వెళ్తుండగా నర్సాపూర్-తూప్రాన్ 161 జాతీయ రహదారిపై శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామం చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కారు అదుపుతప్పి చెట్టు-ను ఢీకొంది. సీటు- బెల్టు పెట్టు-కోకపోవడం, ఎయిర్ బెలూన్ తెరుచుకోకపోవడంతో బాలమణి, ఆంజనేయులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి శవపరీక్షకు తరలించినట్లు- ఎస్సై తెలిపారు.



# అగ్రరాజ్యం.. కపట నీతి

తనను తాను అగ్రరాజ్యంగా చెప్పు కుం టూ.. ప్రపంచ దేశాలకు పెద్దన్నలా వ్యవహరి స్తున్నానని భావిస్తున్న అమెరి కా.. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-గాజా యుద్ధాల పట్ల ద్వంద నీతిని ప్రదర్శిస్తున్నది. ఉక్రెయిన్ పై రష్యా దాడికి పరోక్ష సహకారం అందిస్తు న్నారనే ఆరోపిస్తూ.. ట్రంప్ ఇప్పటికే భారత్ పై 25శాతం సుంకాలు విధించారు. అయినా ఇండియా వెనకడుగు వేయక పోవడంతో తాజాగా మరో 25 శాతం సుంకాలను పెంచుతున్నట్లు ప్రకటించారు. అంటే భారత దిగుమతులపై అమెరికాలో 50 శాతం సుంకాలు అమలవుతాయన్న మాట. అంతేకాకుండా రష్యాకు సహకరించే చైనాతో పాటు ఇతర దేశాలపైనా చర్యలుంటాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో సామాన్య పౌరుల మరణాల గురించి ప్రస్తావిస్తున్న అమెరికన్ ప్రెసిడెంట్ కు.. ఇజ్రాయెల్-గాజా యుద్ధంలో మరణిస్తున్న చిన్నారులు, మహిళలు, వృద్ధుల మృత్యుఘోష వినిపించడం లేదా? ఆకలితో అలమటిస్తూ పోషకాల లోపంతో మరణిస్తున్న చిన్నారుల ఆర్తనాదాలు చెవికెక్కడం లేదా? స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం, మానవ హక్కులు అంటూ ప్రపంచానికి ప్రవచనాలు బోధించే అమెరికా.. రెండు ప్రధాన యుద్ధాల పట్ల ద్వంద నీతిని ప్రదర్శిస్తున్నది. అగ్రరాజ్యం మాటలు, చేతల మధ్య స్పష్టమైన వైరుధ్యం కనిపిస్తున్నది. దీంతో అగ్రరాజ్యం నైతికతలో రాజకీయ ప్రయోజనాలే ప్రధానమని స్పష్టంగా అర్థమవుతున్నది.

**ఉక్రెయిన్ కోసం గగ్గోలు.. రష్యాపై ఆంక్షలు**

నాటోలో సభ్యత్వం కోసం ఉక్రెయిన్ పావులు కదుపుతున్నదని తెలియగానే 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్ పై రష్యా దాడులు ప్రారంభించింది. అయినా 2022లో ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం కోసం దరఖాస్తు చేయగా.. దాడులను మరింత ముమ్మరం చేసింది. ఉక్రెయిన్ కు నాటోలో సభ్యత్వమిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అగ్రరాజ్యాన్ని సైతం హెచ్చరించింది. అయితే సభ్యత్వం ఇవ్వాలా? వద్దా? అనే దానిపై నాటో దేశాలు ఇప్పటికీ తమ నిర్ణయాన్ని ప్రకటించకపోయినా.. రష్యా దాడులను అవి ఖండించాయి. రష్యా చర్యలను అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనగా, ఐరోపా భద్రతకు ముప్పుగా అభివర్ణించాయి. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా చమురు, గ్యాస్, వాణిజ్యం, ఆర్థిక లావాదేవీలపై ఆంక్షలు విధించాయి. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవద్దని ఇతర దేశాలపై ఒత్తిడి తెస్తున్నాయి. అంతేకాకుండా అమెరికాతోపాటు జర్మనీ, బ్రిటన్, నార్వే, డెన్మార్క్, స్వీడన్, నెదర్లాండ్స్, పోలాండ్, లిథువేనియా వంటి యూరోపియన్ దేశాలు ఉక్రెయిన్ కు యుద్ధ ట్యాంకులు, యాంటీ ట్యాంక్ క్షిపణులు.. డ్రోన్లు, ఇతర ఆయుధాలు సరఫరా చేయడమే కాకుండా ఆర్థిక సహకారమందిస్తున్నాయి. మరోవైపు రష్యా ఆస్పత్రులు, పాఠశాలలపైనా దాడులు చేస్తున్నదని గగ్గోలు పెడుతున్నాయి.

**గాజాపై మౌనం.. ఇజ్రాయెల్ కు సహకారం..**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన ఏడాదిన్నర తర్వాత అంటే 2023 అక్టోబర్ లో ఇజ్రాయెల్- గాజా యుద్ధం ప్రారంభమైంది. అయితే ఇక్కడ ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. పాఠశాలలు, ఆస్పత్రులు, సామాన్య పౌరులు నివసించే ఇండ్లు అనే తేడా లేకుండా బాంబుల వర్షం కురిపిస్తున్నది. చిన్నారులు, మహిళలు, వృద్ధులను సైతం బలితీసుకుంటున్నది. మానవతా సహాయం అందకుండా అడ్డుగోడగా నిలిచి ఆకలి మరణాలకు కారణమవుతున్నది. కానీ ఇవేమీ అగ్రరాజ్యం అమెరికాకు కనిపించడం లేదు. అయితే గాజాపై దాడులను కనీసం ఖండించని అమెరికా.. మరోవైపు ఇజ్రాయెల్ కు బిలియన్ డాలర్ల ఆయుధాలను సరఫరా చేస్తున్నది. యుద్ధ నేరాల విషయంలో రష్యా పట్ల కఠినంగా వ్యవహరించిన అమెరికా.. ఇజ్రాయెల్ విషయంలో మాత్రం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో వచ్చిన తీర్మానాలను వీటో చేసింది. ఇజ్రాయెల్ యథేచ్ఛగా అనేక ఉల్లంఘనలకు పాల్పడుతున్నా ఎటువంటి ఆంక్షలు విధించలేదు. కనీసం విమర్శించలేదు.

**గాజాతో పోల్చుకుంటే మరణాలు అతి తక్కువ..**

గాజాతో పోల్చుకుంటే ఉక్రెయిన్ లో మరణాల శాతం చాలా తక్కువ. 2023 అక్టోబర్ నుంచి గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో సుమారు 60-80 వేల మంది వరకు మరణించారని గాజా ఆరోగ్యమంత్రిత్వ శాఖ, నేచర్ నివేదికల ద్వారా స్పష్టమవుతున్నది. ఇందులో సుమారు 18 వేల మంది చిన్నారులు ఉండగా, 15 వేల కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు. రెండు వేల మంది వరకు వృద్ధులు ఉన్నట్టు అంచనా. 19 లక్షల మంది నిర్వాసితులయ్యారు. గాజాలో మరణించిన వారిలో 59.1 శాతం మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఉన్నారని లాన్సెట్ ఒక నివేదికలో స్పష్టం చేసింది. ఇప్పటికే వందలాది మంది ఆకలితో మరణించినట్టు పలు రిపోర్టుల ద్వారా తెలుస్తున్నది. ఇందులోనూ 80 శాతం మంది చిన్నారులు ఉండడం మనసులను కలచివేస్తున్నది. అదే ఉక్రెయిన్ లో పౌరమరణాలు 11 వేల వరకు మాత్రమే ఉంటాయని ఒక అంచనా. అంటే గాజాతో పోల్చుకుంటే ఉక్రెయిన్ లో మరణాల శాతం చాలా తక్కువ.

**ఇలాంటి నీతి ప్రపంచానికి ఎప్పటికైనా ముప్పే**

మానవ హక్కుల విషయంలో రష్యాను పదేపదే విమర్శిస్తున్న అమెరికా.. ఇదే ఇజ్రాయెల్ విషయంలో మాత్రం మౌనంగా ఉండడం అగ్రరాజ్యం ద్వంద నీతికి నిదర్శనంగా నిలుస్తున్నది. అంటే మానవ హక్కులు అనేది రాజకీయ ప్రయోజనాలు సాధించేందుకు ఒక ఆయుధంలా మాత్రమే పని కొస్తున్నాయనేది స్పష్టమవుతున్నది. ఇప్పటికే బ్రెజిల్ తో పాటు మరికొన్ని దేశాలు అమెరికా ద్వంద్వ వైఖరిని విమర్శించాయి. అగ్రరాజ్యం వహిస్తున్న ఈ ద్వంద వైఖరి అంతర్జాతీయ న్యాయవ్యవస్థ, నైతికతపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తున్నది. ఇది ప్రపంచ శాంతి, స్థిరత్వానికి ఎప్పటికైనా ముప్పే. అంతర్జాతీయ చట్టాలు, మానవ హక్కుల పట్ల అందరికీ సమానమైన విధానం అవలంభించడం ద్వారా మాత్రమే అమెరికా అంతర్జాతీయంగా తన విశ్వసనీయతను నిరూపించుకోగలదు.




**-మహమ్మద్ ఆరిఫ్,**
**7013147990**

## గీతలు చెరపిన సీతలు

సునామీలా చెలరేగిన కోరికలు
తాళి తెంపి చేస్తున్న వేడుకలు
నిప్పులు కక్కుతూ ఉబికి వచ్చే లావాలా
ప్రవహించే వాంఛలు ,
బంధాలను రక్త సంబంధాలను
సజీవ దహనం చేసే నిప్పు కణికలు
ఆస్తిపై ఆసక్తి కన్న వారినే కడతేర్చే
మానవ మృగాలకు దయా దాక్షిణ్యాలు నాస్తి
వావి వరుసలు లేని కాంక్షలు,
వయసుతో సంబంధంలేని తృష్ణలు
విహంగాలై విహరించి
బరి తెగించి తీర్చు కునే
శారీరిక ఆకాంక్షలు
ప్రియురాలు చేసే హత్యలతో
ప్రియుని ఘాతుకాలతో
జీవితాలు అల్లకల్లోలం
గీతలు దాటిన సీతలు కొందరు
నుదుటి గీత గీసుకున్న
వనితలు మరికొందరు

**పూసాల సత్యనారాయణ**
హైదరాబాద్, 9000792400

# ఆదివాసీల నెత్తురుతో ఆపరేషన్ కగార్




చత్తీస్ఘడ్‌లో ఆపరేషన్ కగార్ పేరుతో 52 ఎన్‌కౌంటర్లలో ఇప్పటికే 520 మందిని ప్రభుత్వాలు హత్య చేశాయి. అందులో 400 వరకు ఆదివాసీలు ఉంటే, 150 వరకు ఆదివాసీ మహిళలే ఉన్నారు. ఈ ఆపరేషన్ కగార్ ముగిసే వరకు ఇంకెంత మంది ఆదివాసీలను ఈ ప్రభుత్వం బలితీసుకుంటుందో చెప్పలేం. మన మౌనం, ఆదివాసీల మరణం. కాబట్టి మనం మౌనం వీడి ఆదివాసీల కోసం గొంతెత్తుదాం.

గత 16 నెలలుగా జరిగిన ఏ ఎన్‌కౌంటర్ పై కూడా స్పందించని చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి విజయ్ దేవసాయి నిన్న జరిగిన 22 మంది ఎన్‌కౌంటర్ పై స్పందించి ప్రెస్ తో మాట్లాడడం జరిగింది. మళ్ళీ ఈ రోజు 8 మంది ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లుగా వార్తలు వస్తున్నాయి. క్యాంపుల్లో ఉన్నోళ్లను తరలించి ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేస్తే ఎన్ని ఎన్‌కౌంటర్ హత్యలనైనా కొనసాగించవచ్చు. అది వద్దనుకునే కదా శాంతి చర్చలకు కాల్పుల విరమణకు మనందరం మాట్లాడుతున్నది. ఒక వైపు సుముఖంగా ప్రకటన వచ్చినప్పటికి మరొక వైపు తాడోపేడో తేల్చుకుందామంటుంటే చనిపోయేది తాను కాదు కాబట్టి అటు అర్థ సైనిక బలగాలైనా ఆదివాసీలైనా తనకేమి నష్టం. ఒక కార్పొరేట్‌కు నష్టం జరిగినట్లయితే ఇప్పటికే చర్చలు టేబుల్ మీదికి వచ్చేవి, కాని ఉద్యమకారులు, ఆదివాసీలను, వేటాడి, వెంటాడి హత్య చేస్తున్న ప్రభుత్వ బలగాలకు చనిపోతున్నది తామేనని తెలిసినప్పటికి ఒక న్యాయం కోసం ఒక స్వేచ్ఛ కోసం పోరాటంగా మనందరం భావిస్తున్నాం. కానీ కార్పొరేట్లకే పట్టం కట్టాలనుకుంటున్న ప్రభుత్వాలు ఎంత మందిపోలీసులను బలిచ్చి అయినా సరే ఎంత మంది ఆదివాసీలను అంతమొందించినా సరే ఆపరేషన్ కగార్‌ను నడిపించాలని బలమైన కలలు కంటున్నాయి. కానీ ఆ కలలు నెరవేరవు. ఎందుకంటే ప్రజల్లో అసంతృప్తి, అన్యాయం, అలజడి, అన్నీ ఉన్నాయి. ప్రభుత్వాలు 78 సం॥రాల స్వతంత్ర భారతంలో ఇప్పటికి ఎవరికి ఎటువంటి సామాజిక న్యాయం అందించలేక పోయాయి. ఇప్పటికి కులం దాడులు, మతం దాడులతో మహిళలైతే అన్ని రకాల దాడులతో జీవితాలను అర్థాంతరంగా ముగిస్తున్నారు. ఇవి చాలు ప్రజల్లో ఉద్యమాలు లేవడానికి. అవి మావోయిస్టు ఉద్యమాలుగా మారతాయా, సాయుధ పోరాటాలుగా మారతాయా చరిత్ర తేలుస్తుంది. కాని 50 ఏళ్ళుగా కొనసాగిస్తున్న మావోయిస్టు ఉద్యమాన్ని తుదముట్టిస్తాననో, నిర్మూలిస్తాననో పలు దఫాలుగా వ్యాఖ్యలు చేయడం అమిత్‌షాకు సరితూగదేమో గాని అది న్యాయం కూడా కాదు. సమస్యలు లేకుండా సమాజాన్ని పరిపాలించగలితే రాజకీయ ప్రభుత్వాలు ఉన్నట్లయితే ఉద్యమాలే పుట్టవు. కానీ ఇప్పటికి కూడా ఏ ఒక్క ప్రభుత్వం కూడా పేద ప్రజల మౌలిక సమస్యల గురించి పట్టించుకోలేదు. అందుకోసమే ఉద్యమాలు పుట్టాయి. ఆ ఉద్యమాలే మావోయిస్టు ఉద్యమాలుగా మారాయి. మావోయిస్టులను నిర్మూలిస్తానని మాట్లాడుతున్నావంటే వాళ్ళు లేవనెత్తుతున్న సమస్యలను పరిష్కరించగలిగితే ఆ ఉద్యమాలను నిర్మూలించినట్లే. మావోయిస్టు ఉద్యమాలనేవి ప్రత్యేకంగా ఉండవు. అవి ఆర్‌టిసి కార్మికుల్లో, సింగరేణి కార్మికుల్లో, విద్యుత్ కార్మికుల్లో, రైతాంగంలో, చివరికి ఆటో, రిక్షా డ్రైవర్లలో కూడా వారు నడిపే ఉద్యమాలు ఉంటాయి. ఏ ఉద్యమాలు మావోయిస్టు ఉద్యమానికి మినహాయింపుగా ఉండవు. కానీ నేడు ప్రభుత్వాలు చేపడుతున్న అణచివేత విధానాలు పూర్తిగా వారేదో బలమైన పోరాటాలు నిర్మిస్తున్నారని కాదు 1990లో వచ్చిన ఆర్థిక సంక్షోభాలు మూడవ ప్రపంచ దేశాల్లాంటి మన దేశంలో ఉన్నటువంటి వనరులపై సామ్రాజ్యవాదుల దృష్టి పడింది. ఆ వనరుల దోపిడి కోసమే ఆపరేషన్ కగార్, ఆదివాసీల హత్యాకాండ, కార్పొరేట్ల దోపిడి, పారామిలిట్రీ బలగాల యుద్ధం. దేశం పాకిస్తాన్‌తో యుద్ధం, దేశంలో అంతర్యుద్ధం రెండూ కొనసాగిస్తున్నది. రెండింటికి సామాజిక, న్యాయ కారణాలు బలమైనవిగా లేవు. గతంలో పుల్వామా దాడి జరిగినప్పుడు ఇదే యుద్ధాన్ని ఎందుకు చేయలేక పోయింది. అప్పుడు చనిపోయిన 40 మంది పూర్తిగా సాయుధ బలగాలు. ఆనాడే పుల్వామా దోషులను పట్టుకున్నట్లయితే పహల్గామ్ దాడి జరిగేది కాదు. ఈ మత విద్వేశ దాడులైన శతృదేశ దాడులైనా వాటన్నింటికి మూలంగా దేశంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ అధికారం ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికి రిటైరైన మిలిట్రీ అధికారులు గాని, సాయుధ బలగాల అధిపతులు గాని ఈ దాడుల వెనక కనిపించని కారణాలు చాలా ఉన్నాయి, వాటన్నింటిని వెలికి తీసి సాయుధ బలగాలను లేక విహార యాత్రలకు వచ్చిన సాధారణ ప్రజల హత్యలను ఆపడానికి అవకాశం ఉంటుంది. ఆ వైపుగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. ఆపరేషన్ కగార్ విషయానికొస్తే మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నప్పటికి కార్పొరేట్ల దోపిడికి అవకాశం ఉండదు కాబట్టి ఎలాగైనా సరే మావోయిస్టు ఉద్యమాన్ని తుద ముట్టించాలనే బలమైన సంకల్పంతో ఎంత మందినైనా సరే బలి తీసుకునే విధంగా ఆదివాసీల హత్యాకాండను తాను ఒక ఆదివాసియై ఉన్నటువంటి చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా కొనసాగిస్తున్నది. ఇప్పటికే మధ్య భారతంలో ఉన్న సాయుధ మిలిట్రీ క్యాంపులలో ఎంత మంది ఆదివాసీలు బంధీలుగా ఉన్నరో ఖచ్చితంగా చెప్పలేం. అట్లా వెతికే అవకాశం కూడా ప్రభుత్వాలు హక్కుల సంఘానికి గాని మరెవరికీ ఇవ్వడం లేదు. మరొకవైపు 200లకు పైగా ఆదివాసీలు సాయుధ బలగాల చేతుల్లో బంధీలుగా ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇది క్రమం కొనసాగితే వాళ్ళందరు కూడా ఏదో ఒక రోజు ఎన్‌కౌంటర్ రూపంలో హత్యగావించబడాల్సిన వాళ్ళే. ఇప్పుడున్న మధ్య తరగతి మేధావి వర్గం బుద్ధి జీవులు ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యల పట్ల ఎందుకు మౌనం వహిస్తున్నారో తెలియడం లేదు. కాని మౌనం వీడాల్సిన అవసరం ఉంది. ఆ కగార్ హత్యాకాండను కప్పిపుచ్చడాని కోసమే పాకిస్తాన్‌తో యుద్ధాన్ని ప్రకటించి కొనసాగిస్తున్నది. చర్చలు జరిపితే ప్రభుత్వానికి ఏమైనా నష్టం ఉందా? చర్చల ప్రక్రియ ప్రారంభించబడి నెల దాటుతున్నది. ఈ నెల కాలంలో జరిగిన 50కి పైగా హత్యలను నివారించగలిగేవాళ్ళము కదా. ఆ వైపుగా ప్రభుత్వం ఆలోచించాలి. పూర్తిగా కార్పొరేట్ల కోసమే ప్రభుత్వాలు పనిచేసినట్లయితే ప్రజాస్వామ్యము, రాజ్యాంగము న్యాయ వ్యవస్థ కూడా పక్కకు వెళ్ళిపోతాయి. గతంలో లాగా రాజకీయాలనేవి ప్రజలకు సేవ చేయాలని ప్రజలకు మంచి చేయాలని న్యాయం అందించాలనే ఒక లక్ష్యంతో పని చేసేవి. పూర్తిగా సేవా దృక్పథంతో ఎటువంటి స్వార్థం లేకుండా పని చేసేవారు. కానీ నేడు నిలువెల్లా స్వార్థంతో రాజకీయ నాయకులు పని చేస్తున్నారు. చివరికి దేశాన్ని అమ్ముకోడానికైనా సరే వెనుకాడడం లేదు. ప్రజల స్థితిగతులను గురించి ఆలోచించే రాజకీయ నాయకుడు ఒక్కడూ లేడు. ఈ స్థితిలో ప్రజల హక్కుల కోసం ఎటువంటి స్వార్థం లేకుండా సుమారు 20 వేల మంది ప్రాణత్యాగం చేసి మావోయిస్టు పార్టీని, ఉద్యమాన్ని కాపాడుతూ వచ్చారు. వారి పోరాటాల్లో వారి స్వార్థం ఏమీ లేకుండా కేవలం ప్రజల హక్కుల కోసం, ప్రజా న్యాయం కోసమే పోరాటాలు ఉన్నవి. ప్రభుత్వాలు ఆ విషయాలను అర్థం చేసుకోకుండా మావోయిస్టు ఉద్యమమనేది ప్రత్యేక ఉద్యమంగా భావించి వాళ్ళను తుదముట్టించాలని 50 ఏళ్ళుగా కష్టపడుతున్నది. మొదటగా శ్రీకాకుళం, తెలంగాణ, తెలంగాణలో ఉత్తర, దక్షిణ, నల్లమల, నేడు దండకారణ్యం. ఎక్కడైనా సరే వారు ప్రాణాలు అర్పించారే తప్ప ఒక అడుగు జాగను కూడా వాళ్ళు కోరుకోలేదు. అంత నిస్వార్థ ఉద్యమానికి ఎప్పటికైనా సరే భవిష్యత్తు ఉంటుంది, ప్రజలు దాన్ని ఆదరిస్తారు కూడా. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసుకొని తన దగ్గర బలం ఉందని కార్పొరేట్లకు అంటకాగుతూ మూలవాసులైన ఆదివాసులను నిర్మూలించైనా సరే కోట్లాది ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ కొనసాగుతున్నది. కానీ బుద్ధిజీవులుగా, న్యాయవాదులుగా, న్యాయమూర్తులుగా, వైద్యులుగా, ప్రతిపక్ష పార్టీ నాయకులుగా కూడా ఎవరం కూడా దేశ వనరులను కార్పొరేట్లకు అప్పగించడానికి ఒప్పుకోవడం లేదు. అంతేకాక మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించినాక కూడా నువ్వు చర్చలకు సిద్ధపడకపోవడం కూడా ఈ పాలన ప్రజాస్వామికంగా లేదని పరోక్షంగా తెలియజేస్తున్నారు. ఇది సరియైనది కాదు. ఈ మావోయిస్టుల డిమాండ్ కూడా కాదు. ప్రజల డిమాండ్ లో భాగంగానే శాంతి కోసం ఆదివాసీల హత్యాకాండ నిలిపివేయడం కోసం తప్పనిసరిగా మావోయిస్టులతో చర్చలు జరపాలి. చర్చలు జరపము అనే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కదా. ప్రజల మాట వినాల్సిందే. ఆదివాసీలను కార్పొరేట్ల కోసం అంతం చేస్తానంటే సమాజం మౌనంగా ఉండదు. మిమ్మల్ని కోరుకుంటున్నది శాంతి కోసం ప్రయత్నం చేయాలని, ఆయుధాలు పక్కన పెట్టాలని, ఒక ప్రజాస్వామిక పరిస్థితిని ఏర్పాటు చేయాలని, ఆ వైపుగా మీ పరిపాలన ఉండాలని మేము మరొక్కసారి మీకు తెలియజేస్తున్నాం.



**ఎన్. నారాయణ రావు**
ప్రధాన కార్యదర్శి
పౌరహక్కుల సంఘం

# తరతరాలుగా బిసిలకు అన్యాయం!



విద్యా,సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో బీసీలు ముందు నుండి అనేక వివక్షతకు గురవుతున్నారు.వీరి ఎదుగుదలకు కులగణన ఒక గొప్ప అవకాశం.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా అధికారంలోకి రాగానే 100 రోజుల్లో 23 నుంచి 42 శాతానికి ఓబిసి రిజర్వేషన్లను పెంచుతామని హామీ ఇచ్చారు. దాన్ని పరిగణలోకి తీసుకొని తెలంగాణలో కులగణన చేయాలని మంత్రివర్గం ఆమోదం కూడా తెలిపింది. 2018 లో బీసీ కుల గణనను చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నటువంటి కులగణనను ప్రభుత్వము మార్చ్ 15వ తేదీన జీవో నెంబర్ 26 ను 2024 ద్వారా మొత్తం తెలంగాణ ప్రజల జీవనస్థితి గతులు, వృత్తి, విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కుటుంబ పరిస్థితులు ఆర్థిక స్థితిగతులు ఇలా మొదలైన టువంటి వివరాలను సేకరించాలని అటువంటి ఉద్దేశంతో ఈ కులగణన చేయాలని నిశ్చయించుకున్నారు. 1931 తర్వాత కులగణన జరగకపోవడం వల్ల చాలా కులాలకు సంక్షేమ ఫలాలు అందక అభివృద్ధిలో కూడా వెనుకబడిపోయారు. ఈ సంపూర్ణ కులగణన ద్వారా వారి యొక్క స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలవడంతోపాటు,వారికి ఏం చేయాలో అనేటువంటి విషయం కూడా తెలుస్తుందని ప్రభుత్వం యోచించి,సంపూర్ణ కుటుంబ సర్వే వల్ల జనాభా ప్రాతిపదికన బడ్జెట్,నిధులు,రిజర్వేషన్లు పెంచడం వీలవుతుంది.గతంలో తమిళనాడులో 1982లో అంబాకర్ కమిషన్ నూరు శాతం జనాభా కులగణన కుటుంబ సర్వే చేయడం వల్ల 69% రిజర్వేషన్లకు ఆధారమైంది. 2016లో కర్ణాటకలో ఇలాంటి సంపూర్ణ సర్వే నిర్వహించడం జరిగింది.నిజానికి కులగణన డిమాండ్ 1950 నుంచి ఉన్నది. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 వరకు ప్రతి పదేండ్లకు ఒకసారి జరిగే జనాభా గణనలో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించారు.నిజాం రాష్ట్రంలో కూడా సెన్సస్ తో పాటు కులగణన జరిగింది కానీ 1951 సెన్సెస్ లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఓబీసీల కులగణనను సమ్మతించకపోవడం వల్ల అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ డిమాండ్ కొనసాగుతూ ఉంది.ఈ మధ్య జాతీయ ప్రాధాన్యత అంశంగా మారింది.లెక్కల ప్రకారం విద్య,ఉద్యోగ రంగాల్లో ఎస్టీలకు 1947 నుంచి,ఎస్టీలకు 1950 నుంచి రిజర్వేషన్లు కల్పిస్తున్నారు.ఓబీసీలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ తీర్పు 1962 ప్రకారం రిజర్వేషన్లు 50% మించకుండా మండల కమిషన్ నివేదిక ప్రకారం ఉద్యోగాలలో 27% 1993 నుంచి, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో 93 వ రాజ్యాంగ సవరణ ద్వారా 2006 నుంచి కల్పిస్తున్నారు. బీసీలను రాజకీయ పార్టీలు ఎప్పటికీ కార్యకర్తల్లాగానే చూస్తున్నాయి.వారికి ఉన్నత పదవులను కట్టబెట్టడం లేదు. ఓట్ల కోసం మాత్రమే వారిని వాడుకుంటున్నారు. బీసీలపై ప్రేమ చూపినట్టు నటించి, హామీలిచ్చి, అధికారంలోకి రాగానే బీసీలను పట్టించుకోవడం లేదు. అందుకే బీసీ నాయకులు ఉన్నతమైన రాజకీయ పదవులలో కనిపించడం లేదు.అందుకోసం బీసీలంతా ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైంది.

స్థానిక సంస్థల ఎన్నికలతో ఈ కులగణనకు ప్రత్యక్ష సంబంధం ఉంది. దీని ద్వారా రాజకీయ ముఖచిత్రమే మారిపోయే అవకాశం ఉంది.పార్లమెంటు, అసెంబ్లీ,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయి.వాటిని ఎవరూ కూడా మార్చలేరు.కానీ బీసీలకు స్థానిక సంస్థల్లోనే తప్ప,పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు లేవు.స్థానిక సంస్థల ఎన్నికల ముందు రిజర్వేషన్లను ప్రభుత్వాలు మార్చడం,చాలామంది కోర్టుకు వెళ్లడం, రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆధారమైనటువంటి కుల జనాభా లెక్కలు అడగడం గత ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నటువంటి విషయం.గతంలో 1986లో ఎన్టీ రామారావు ప్రభుత్వం హాయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయి. అప్పుడు 20%గా ఉండేది. తర్వాత కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో 34 శాతానికి పెరగగా, 2019లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కేసీఆర్ ప్రభుత్వం దాన్ని 22 శాతానికి తగ్గించింది.ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో బీసీ కులాల జనాభా వివరాలు సేకరిస్తే ఆ తర్వాత చట్టసభల్లో కూడా తమ సీట్ల సంఖ్య పెరగాలని,రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ వస్తుందనేటువంటి నేపథ్యంలో పాలకవర్గాలకు చెందినటువంటి అగ్రనేతలు కొంత అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కులాల జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలి. ఈ చేపట్టిన సర్వే కేంద్ర ప్రభుత్వంతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం కూడా వీటిని గుర్తించేలా ఉండాలి. దేశ జనాభాలో 56%గా ఉన్నటువంటి బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఇటు అసెంబ్లీ లోను,అటు పార్లమెంట్ లోను ఎక్కువ సంఖ్యలో బీసీ నష్టపోతున్నారు. బి సి నాయకులు ఉన్నత పదవుల్లో కనిపించడం లేదు.పార్లమెంట్ లో 15% కూడా బీసీల బలం లేదు. దేశంలో 16 రాష్ట్రాల నుంచి ఒక్క బీసీ ఎంపీ కూడా లేరు. రిజర్వేషన్‌లు లేకపోవడం వల్ల ఆర్థికంగా ఉన్నటు వంటి వారు మాత్రమే అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తరతరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతుంది. వారిని ఇప్పటికే ఎన్నో పార్టీలు మోసం చేశాయి.దేశంలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి బీసీలకు 23% రిజర్వేషన్లు కూడా లేవు. బీసీ బిల్లు కోసం ఉద్యమిస్తున్నటువంటి వారిని ఎన్డీఏ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు.కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణలోనైనా బీసీ జనగణన చేపట్టాలి. తెలంగాణలో వేగంగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టింది కానీ దాని వివరాలు సంపూర్ణంగా లేవని బిసి నాయకుల వాదన. ఇటీవల కాలంలో బీహార్‌లో ఐదు వారాల్లోనే కులగణన చేశారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి.బీసీల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, మండల పరిషత్ చైర్మన్,జెడ్పిటిసి, జిల్లా పరిషత్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, నగర కార్పొరేటర్,నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బీసీల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి.ఇలా బీసీల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగుతుంది. కాబట్టి బీసీ నాయకులు ఏ పార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు అనేటువంటి మాటలను బీసీలు ఆదర్శంగా తీసుకొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది.అలా చేసినప్పుడే బీసీల యొక్క లక్ష్యాలు,సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పుడే బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం సాధ్యమవుతుంది. అలా అయితేనే బీసీలకు భవిష్యత్తు ఉంటుంది.



**డాక్టర్ మోటె చిరంజీవి**
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

# భారతీయ సమాజంలో ఓసీ, బీసీ వర్గీకరణ

## సామాజిక న్యాయం కోసం కుల గణన అవసరం



భారతీయ సమాజం శతాబ్దాలుగా కుల వ్యవస్థ ఆధారంగా నిర్మితమై, సామాజిక, ఆర్థిక, రాజకీయ గతిశీలతలను గాఢంగా ప్రభావితం చేస్తోంది. ఈ వ్యవస్థను ఆధునిక సందర్భంలో ఓపెన్ కేటగిరీ (ఓసీ), వెనుకబడిన కులాలు (బీసీ లేదా ఓబీసీ), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) అనే వర్గాలుగా విభజించారు. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుంచి 1931 వరకు జనగణనలు కుల ఆధారిత జనాభా వివరాలను సేకరించాయి. అయితే, స్వాతంత్ర్యం తర్వాత 2011 వరకు జరిగిన జనగణనలు కుల గణనను నిలిపివేసి, ఎస్సీ, ఎస్టీల జనాభాపై మాత్రమే దృష్టి సారించాయి. దీంతో ఓసీ, బీసీల జనాభా గణాంకాలు అస్పష్టంగా మిగిలాయి, ఖచ్చితమైన డేటా లభ్యత పరిమితమైంది. ఈ అస్పష్టత ఓసీ, బీసీల గుర్తింపును సంక్లిష్టంగా మార్చింది, సామాజిక న్యాయం, రిజర్వేషన్ విధానాల అమలులో సవాళ్లను సృష్టించింది.

జన్మ ద్వారా నిర్ణయించబడిన కులాన్ని మార్చలేనప్పటికీ, సామాజిక, ఆర్థిక వెనుకబాటును ఆధారంగా రిజర్వేషన్ ద్వారా పురోభివృద్ధిని సాధించేందుకు భారత ప్రభుత్వం చర్యలు తీసుకుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీలతోపాటు ఓసీల్లోని పేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించబడింది. 1953లో కాకా కలేల్కర్ కమిషన్ 2,000కు పైగా బీసీ కులాలను గుర్తించినప్పటికీ, దాని సిఫార్సులు అమలు కాలేదు. 1979లో మండల్ కమిషన్ 3,000 కులాలను ఓబీసీలుగా వర్గీకరించి, 27% రిజర్వేషన్‌ను సిఫారసు చేసింది, దీనిని 1990లో వి.పి. సింగ్ ప్రభుత్వం అమలు చేసింది. 1992లో ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు క్రీమీ లేయర్ మినహాయింపుతో 27% రిజర్వేషన్‌ను సమర్థించింది. ఈ విధానం విద్య, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరిచినప్పటికీ, ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లు ఓబీసీలకు శాసనసభల్లో రిజర్వేషన్ లేకపోవడం, జనాభా దామాషా ప్రకారం బీసీలకు తగిన రిజర్వేషన్ కల్పించకపోవడం విమర్శలకు దారితీస్తోంది.

సమకాలీన సందర్భంలో కుల గణన కీలక అంశంగా మారింది. రాబోయే జనగణనలో కుల గణన చేపట్టాలన్న కేంద్ర నిర్ణయం జనాభా, ఆర్థిక స్థితిగతులపై స్పష్టత తెచ్చి, రిజర్వేషన్ విధానాలను సమర్థవంతం చేయవచ్చు. అయితే, ఆయా వర్గాలు తమ జనాభాను ఎక్కువగా అంచనా వేయడం, ఇతర వర్గాల జనాభాను తక్కువగా చూపడం సహజం, కానీ ఇవన్నీ ఊహాగానాలే. ఖచ్చితమైన జనాభా గణాంకాలు కుల గణన ద్వారా మాత్రమే తేలనున్నాయి. రిజర్వేషన్ ఫలాలు అట్టడుగు వర్గాలకు పూర్తిగా అందాలంటే క్రీమీ లేయర్‌ను కఠినంగా అమలు చేయాలి. ఆర్థికంగా స్థిరపడిన బీసీ వర్గాలు తరతరాలుగా రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం వల్ల నిజమైన వెనుకబడిన సమూహాలకు అవకాశాలు తగ్గుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. క్రీమీ లేయర్ ఆదాయ పరిమితిని సమీక్షించడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చు. 2021లో 105వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రాలకు ఓబీసీ జాబితాల నిర్వహణ అధికారం ఇవ్వబడినప్పటికీ, జనగణన అధికారం కేంద్రం వద్దే ఉంది.

ప్రపంచీకరణతో కుల వృత్తులు కనుమరుగవుతున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం పౌరులందరికీ కులాలకు అతీతంగా వృత్తి స్వేచ్ఛ ఉన్నప్పటికీ, ఓసీలు బీసీ హోదా కోసం, బీసీలు ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో చేరేందుకు ఒత్తిడి చేయడం నిత్యకృత్యమైంది. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లైనా అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు పూర్తిగా అందడం లేదు. చట్టాల పునఃసమీక్ష కంటే క్షేత్రస్థాయిలో అమలుపై దృష్టి సారిస్తే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. రాబోయే కుల గణన ఈ సవాళ్లను అధిగమించి, సమానత్వం, సామాజిక న్యాయ సాధనకు దోహదపడాలి. భారతదేశంలో విభిన్న కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలు ఉన్నప్పటికీ, భిన్నత్వంలో ఏకత్వ భావనతో సుహృద్భావ వాతావరణంలో హక్కుల కోసం ఉద్యమించే సమాజం ఏర్పడాలి.

**యం. అర్జున్**
హైదరాబాద్

# అధ్యాపకులు లేకుండా విద్యాబోధన ఎలా..?

- అధ్యాపకులను నియమిస్తారా హైవే రోడ్డుపై ధర్నా చేయమంటారా..
- మా ఫ్యాకల్టీ మాకు రావాలని విద్యార్థుల ఆందోళన
- రెండు నెలలుగా ఫ్యాకల్టీ లేక ఇబ్బందులు తరగతులు బహిష్కరించి పాఠశాల ఆవరణలో ధర్నా
- తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలో ఆందోళన



**పరిగి, ఆగస్టు 7 (జనం సాక్షి) :** అధ్యాపకులు లేకుండా విద్యా బోధన ఎలా చేస్తారంటూ గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులు గురువారం ఆందోళన చేపట్టారు. పరిగి మున్సిపల్ పరిధిలోని విద్యారణ్యపురిలో గిరిజన గురుకుల కళాశాలలో రెండు నెలలుగా మాథ్స్ ,కెమిస్ట్రీ అధ్యాపకులు లేకుండానే తరగతులు కొనసాగిస్తున్నారన్నారని ఆరోపించారు. డిజిటల్ క్లాసులు విని సర్దుకుపోవాలని చెబుతున్నారూ నెలల తరబడిగా చెప్పి మాకు విద్యాభ్యాసం అందకుండా చేస్తున్నారన్నారు. డిజిటల్ క్లాసుల్లో మా డౌట్లు ఎలా క్లారిఫై చేసుకోవాలంటూ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. రెండు నెలలుగా కాలయాపన చేస్తున్నారే తప్ప ఫ్యాకల్టీ నియమించడంలో అస్సలు పట్టించుకోవడం లేదంటూ తప్పుపట్టారు. మాకు ఫ్యాకల్టీ నియమించేంతవరకు తరగతులకు వెళ్లేది లేదంటూ భీష్మంచుకు కూర్చున్నారు. ఇప్పటికే సగం సబ్జెక్టు పూర్తి కావాల్సి ఉండగా ఇంకా ఆది లోనే ఉన్నామని తప్పు పట్టారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ నిన్ననే జిల్లా కలెక్టర్‌తో ఈ విషయం సమావేశం జరిగిందని, సమస్యను రిప్రజెంటేషన్ ఇచ్చి పరిష్కరించాలి తప్ప విద్యార్థులు ఇలా ధర్నాలు చేయకూడదంట సూచించారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే ఫ్యాకల్టీ నియమించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

**విద్యార్థినుల ఆందోళన..**

జిల్లా కలెక్టర్ లేదా సంబంధిత అధికారులు అధ్యాపకులను నియమిస్తే తప్ప ధర్నా విరమింపమని భీష్మించి కూర్చున్న గురుకుల విద్యార్దులు. సమస్య పరిష్కరించి ఫ్యాకల్టీ ని నియమిస్తే తప్ప భోజనం చేయమని పచ్చిమంచినీళ్లు ముట్టకుండా ఏడు గంటలుగా కొనసాగిస్తున్న విద్యార్థులు. ఫ్యాకల్టీ నియమిస్తే తప్ప నిరసన విరమించమని గురుకులంలో విద్యార్థులు బీస్మించి కూర్చున్నారు. పరిగి గిరిజన గురుకుల సంక్షేమ కళాశాలలో పచ్చి మంచినీళ్లు కూడా త్రాగాకుండా ఉపాధ్యాయుల కోసం ఉపవాస దీక్ష చేస్తున్నారు. మీడియా ద్వారా విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు నిత్యారణకు గురుకులంకు చేరుకున్నారు విద్యార్థుల ధర్నాన్ని విస్తు పోయారు. ఉపాధ్యాయుల కోసం విద్యార్థులు 6 గంటలపాటు ఉపవాస దీక్ష చేపట్టిన దూరంలో ఉన్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కళాశాలలోకి తీసుకేళ్లారు. జిల్లాస్థాయి అధికారులు పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకర విషయమని ఎండలో ధర్నా చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు గేటు వద్ద చూస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుల కోసం విద్యార్థుల ఉపవాసం చేశారు. ఏడు గంటలుగా కొనసాగుతున్న దీక్ష కలెక్టరేట్ కూతవేటు దూరంలో ఉన్న ఇప్పటివరకు స్పందించని విద్యాశాఖ అధికారులు.

## అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**కాప్రా, ఆగస్టు 7 (జనం సాక్షి) :** అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తే ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం కాప్రా డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఎల్లారెడ్డిగూడలో రూ. 1.20 కోట్లతో నిర్మాణంలో ఉన్న స్టోర్మ్ వాటర్ డ్రైన్ పనులను పరిశీలించారు,జనప్రియ కట్ట మైసమ్మ రోడ్ దెబ్బతినడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, పునర్నిర్మాణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఎన్ఆర్ఐ కాలనీలో రూ. 56 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ పనుల పురోగతిని తనిఖీ చేశారు. సాకేత్ కాలనీలో రూ. 40 లక్షలతో జరుగుతున్న స్టోర్మ్ వాటర్ డ్రైన్ మరియు రోడ్ నిర్మాణంను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను తురకతను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ, వివిధ కాలనీవాసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు. నవీన్ గౌడ్, కొండల్ గౌడ్, సతీష్ రెడ్డి, రవీందర్ రావు,ఇంద్రయ్య,శ్రీనివాస్, బద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయలు, ప్రమాదాలు జరుగకుండా చర్యలు



**శామీర్‌పేట్, ఆగస్టు 7 (జనంసాక్షి) :** శామీర్ పేట్ విద్యుత్ శాఖ ఏడీఈ అశోక్‌రావు ఆధ్వర్యంలో గురువారం శామీర్ పేట్ మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మెయింటెనెన్స్ లో భాగంగా ట్రాన్స్ఫార్మర్ తనిఖీ చేసి వాటి చుట్టూ పెరిగిన చెట్లను, గడ్డిని, పిచ్చి మొక్కలను, తొలగించారు. ఈ సందర్భంగా అశోక్ రావు మాట్లాడుతూ.. వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ఈ చర్యలు చేపట్టామన్నారు. అక్కడ ఉన్న సమస్య లను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో యాదగిరి లైన్ ఇన్‌స్పెక్టర్, వంశీకృష్ణ అసిస్టెంట్ లైన్‌మెన్, నర్సింహ ఆర్టీషియన్, నజీర్ ఖాన్ ఆర్టీషియన్, అనిల్ కుమార్ ఆర్టీషియన్. పాల్గొన్నారు.

## జాయినింగ్ ఆర్డర్స్ తీసుకున్న భూ సర్వేయర్లు



**జిల్లేడు చౌదరిగుడా, ఆగస్టు 7 (జనంసాక్షి) :** మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆరు మంది నూతన సర్వేయర్లు విధుల్లో చేరారు. రైతులు తమ భూములను సర్వే చేసుకోవడానికి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగేవారు సర్వేర్ ఒకరే ఉండడంతో వారి సమస్యలు అలాగే మిగిలిపోయాయి. తెలంగాణ ప్రభుత్వం ఇది గమనించి నూతనంగా సర్వేర్లను వీధిలోకి తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగానే కొందుర్గ్ మండలనికి 10 మంది జిల్లేడ్ చౌదరిగూడకు 6 మొతం16 మంది నూతన సర్వేర్లు ఆర్డర్స్ తీసుకున్నారు. అదేవిధంగా చౌదరి గూడెం తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సర్వేర్ ఆంజనేయులు వీరికి ఆర్డర్స్ జారీ చేశారు. 45 రోజుల వరకు సర్వేర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

## నాయకులు, కార్యకర్తలు పార్టీకి వెన్నెముక

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇందారెడ్డి
- బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన సబితారెడ్డి నాయకులు



**మొయినాబాద్, ఆగస్టు 7 (జనం సాక్షి) :** పార్టీ కోసం అభిమానంతో పని చేసిన నాయకులు, కార్యకర్తలను ఎన్నడు మరచిపోలేరని అలాంటి నాయకుడు కష్టకాలంలో ఉన్నప్పుడు వరామర్శించడం దర్మం అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇందారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోంపల్లి అనంతరెడ్డిలు అన్నారు. గురువారం మండల వరిధిలోని కాశీంబౌలి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ మంత్రి ఇంద్రారెడ్డి వీరాభిమాని మాడి ధనపాల్ రెడ్డి అనారోగ్యంతో ఇంట్లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా బుధవారం సబితారెడ్డి, కొంపల్లి అనంతరెడ్డితో పాటు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి నాయకులతో కలిసి ధనపాల్ రెడ్డిని పరామర్శించి దైర్యాన్ని నింపారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. నాణ్యమైన వైద్యం అందించే విధంగా చూడాలన్నారు. పార్టీలు నాయకులు, కార్యకర్తలు ఉన్నప్పుడే అవి ముందుకు వెళతాయన్నారు. అలాంటి వ్యక్తి ధనపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కోసం కృషి చేస్తుండడంతో అనారోగ్యానికి గురి కావడం బాధాకరమని తెలిపారు. పార్టీలో వని చేస్తున్న ఎవరైనా కష్టంలో ఉన్నప్పుడు పార్టీ ఆదుకునేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనంతరెడ్డి, శ్రీహరియాదవ్, రవియాదవ్, నరోత్తంరెడ్డి, సుధాకర్ యాదవ్, కొత్తపల్లి తిరువతిరెడ్డి, సామ ప్రభాకర్ రెడ్డి, షావురం కృష్ణాగౌడ్, మాడి దయాకర్ రెడ్డి, మన్నె ప్రభాకర్ రెడ్డి, సైపాల్ రెడ్డి, మాడి రాజేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయి

- ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు



**యాచారం, ఆగస్టు 7 (జనం సాక్షి) :** శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పాటు ఇస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమని ఏసీపి కేపీవి రాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని తక్కల్లపల్లిలో మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్ సహకారంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఏసిపి, సిఐ నందీశ్వర్ రెడ్డి ప్రారంభించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదంగా ఉంటాయన్నారు. ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం అని అన్నారు. దొంగతనాలు అసాంఘిక కార్యక్రమాలు జరిగినప్పుడు మరో ప్రధాన అస్త్రంగా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. సీసీ కెమెరాలతో నేరాలను అదుపు చేయవచ్చని దొంగతనాలను నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో. పలువురు నాయకులతో పాటు ఎస్ఐ మధు కుమార్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యాచారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు గ్రహణం

- 50 లక్షల రూపాయలు మంజూరు
- నామమాత్రంగా పనులు
- పట్టించుకోనిపై అధికారులు
- విచారణ చేపట్టాలంటుమండల ప్రజలు



**యాచారం, ఆగస్టు 7 (జనం సాక్షి) :** యాచారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు గ్రహణం పట్టింది. దేవుడు కరుణించినా పూజారి కరుణించని చందంగా మారింది. ఆసుపత్రి పునర్నిర్మాణం కోసం స్వయంగా జిల్లా కలెక్టర్ పరిశీలించి పునర్నిర్మాణం కోసం 50 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఆస్పత్రిలోని శిథిలావస్థకు చేరిన భవనాలను రిపేరు చేయడం కరెంటు సౌకర్యం కల్పించడం టాయిలెట్లు నిర్మించి బండలు వేసి అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై అధికారుల పర్యవేక్షణ లోపంతో 50 లక్షల రూపాయలతో ఏం పనులు చేశారు అర్థం కాని పరిస్థితి నెలకొంది. నాసిరకంగా పనులు చేస్తూ కాంట్రాక్టర్ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాచారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు వైద్య సేవలకు కోసం వస్తున్న రోగులు కనీస సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రికి మంజూరైన డబ్బులు ఎక్కడ ఖర్చుచేశారు. ఏ ఏ పనులు చేశారని విషయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. అధికారులు మొత్తం నా చెప్పు చేతుల్లో ఉన్నారు మీకు చెప్పాల్సిన అవసరం లేదంటూ వివరణ కోరిన మీడియా ప్రతినిధులపై దృష్టిగా వివరించారు. ఆస్పత్రి పునర్నిర్మాణ పనులు నాణ్యంగా చేయాల్సిన అవసరం ఉండగా కాంట్రాక్టు ఆడింది ఆటగా పాడింది పాటగా పనులు చేయిస్తున్నారు. ఈ పనులపై జిల్లా విజిలెన్స్ అధికారులు సందర్శించి సదరు కాంట్రాక్టర్ పై సంబంధిత అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పలువురు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో ఎన్‌బిఎస్‌యు డబుల్ సర్ఫేస్ ఫోటోథెరపీ యూనిట్స్ ప్రారంభం



**హయత్‌నగర్, ఆగస్టు 7 (జనంసాక్షి) :** వనస్థలిపురం డివిజన్ ఏరియా ఆసుపత్రి లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్.బి.ఎస్.యు డబుల్ సర్ఫేస్ ఫోటో తెరఫీ యూనిట్లను జి జి హెచ్ మహేశ్వర, సూపరిడెంట్ డాక్టర్ బి. నాగేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువు లలో సాధారణ పరిస్థితి, కామెర్లు, నవజాత శిశువు, శిశువు చర్మం నీలి, పసుపు రంగు లలో కనిపిస్తాయి అలా రాకుండా ఉండటానికి ఎన్ బి ఎస్ యు డబుల్ సర్ఫేస్ ఫోటో థెరపీ ని ఉపయోగించడం వలన శిశువుల చర్మం సాధారణ స్థితిలోకి రావడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ సూపరిడెంట్ డాక్టర్ కృష్ణ, ఆర్ ఎం ఓ డాక్టర్ జయమాల, పిడియాట్రిక్ డాక్టర్ అనిత, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి అనిత, డాక్టర్ సునీత, డాక్టర్ ఉమా శంకర్, డాక్టర్ సురేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధి విద్యతోనే సాధ్యం




**చంపాపేట్, ఆగస్టు 7 (జనం సాక్షి) :** సమాజాభివృద్ధి విద్యతోనే సాధ్యమని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని శ్రీ ఆకాష్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని విజయ్ కన్వెన్షన్ హాల్లో అట్టహసంగా విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన "ఫ్రెషర్స్ డే" వేడుకలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు కరతల ధనుల మధ్య ప్రత్యేకంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజినెస్ కోచ్ మోటివేషనల్ స్పీకర్ వేణు కళ్యాణ్ హాజరయ్యారు. విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించేలా పలు సంస్కృతి కార్యక్రమాలు పాటలు నృత్యాలు ఫ్రెషర్స్ డే వేడుకలు స్నేహం ఐక్యతను చిన్నంగా ఆనందగా ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రంగారెడ్డి, రవి ప్రకాష్, కాసం కార్తీక్, ఉపేందర్, రాజేందర్ రెడ్డి, డాక్టర్ సుమన్, శివశంకర్, రామకృష్ణ, లింగస్వామి, అజయ్, రమేష్, విజయ్, రజినీకాంత్, తిరుపతిరావు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తాం..



**కొడంగల్, ఆగస్టు 7 (జనం సాక్షి) :** కొడంగల్ మండలం అంగడి రాయచూరు గ్రామములో బిఅర్ఎస్ పార్టీ పెద్దలు, సీనియర్ నాయకులతో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాస్పల్లి బిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కుర్వ నర్మద కిష్టప్ప గోడల చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నాయకత్వంలో పార్టీని భలోపేతం చేయడం అదేవిదంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసే విధంగా కలిసి పనిచేద్దామని నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎద్దు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, చల్లా ప్రభాకర్ రెడ్డి,గోడల చంద్రశేఖర్ రెడ్డి,తూర్పు నారాయణ్ రెడ్డి, బునవొని అనిల్,కుమ్మరి శ్రీనివాస్,తూర్పు వెంకటేశ్వర్ రెడ్డి, కుర్వ ప్రతాప్, రత్నప్ప, మార్క్,అబ్దుల్ అజీజ్, ఎర్ర కిష్టప్ప, కౌటి పకిరప్ప, కే. సత్యమ్మ,పరుశరామ్ రెడ్డి, కొత్తింటి వెంకటయ్య, కుర్వ సాయిలు, మురుగేశ,నాగప్ప, అమృతమ్మ,మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఆర్‌సీ 6వ వార్షికోత్సవ వేడుకలు

**కాప్రా, ఆగస్టు 7 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగి యువతకు ఉపాధి కల్పించడం అభినందనీయమని ఉప్పల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కాప్రాలోని సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ 6వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ– సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ వ్యవస్థాపకులు లిశ్రీ తన్నీరు శ్రీహరి ఒక్కరుగా ప్రారంభించి కార్పొరేట్ స్థాయిలో సంస్థను అభివృద్ధికి తీసుకొచ్చి 6వ వార్షికోత్సవ వేడుకను నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. స్టార్టప్ సంస్థను స్థాపించాలనే నేటి తరం యువతకు శ్రీహరి మార్గదర్శకులు అని అభినందించారు. విద్యావంతులైన యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ప్రయత్నిస్తూనే స్టార్టప్ కంపెనీలు, స్వయం ఉపాధి సంస్థలను స్థాపించాలని కోరారు. ఎస్ఆర్‌సీ సీఈఓ తన్నీరు శ్రీహరి స్థానిక విద్యావంతులు ఎస్ఆర్‌సీ సంస్థను స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించడం యువతకు స్ఫూర్తిదాయకులని అభినందించారు. తాను ఉపాధి కల్పిస్తూ 70మంది ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి. శివరామ కృష్ణ, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు–ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి, సిపిఎం నాయకులు కురునెల్లి వెంకట్, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అరుణ్ పటేల్, కాప్రా ప్రధానోపాధ్యాయులు వి రామ్ రెడ్డి అతిథులుగా హాజరై ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి. పవన్ కుమార్ పడమటి మల్లారెడ్డి, బాబురావు, కొబ్బనూరి నాగరాజు శ్రీధర్ రెడ్డి, సంతోష్ చారి, జి. సత్యనారాయణ, తోట కూర శ్రీకాంత్, మూర్తుజా,బాలయ్య, ప్రదీప్ ,అహ్మద్,ఆకుల సంతోష్, మనోజ్ కుమార్, కనకరాజు ,హరి , విజయ్, దయ తదితరులు స్థానిక నాయకులు ఎన్ మహేష్, సత్తయ్య, సత్యనారాయణ, కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీకి అధికారం ఇవ్వండి

- జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్



**పాపన్నపేట, ఆగస్టు 7 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు భాజపాకు అధికారం ఇవ్వాలని భాజపా మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కోరారు. గురువారం పాపన్నపేటలో గడప గడపకు భాజపా కార్యక్రమం నిర్వహించారు. గత 11 సంవత్సరాలుగా భారత ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రం రూపంలో ప్రజలకు వివరించారు. బంగారు తెలంగాణ అని కేసీఆర్ అప్పుల తెలంగాణ చేశారని విమర్శించారు. రేవంత్ సర్కార్ బీసీలకు రిజర్వేషన్ల పేరుతో కాలం గడుపుతుందని ఆరోపించారు. లెక్కకు మించిన హామీలతో సర్కార్ దివాలా తీస్తుందన్నారు. భారతదేశాన్ని గౌరవించే అన్ని వర్గాల ప్రజలకు భాజపా అండగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ నరేష్,నాయకులు బికొండ రాములు,కిష్టయ్య,భాగేష్,మహిళా మోర్చా నాయకురాలు పట్లోళ్ల మల్లిక,పద్మ,దివ్య,శైలజ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సబ్సిడీ కోసం ఎదురుచూపులు

- ఆఫీసుల చుట్టూ లబ్ధిదారుల చక్కర్లు
- సగం మందికి కూడా మంజూరు కాని సబ్సిడీ

**వనపర్తి, ఆగస్టు 7 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా నాలుగు మాసాలుగా వంట గ్యాస్ సబ్సిడీ అందడం లేదు. గ్యాస్ డెలివరీ అయిన తర్వాత వారం, పది రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో జమ కావాల్సిన గ్యాస్ సబ్సిడీ జమ కావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పథకం ఆరంభమైన తర్వాత కొద్ది రోజుల వరకు సబ్సిడీ సొమ్ము జమ అయినప్పటికీ మూడు, నాలుగు మాసాల నుంచి జమ కావడం లేదని చెబుతున్నారు. దీంతో లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తమ ఖాతాలను చెక్ చేసుకుంటున్నారు. సబ్సిడీ సొమ్ము జమ కాలేదని చెప్పడంతో నిరాశతో వెనుతిరుగుతున్నారు.

## సగం మందికి కూడా మంజూరు కాని సబ్సిడీ

గ్యాస్ సబ్సిడీని మొదట్లో కొంత మందికి మాత్రమే వేశారు. ప్రజా పాలన పథకాలన్నీ నిరంతర ప్రక్రియ అంటూ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ గ్యాస్ సబ్సిడీ మాత్రం సగం మందికి కూడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. పథకాలు అందని దరఖాస్తుదారులు సంబంధిత మండల పరిషత్, మున్సిపాలిటీల్లో వివరాలను నమోదు చేస్తే వాటిని పరిశీలించి అర్హత కలిగిన వాటిని మంజూరీ చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రకటించింది. ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం ఒకటి. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, మహిళా సంఘాల సభ్యులకు నెల నెలా 2,500 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం, 500 రూపాయలకే వంట గ్యాస్ సబ్సిడీ పథకం ఉంది. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో ఒకటైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఆరంభించారు. అలాగే 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సభల్లో ఐదు గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అందులో గ్యాస్ సబ్సిడీ కోసం 2,01,996 కుటుంబాలకు చెందిన వాళ్లు దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత గతేడాది మార్చిలో 500 రూపాయలకే వంట గ్యాస్ సబ్సిడీ పథకాన్ని ఆరంభిం చారు. కొన్ని రోజుల పాటు సబ్సిడీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయినప్పటికీ, మూడు, నాలుగు నెలల నుంచి సబ్సిడీ సొమ్ము జమ కావడం లేదని చెబుతు న్నారు. ప్రస్తుతం సిలిండర్ ధర 915 రూపాయలు ఉండగా, లబ్ధిదారులు ఆ మొత్తాన్ని చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 40.71 రూపాయల వరకు సబ్సిడీ జమ చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 374 రూపాయల సబ్సిడీ జమ చేయాల్సి ఉంది. అలాగే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న




వారందరికీ సబ్సిడీ గ్యాస్ పథకం వర్తించడం లేదు. ఆన్‌లైన్‌లో సక్రమంగా పేర్లు నమోదు చేయక, ఇతరత్రా ఇబ్బందులు, ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇవ్వక పోవడం వల్ల వారికి పథకం వర్తించడం లేదు. ప్రభుత్వం స్పందించి సబ్సిడీ సొమ్మును విడుదల చేసి, పథకం వర్తించని వారికి దరఖాస్తు చేసుకునేందుకు, దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కోరుతున్నారు. సబ్సిడీ విషయమై డీఎస్‌వో కాశీ విశ్వనాథ్‌ను వివరణ కోరగా గ్యాస్ సబ్సిడీ నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతున్నది. ఎంత మందికి జమ అవుతుందనే విషయం తెలియడం లేదు. సబ్సిడీ పడని విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుక వెళతానని పేర్కొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ములాఖత్

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 7 (జనం సాక్షి) :** తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు ములాఖత్ అయ్యాయని... మోడీని దించుతామని రేవంత్ అనడం పట్ల రాష్ట్రంలోని బీజేపీ ఎంపిలు ఎందుకు స్పందించడం లేదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మెదక్ కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అధ్యక్షతన గురువారం రైతు మహా ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, హరీష్ రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోంచి పోయినా వాళ్ళు కెసిఆర్ ను వెతుక్కుంటూ వస్తారన్నారు. తెలంగాణలో రైతులు కలెక్టరేట్ ముందు ధర్నా చేసే దుస్థితి రావడం దుర్మార్గమన్నారు. తెలంగాణలో ఎక్కడ చూసిన రైతు ఆత్మ హత్యలు జరుగుతున్నాయని, ఆరు వందల రోజుల్లో 600 ఆత్మహత్యలు జరిగాయన్నారు. కెసిఆర్ కొనుగోళ్లు ప్రారంభించాక దళారుల మోసాలు తగ్గాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు బంధు కు రాం రాం అని కెసిఆర్ ఏనాడో చెప్పారని స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కాంగ్రెస్ రైతు బందు



ఎత్తేస్తదన్నారు. వడ్లకు బోనస్ అని విస్మరించారన్నారు. మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇవ్వలేదన్నారు. ఈ రైతు ధర్నాలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్లు బట్టి జగపతి, మల్లికార్జున్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, ముత్యం గారి సంతోష్ కుమార్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**తుంగతుర్తి, ఆగస్టు 7 (జనం సాక్షి) :** సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవా ర్ గురువారం మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కస్తూరిబా పాఠశాలను ఎరువుల షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా మండల కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందుతున్నాయా లేవా అని డాక్టర్లు సమయానికి వస్తున్నారా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఓపి రిజిస్టర్. ల్యాబ్ ఇన్ పేషెంట్ వార్డ్. వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేయడంతో పాటు రోగులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడవలసిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్క నాటి నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఆస్పత్రిలోని హాజరు పట్టికను తెప్పించుకొని ప్రతిరోజు ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు ఎంతమంది వస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేశారు ఈ మేరకు స్కూల్ పరిసరాల్లోని వసతి గదులు. భోజనాల గది



కంప్యూటర్ ల్యాబ్ తరగతి గదులతో పాటు పారిశుద్ధ్య పనులను పరిశీలించారు .ఈ మేరకు పదవ తరగతి విద్యార్థులకు పలు సబ్జెక్టులకు సంబంధించిన పాఠాలను వారితో చదివించి వారి సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ పై ఉన్న ఎరువుల విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేసి పరిశీలించారు.కలెక్టర్ వెంట డి సి హెచ్ ఓ డాక్టర్,వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు మండల విద్యాధికారి బోయిన లింగయ్య. ఎస్ ఓ కల్పన తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

- విద్యార్థులందరూ ఏకరూప దుస్తులను తప్పక ధరించాలి
- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 7 (జనం సాక్షి) :** గురువారం జిల్లా కేంద్రంలోని జమ్మిచేడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు,ఏకరూప దుస్తులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వారితో ఇంగ్లీషు పాఠ్యంలోని పేరాగ్రాఫ్‌ను చదివించారు. చాలా మంది విద్యార్థులు సరైన ప్రతిభ చూపలేక పోవడంతో, కలెక్టర్ అసంతృప్తి వ్యక్తపరిచారు. చదువులో వెనుక బడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, తెలుగుతో పాటు ఆంగ్ల భాషలో కూడా విద్యార్థులకు మంచి ప్రావీణ్యం కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు ధరించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తపరిచారు. విద్యార్థులందరూ విధిగా ప్రతిరోజు ఏకరూప దుస్తులను ధరించే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు.విద్యార్థులతో



మాట్లాడుతూ 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం ఇప్పటినుండే కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు.నిక్ వుయిచిచ్ లాంటి వారు శారీరక వికలాంగులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ దశలో కష్ట పడితేనే భవిష్యత్తులో పోటీ ప్రపంచంలో విజయం సాధించగలుగుతారు అన్నారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లు సమస్యలను పరిష్కరించాలి

**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 7 (జనంసాక్షి) :** ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జె.నరసింహారావు డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను సమగ్రంగా చర్చిస్తూ,



అధికారులను, ప్రజలను చైతన్యపరిచే విధంగా ఈ కరపత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. తగిన జీతాలు లేకపోవడం, కనీస జీవన స్థాయికి లోబడి జీవించాల్సిన దుస్థితి నెలకొందన్నారు.ఉద్యోగ భద్రత లేకుండా, ఒత్తిడిలో, అస్థిరతలో ఉపాధ్యాయులు పని చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పని ఒత్తిడితో, ఆరోగ్య సమస్యలతో ఇటీవల ప్రైవేట్ టీచర్లు మృతిచెందిన ఘటనలు రోజురోజుకి ఎక్కువ అవుతున్నాయని వాపోయారు. మృతి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుల కుటుంబానికి కుటుంబానికి 20 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు.ఈఎస్ఐ,పిఎఫ్, పెన్షన్, ఆరోగ్య బీమా అమలు చేయాలని,గతంలో ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘాల ఐక్యతతో ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎల్ఎఫ్ నాయకులు వెంకటరమణ, నరసయ్య,యూసుఫ్, నజీర్, యాదగిరి, ప్రవీణ్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డీఈవోను కలిసిన స్కోప్ సంస్థ ప్రతినిధులు



**చౌటుప్పల్, ఆగస్టు 7 (జనం సాక్షి) :** జిల్లా విద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన స్కోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తమ సంస్థ చేపడుతున్న అనేక సామాజిక కార్యక్రమాలపై గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్కోప్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సోమ నరసయ్య, మండల కోఆర్డినేటర్ బి. నరసింహరాజు, సంస్థ ప్రతినిధులు కే. యాదయ్య, అశ్విని లు కలిసి, గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, డ్రాప్ అవుట్ విద్యార్థుల చేర్చింపు వంటి అంశాలపై జరుగుతున్న అవగాహన కార్యక్రమాల వివరాలను డీఈవో సత్యనారాయణకు వివరించారు. ప్రజలలో చైతన్యం కల్పించే దిశగా స్కోప్ సంస్థ చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలతో పాటు మండల కేంద్రాల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో సత్యనారాయణ బాల్యవివాహాలు, బాల కార్మిక నిర్మూలన, విద్యార్థుల పునఃప్రవేశం వంటి అంశాల్లో స్కోప్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు.

# ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

- పిడికెడు ఇసుకను తవ్వనివ్వం
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- బతికేది ఎట్లా నదిని నమ్ముకొని పంటలు వేసాం..
- ఎండుతున్న నది బోర్లలో తగ్గుతున్న నీటిమట్టం
- విశ్వనాధ్ పూర్ రైతుల ఆవేదన

**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 7 (జనం సాక్షి) :** అక్రమంగా.. సక్రమంగా ఎవరుపడితే వారు విచ్చలవిడిగా ఇసుకను తవ్వేస్తే మట్టినే నమ్ముకొని బతుకుతున్న తమ బతుకులేం కావాలని గ్రామస్తులు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు. పోలీసోళ్లకు సొంత పోలీస్ స్టేషన్ కట్టివ్వనికే తహసిల్దార్ ఇసుక కోసం పోలీసోళ్లకు హుకుం జారీ చేశారు. దీంతో పోలీసోళ్ళు ఇసుక తరలించే ట్రాక్టర్లను గ్రామస్తులు ముక్కుమ్మడిగా అడ్డుకున్నారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా యాలాల మండలంలోని విశ్వనాథ్ పూర్‌లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల బొమ్రాస్పేట్ కొడంగల్ లో నిర్మించే పోలీసోల్ల సొంత భవనాల



నిర్మాణం కోసం ఇసుకను తరలించడానికి యాలాల తహసిల్దార్ అనుమతిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పోలీసోళ్ళు ట్రాక్టర్ల ద్వారా విశ్వనాథ్ పూర్ కాకర వేణి నది ఇసుకను భవన నిర్మాణాల కోసం తరలించడానికి ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న విశ్వనాథ్ పూర్ గ్రామస్తులు ముక్కుమ్మడిగా ఇసుక తరలించే నది ప్రదేశానికి వెళ్లి ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు. భూమిని నమ్ముకొని బతుకుతున్నాం. నదిలోని ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటక పోతాయని బోర్లలో నీటిమట్టం తగ్గుతుందని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. రాత్రివేళ అక్రమార్కులు అక్రమంగా ఇసుక తరలిస్తే. అభివృద్ధి పేరుతో అధికారులు సక్రమంగా ఇసుకను తరలిస్తే నది ఎండిపోయి నీళ్లు ఎండిపోతే పంటలు ఎండిపోతాయని తాము ఎట్లా బతకాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో జరిగి ఏ అభివృద్ధి పనికైనా తమ ప్రాంతం నుంచి ఇసుక తరలించే ప్రసక్తే లేదని గ్రామస్తుల భీష్మించి కూర్చున్నారు. పోలీసోళ్ళు నింపిన ఇసుక ట్రాక్టర్లను నదిలోనే ఖాళీ చేయించారు. దీంతో పోలీసోళ్ళు ఇసుక తరలింపును సవాల్‌గా తీసుకొని మరికొంతమంది పోలీసోళ్ళను పోగుచేసి బలవంతంగా ఇసుక తరలించే ప్రయత్నం చేశారు. వారు చేసిన ప్రయత్నం బెడిసి కొట్టింది. ఇసుకను తరలించలేకపోయారు. దీంతో కొన్ని గంటల పాటు నది దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ విషయమై గ్రామస్తులు వికారాబాద్ జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి సబ్ కలెక్టర్ స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తాత్కాలికంగా పోలీసోళ్ళు ఇసుక తరలింపును నిలుపుదల చేశారు. యాలాల తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన వారిలో శ్రీనివాసరెడ్డి చందు మాధవరెడ్డి వీరయ్య అశోక్ ఉన్నారు.

# చేనేత వస్త్రాలను ఆదరించాలి



**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 7 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలని,తద్వారా నేతన్నలకు ఉపాధి లభిస్తుందని చేనేత సహకార సంఘం సూర్యాపేట అధ్యక్షులు కడారి భిక్షం అన్నారు.చేనేత సహకార సంఘం సూర్యాపేట ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సంఘ అధ్యక్షులు కడారి బిక్షం చేనేత జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం జియో ట్యాగింగ్ నెంబర్లు ఇవ్వాలని అన్నారు.చేనేత భరోసా కార్యక్రమం అర్హులైన అందరికి ఇవ్వాలని, చేనేత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కోశాధికారి బాలెం ఎల్లయ్య, ఎలగాని యాదగిరి, ముషం వెంకటనారాయణ, గండూరి రమేష్, రాపోలు గిరీష్, జుంక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీసింగ్‌లో మహిళా మైలురాయి

- బ్లూకోర్ట్స్, డయల్ 100కు సత్వర ప్రతిస్పందన



**నిర్మల్ టౌన్, ఆగస్టు 06 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల నాయకత్వంలో ప్రతీ బుధవారం నారీశక్తి కార్యక్రమం ప్రభావవంతంగా కొనసాగుతోంది. నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం నారిశక్తి కార్యక్రమంలో భాగంగా, మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు. వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణాపై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ నారి శక్తి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్యసేవలు

- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 7 (జనంసాక్షి) :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి రోగులతో ఆసుపత్రిలో అందిస్తున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకొని, కర్ణపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అనంతరం ధర్మారావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు మందుల నిల్వలను అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కర్ణపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి చారించాలని తెలిపారు. లింగాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యత, సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వనమహోత్సవం కార్యక్రమం కొరకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని, సకాలంలో మొక్కలకు నీటిని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ధర్మారావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ద్వారక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 7 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లాను నిరక్షరాస్యులు లేని అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, విద్యాశాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస చారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఉల్లాస్ కార్యక్రమం ప్రత్యేకంగా 3 అంశాలతో ఉంటుందని, మొదటిది 15 సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులకు విద్యను అందించడం, రెండవది 10వ తరగతి, ఇంటర్ అనుత్తీర్ణులైన వారిని ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయడం, మూడవది సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమాలలో పాల్గొని సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించవలసిన అవసరం ఉందని, ప్రతి మండలం నుండి ఇద్దరు రిసోర్స్ పర్సన్లు మండల కేంద్రంలో జరిగే శిక్షణలో పాల్గొని గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 1971 నుండి వయోజన విద్యా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలోని 31 వేల 435 మంది నిరక్షరాస్యులను గుర్తించి వాలంటీర్ల ద్వారా చదువు చెప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, కమ్యూనిటీ మొబైల్ అధికారి చౌదరి, క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్,ఆగస్టు7(జనం సాక్షి) :** పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామంలో నిర్వహించిన పశువుల టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పశువైద్యులతో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, పశు రైతులు తమ పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అంబాజీ, ఎంపిడిఓ రాధా రాథోడ్, పశు వైద్య అధికారి శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు

- ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 7 ( జనం సాక్షి) :** తెల్ల రేషన్ కార్డులకు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు తెలిపారు. గురువారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని వంజరి రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజలందరికీ ఉచితంగా బియ్యాన్ని పంపించేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆయుష్మాన్ భారత్ పథకం కింద పేదలకు ఉచితంగా రు.5 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తెల్ల రేషన్ కార్డులు ఎంత ముఖ్యమని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తగా మంజూరైన, కొత్తగా అదనంగా పేర్లు నమోదు చేయబడిన 5099 మందికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, తాసిల్దార్ మధుకర్, కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ సదుపాయాలు ఆరోగ్య పరిరక్షణ మన బాధ్యత

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి, ఆగస్ట్ 7 (జనం సాక్షి):** భూపాలపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు , హాస్టల్స్, వసతి గృహాల నిర్వహణ, విద్యార్థుల భోజన సౌకర్యాలు, సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే కార్యాలయం నందు సమీక్షా సమావేశాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు. విద్యార్థులకు సరైన భోజన మెనూ,నీటి సదుపాయాలు,భద్రత, నర్సుల నియామకం వంటి అంశాలపై పలు కీలక సూచనలు చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఆశాజనకంగా ఉండాలి. వారికి విద్యతో పాటు హాస్టల్ సదుపాయాలు, ఆహారం, ఆరోగ్య పరిరక్షణను సమర్థంగా అందించడం మన బాధ్యత.అదనంగా, ఇటీవల తన సందర్శనలో గమనించిన కొన్ని లోపాలపై ఆయన అధికారులకు సూచించారు.మీకు ఏమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలని నేను మీ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు.విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని, వారి ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , జిల్లా విద్యా శాఖ అధికారి రాజేందర్ , మండల విద్యా అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ బిల్లుల వ్యవహారంలో ఏఈ సస్పెన్షన్

**నిర్మల్ రూరల్,ఆగస్టు7(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ పీఆర్ పనుల్లో నకిలీ బిల్లుల వ్యవహారం వెలుగులోకి రావడంతో అక్కడి అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) సురేందర్‌ను సస్పెండ్ చేసినట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.ఈ వ్యవహారం తమ దృష్టికి వచ్చాక తదుపరి విచారణకు ఆదేశించినట్లు కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.నకిలీ బిల్లుల వ్యవహారం నిజమేనని తేలినందున ఆయన్ను సస్పెండ్ చేయడం జరిగిందని చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగులు చట్టవిరుద్ధంగా వ్యవహరించకూడదని, భవిష్యత్‌లో ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఉద్యోగులందరూ క్రమశిక్షణతో,నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

# ఎరువుల కొరత లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- చెల్పూర్‌లో పిఎసిఎస్ ఎరువుల దుకాణం, ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**గణపురం, ఆగస్టు 07 (జనంసాక్షి):** జిల్లాలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదని ప్రజలకు పూర్తిస్థాయి మెరుగైన వైద్యం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం చెల్పూర్ గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా ఎంత ధరకు విక్రయిస్తున్నారో రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాకు రిజిస్టర్లు, రోజువారీ నిల్వల వివరాలు పరిశీలించి సరైన విధంగా నిర్వహణ జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. పట్టాలు లేని రైతులకు ఆధార్ కార్డు నమోదు చేస్తూ ఎరువులు ఇవ్వాలని సూచించారు. ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరం మేర కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఔషధాల నిల్వలు, రోగులకు ఇచ్చే సేవల పై సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నాణ్యత పాటించాలని సూచించారు. ఎలాంటి వ్యాధులకు చికిత్స కు వస్తున్నారని వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు. జ్వరం ప్రబలిన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఇంటింటి సర్వే నిర్వహించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా లాబ్, మందుల గది, జనరల్ వార్డులను పరిశీలించారు. ప్రహరి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, వ్యవసాయ శాఖ ఏఓ ఐలయ్య, వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- ప్రత్యేక అధికారి జీవరత్నం



**ఖానాపూర్ ఆగస్టు 07 (జనం సాక్షి) :** మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం సూచించారు. గురువారం మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాణ్యతతో సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు ఇండ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించాలని అన్నారు. ప్రత్యేక అధికారి వెంట ఎంపీడీవో రమాకాంత్, ఎంపీఓ రత్నాకర్ రావు లు ఉన్నారు.

# రేగులగూడెం నీటి సమస్యలను తీర్చిన అదనపు కలెక్టర్



**కాటారం ఆగస్టు 7 (జనం సాక్షి) :** రేగులగూడెం గ్రామ పంచాయతీకి సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి త్రాగునీటి సమస్య ఉన్నట్లు వారి దృష్టికి వచ్చినందున విచారణ చేపట్టారు. గ్రామస్తుల కోరిక మేరకు 20వేల లీటర్ల పరిమాణం వున్న వాటర్ ట్యాంక్‌ను ప్రతీరోజు మూడుసార్లు కూడా ఫిల్లింగ్ చేసి వాటర్ సప్లై చేయవలెనని ఆదేశించారు, ప్రస్తుతం రేగులగూడెం హాబిటేషన్ లో 146 కుటుంబాలు ఉండగ 20వేల లీటర్ల వాటర్ ట్యాంక్ కు రెండు సార్లు ఫిల్లింగ్ చేసి వాటర్ సప్లై చేయుట జరుగుచున్నది, మరియు బోర్ ద్వారా కూడా వాటర్ సప్లై చేయుట జరుగుతున్నది, కానీ బోర్ వాటర్ గత రోజుల నుండి క్రితం మురికిగా రావటం వల్ల బోర్ లో వున్న పైపులు తగ్గించిడం వలన మురుకునీరు సమస్య తగ్గినది నీరు బాగానే వున్నది . మరియు డిపార్ట్మెంట్ ద్వారా వాటర్ టెస్టింగ్ చేపించగా వాటర్ కలుషితం కాలేదు సరైనదని రిపోర్ట్ వచ్చింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీవో గ్రామ కార్యదర్శి, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 7(జనంసాక్షి) :** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఉదయం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో నిర్వహించే వేడుకల్లో జండా వందన కార్యక్రమాన్ని అవసరమైన అన్ని ఏర్పాట్లు, వేదికను అలంకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఇతర అతిధులకు వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ లో రైన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన సాధించిన ప్రగతిని చాటి చెప్పాలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్లను, ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగేలా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారి ను ఆదేశించారు. అంబులెన్స్ అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆయా శాఖలలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు గడువులోగా అందించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, డి జెడ్ పి, సిఈ ఓ రామిరెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఆర్ డి ఓ కౌసల్యాదేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద...

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు తల్లి పాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి

- **ఐటీడీఏ పిఓ బి. రాహుల్**

**భద్రాచలం, ఆగస్టు 7 (జనంసాక్షి) :** ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన గర్భిణీ స్త్రీలకు తల్లిపాల ప్రాధాన్యతపై తెలియజేసి పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లిపాలు పట్టించేలా అవగాహన కల్పించాలని భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం భద్రాచలం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, సబ్ కలెక్టర్ మృణాలి శ్రేష్ట తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో గర్భిణీ స్త్రీలకు తల్లిపాల విశిష్టత, గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారని ఆయన అన్నారు. తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవని




పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని, అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమని మండలాలలో ఉండే ఐసిడిఎస్ సిడిపివో లు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు గిరిజన గ్రామాలలో ఇంటింటికి తిరిగి మహిళలకు అవగాహన కల్పించి చిన్న పిల్లల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయాలన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డిఆర్డిఏ, లైన్ డిపార్ట్మెంట్లు, సిబ్బంది భాగస్వామ్యంతో గిరిజన గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుండి జరుగుతున్నాయన్నారు. గర్భిణీ మహిళలు ప్రసవం అయిన తర్వాత బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు ఆ శిశువుకు తాగించాలని, బిడ్డకు ఆ పాలు దివ్య ఔషధంగా పనిచేస్తుందని, ఇలా బిడ్డకు పాలు ఇవ్వడం వలన ఆ తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదన్నారు. అనంతరం 15 మంది గర్భిణీ స్త్రీలకు బాలామృతం అందించి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ స్వర్ణలత లేనిన, సిడిపిఓ జ్యోతి, సూపర్వైజర్లు అనసూర్య, చంద్రకళ పలు గ్రామాల నుండి వచ్చిన గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ రాకతో మూసివేసిన ఎరువుల షాపులు



**తుంగతుర్తి, ఆగస్టు 7 (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ మండలానికి రాకతో విషయం తెలుసుకున్న పలు ఎరువుల విత్తనాల షాపుల యజమానులు మూసివేయడంపై మండలంలో చర్చనియాంశంగా మారింది. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ బల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ సుడిగాలి పర్యటన చేశారు. దీంతో విషయం తెలుసుకున్న మండల కేంద్రంలోని పలు ఎరువుల షాపుల యజమానులు తమ ఎరువుల విత్తనాల షాపులను మూసివేశారు. దీంతో తెరిచి ఉన్న ఒక ఎరువుల విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేసి పలు రిజిస్టర్ లను తనిఖీ చేశారు గతంలో కూడా విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీకి వచ్చినప్పుడు పలు షాపులు కూడా మూసివేశారు దీంతో తమ దుకాణాలలో ఎలాంటి తప్పు లేకుండానే కలెక్టర్ వచ్చినప్పుడు షాపులు ఎందుకు మూసివేస్తున్నారని ఇందులో ఏదో మతలబు ఉందని వారి భయంతోనే షాపులు మూసివేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు మేరకు మండల కేంద్రంలోని సాయి కృష్ణ పెస్ట్ సైడ్ దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పలు రిజిస్టర్ లను పరిశీలించారు ఈ మేరకు వ్యవసాయ అధికారిని వివరణ అడగ్గా వారికి ఏదో సొంత పని ఉండడం వల్ల షాపు మూసి వేసినట్లు తెలిపారు ఈయన వెంట వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు పాల్గొన్నారు.

## నార్కోటిక్ ఆకస్మిక తనిఖీలు..



**బూర్గంపహాడ్, ఆగస్టు 7 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని పలు ప్రాంతాలతో పాటు పారిశ్రామిక ప్రాంతమైన సారపాక సుందరయ్యనగర్, భాస్కర్ నగర్, గాంధీనగర్ ప్రాంతాలలో ఉన్న పలు అనుమానాస్పద దుకాణాలలో, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు నార్కోటిక్ డాగ్‌తో బూర్గంపహాడ్ పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మాదక ద్రవ్యాలు అమ్మకాల నేపథ్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలియజేశారు. నిషేధిత గంజాయి, మాదకద్రవ్యాలు అమ్మకాలు చేసినా.. కొనుగోలు చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

# ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయరాదు

- **డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జయమనోహారి**

**మునగాల, ఆగస్టు 7 (జనంసాక్షి) :** గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆర్ఎంపీలు, పిఎంపిలు పరిమితికి మించి వైద్యం చేయరాదని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జయమనోహారి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఇటీవల వైద్యం వికటించి ఓ యువకుడు మృతిచెందిన సంఘటనలో భాగంగా ఆమె చికిత్స చేసిన చంద్రమౌళి క్లినిక్ ను తనిఖీ చేశారు. క్లినిక్ తో పాటు ల్యాబ్ ను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అదే సమయంలో చంద్రమౌళి అందుబాటులో లేకపోవడంతో ల్యాబ్ నిర్వహిస్తున్న గోపగాని రమేష్ ను ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యం వికటించి మృత్యువాత పడిన యువకుడు వెంకటేశ్వర్లుకు ఏ విధమైన వైద్యం అందించారని ప్రశ్నించారు. దీంతో రమేష్ సమాధానం ఇస్తూ జ్వరంతో, నీరసంతో క్లినిక్ కు వచ్చిన వెంకటేశ్వర్లుకు రక్త పరీక్షలు నిర్వహించామని, రక్త కణాలు తక్కువగా ఉండడంతో బాటిల్ పెట్టి యాంటిబయాటిక్ ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందని వివరించారు. వెంకటేశ్వర్లు ఆరోగ్యం విషమంగా మారడంతో కుటుంబసభ్యులను కోదాడకు తరలించాలని తాము



చెప్పామన్నారు. ల్యాబ్‌కు పరిమితి ఉందా..? అని ల్యాబ్ నిర్వాహకుడిని అడగడంతో అనుమతి పత్రం తీసుకురాగా.. రిజిస్ట్రేషన్ గడువు నెల రోజుల క్రితమే ముగిసినట్లు గుర్తించి ల్యాబ్ నిర్వాహకుడిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలకు ముందే రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయించుకోవాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఇకపై పరిమితికి మించి వైద్యం అందించిన ఆర్ఎంపి, పిఎంపిలపై వైద్య, ఆరోగ్యశాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ డిఎంహెచ్ఓ హెచ్చరించారు.

## కేటీఆర్‌ను కలిసిన మైనారిటీ నేత గౌసుద్దీన్



**కారేపల్లి, అగస్టు 7 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట తారకరామారావు(కేటీఆర్)ను బీఆర్ఎస్ మైనారిటీ జిల్లానాయకులు కారేపల్లికి చెందిన షేక్ గౌసుద్దీన్ కలిశారు. గురువారం హైదారాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన గౌసుద్దీన్ జిల్లాలో పార్టీ పరిస్థితి, మైనారిటీల సంక్షేమంపై ప్రభుత్వ వివక్షతను వివరించారు. బీఆర్ఎస్ పటిష్టంగా ఉందని కార్యకర్తలను ఉత్సహ పరిచే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. దీనిపై కేటీఆర్ స్పందించి గౌసుద్దీన్ అభినందించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్ నభ్యసిస్తున్న గౌసుద్దీన్ కుమార్తె షేక్ మదీనా కౌసర్ ను కేటీఆర్ అభినందించి కళాశాలలో మెస్ చార్జీలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ల్యాఫ్‌ట్యాఫ్‌ను అందజేశారు. కేటీఆర్ దాతృత్వానికి గౌసుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో మైనార్టీ నాయకులు ఖలీలుల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# ఆహార భద్రత చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి

- **రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 7 (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లాలో ఆహార భద్రత చట్టాన్ని ఇంకా పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాలో ఫుడ్ కమిషన్ పర్యటన సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి సమీక్షించారు. జిల్లాలో ఆరోగ్యం, స్కూల్స్, హాస్టల్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఇక్కడ ఆహార భద్రత చట్టాన్ని బాగా అమలు చేస్తున్నారని అన్నారు. ఇలాగే ఇతర జిల్లాల్లో అమలు చేస్తే తెలంగాణ ఆహార భద్రత చట్టం పూర్తిగా అమలు చేసిన వారమవుతామని, పేదరికం పోవాలంటే చదువు ముఖ్యమని అన్నారు. రేషన్ షాపులలో డీలర్లు వేయింగ్




విషయంలో ఇబ్బందులు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంగన్వాడి కేంద్రాలలో ఎగ్స్, పాలు, బాలామృతం అట వస్తువులు, సక్రమంగా సరఫరా చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో, రెసిడెన్షియల్ స్కూళ్లలో పూర్తి స్థాయిలో ఆహార భద్రత చట్టాన్ని అమలు చేస్తున్నామని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు, పాలు, బాలామృతం సక్రమంగా సరఫరా అమలు చేస్తామని, స్కూల్స్, రెసిడెన్షియల్ హాస్టల్స్ లో హిమోగ్లోబిన్ పర్సంటేజ్, తదితర పరీక్షలు చేయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఫుడ్ కమిషన్ చైర్మన్ ను, కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సమీక్షా సమావేశానికి ఫుడ్ కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతి, డిఆర్డిఏ పిడి వివి.అప్పారావు, సంక్షేమ శాఖల అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, ఎంఈఓలు, హెడ్మాస్టర్లు, సంక్షేమ హాస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠాలను బోధించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**పి.ఏ.పల్లి, ఆగస్టు 7 (జనంసాక్షి) :** నల్లగొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం దుగ్యాల లోని తెలంగాణ మోడల్ స్కూల్ ను గురువారం నాడు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, డైనింగ్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. వంటగదిలో వంట వండేందుకు ఇంకా కట్టెల పొయ్యిని ఉపయోగిస్తుండడాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎల్పీజీ కనెక్షన్ కు దరఖాస్తు చేయాలని సూచించారు. వంట పదార్థాలపై ఎలాంటి పురుగులు, దోమలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మూతలు ఉంచాలని, భోజనం పూర్తి నాణ్యతగా వండి వడ్డించాలని, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య లోపం, ఆహారం కలుషితం వంటి కారణాల వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకూడదని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అంతేకాక పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనయ్య ను, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు వివిధ అంశాలపై పాఠాలు చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డివో రమణారెడ్డి, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, ఎంపిడిఓ చంద్రమౌళి, అధికారులు, తదితరులు ఉన్నారు.

## టేకులపల్లిలో పిడుగులతో భారీ వర్షం


- **సైడ్ డ్రైనేజీలు లేక ఇళ్లల్లోకి చొరబడుతున్న వరద నీరు**
- **వరద ప్రవాహంతో లేచిపోతున్న సిమెంట్ రోడ్లు**



**టేకులపల్లి, ఆగస్టు 7 (జనంసాక్షి) :** టేకులపల్లి మండలంలో గురువారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులు, పిడుగులతో భారీ వర్షంతో దద్దరిల్లింది. తెల్లవారుజామున 3:30 నుంచి ఉదయం 6 గంటల వరకు కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లాయి. ఇంటి మీద పిడుగులు పడ్డట్టుగానే భయంకరమైన శబ్దాలకు దద్దరిల్లడంతో మండల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సులానగర్ గ్రామంలో కార్మిల్ మాత హై స్కూల్ ఎదురుగా ఓ ఇంటి ప్రక్కనే చెట్టు పై పిడుగు పడటంతో చెట్టు మీదనే మంటలు చెలరేగాయి. ట్రాన్స్ఫారం పేలినట్టుగా పెద్ద శబ్దం రావడంతో ఆ చుట్టుపక్కల వారి ఇళ్లలోని ఫ్యాన్లు కాలిపోయినట్లు తెలిపారు. సాయంత్రం ఐదున్నర గంటల నుండి మండలంలో భారీగానే వర్షం కురుస్తూ వస్తోంది. ఇకపోతే గ్రామాలలో నిర్మించిన సిమెంటు రహదారులకు సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతో పైనుంచి వచ్చే వరదలు పల్లంగా ఉన్న ఇళ్లల్లోకి వరదలు చేరుకుంటున్నాయి. అదేవిధంగా సిమెంటు రహదారులపైనే వాగుల్లో ప్రవహించినట్లుగా వరద ప్రవహించడంతో సిమెంట్ రోడ్లు లేచిపోతూ గుంతలుగా మారుతున్నాయి. పత్తి చేలల్లో వరదలు మూలాన పత్తి మొక్కల పైనే మేట వేస్తున్నాయి. పంటలకు వర్షాలు ప్రాణం పోస్తున్న, అతి భారీగా కోరడం వల్ల నష్టం ఏర్పడుతుంది. లక్షలాది రూపాయలు పెట్టి సిమెంటు రహదారులు ఏర్పాటు చేసిన ప్రభుత్వం, పాలకులు, అధికారులు సైడ్ డ్రైనేజీల ఏర్పాటుపై దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# చంపాపేట్ డివిజన్ అతలాకుతలం

- **దంచికొట్టిన వాన**



**చంపాపేట్, ఆగస్టు 7 (జనం సాక్షి) :** గత రెండు రోజులుగా భానుడి ప్రతాపానికి ఉడికిపోయిన భాగ్యనగరంలో గురువారం సాయంత్రం దంచికొట్టిన వర్షం ప్రజలను అతలాకుతలం చేసింది. ఒక్కసారిగా ఆకాశం చిల్లుపడ్డట్లు కురిసిన ఈ భారీ వర్షానికి నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై నడుం లోతు నీరు నిలవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

### గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్

చంద్రన్న గుట్ట బాలాపూర్ చౌరస్తా ఓవైసీ సంతోష్ నగర్ సైదాబాద్ చౌరస్తా కాలనీ సాగర్ రింగ్ రోడ్ మలక్పేట్ రింగ్ రోడ్ చంపాపేట్ కర్మన్ ఘాట్ చంపాపేట్ చౌరస్తా డి మార్ట్ ఎదురుగా వంటి ప్రధాన ప్రాంతాల్లో రోడ్లన్నీ చెరువులను తలపించాయి. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయం కావడంతో పలు చోట్ల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

చంపాపేట్ డివిజన్ పరిధిలోని అధికారుల నిర్లక్ష్యమని భారీ గేట్ల నిర్మాణం డిమార్ట్ ఎదురుగా కట్టకట్టేటప్పుడు వర్షపు నీరు ఎక్కడ పోతున్నాయని అధికారులు నిర్లక్ష్యంగా ట్రాఫిక్ భారీ గేట్లను ఏర్పాటు చేశారు వాణిజ్య సంస్థలు చిన్న చిన్న షాపులను వర్షం నీరు చెరువుల నిండిపోతే మునిగిపోతున్న వాహనదారులు పోలీసులు పాదచర్లు ఈ అధికారుల నిర్లక్ష్యం బట్టి హైడ్రా ఒక్కసారి దృష్టి పెట్టాలని భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వర్షాకాలంలో కాలనీ డివిజన్ పైనుంచి వర్షపు నీరు సాఫీగా సాగాలంటే డీమార్ట్ ఎదురుగా భారీ గేట్లను మరమ్మతు చేయాలని కోరారు.

## చిన్నారులకు డబ్బా పాలు వద్దు



**బొంరాస్‌పేట, ఆగస్టు 7 (జనంసాక్షి) :** పుట్టిన చిన్నారులకు డబ్బా పాలు వద్దని..తల్లిపాలు ముద్దని, తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని అంగన్వాడి సూపర్వైజర్ మణిమాల, ఈసిడి కోఆర్డినేటర్ మమత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంతో పాటు నాగిరెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పుట్టిన బిడ్డకు వెంబడే తల్లి ముర్రుపాలు తాగిస్తే పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని ఆరు నెలల చిన్నారులకు అన్నప్రసన్న చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఈనెల 1 నుండి తల్లిపాల వారోత్సవాల పేరుతో నిర్వహించిన అవగాహన సదస్సులు మండల పరిధిలో గురువారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ విద్యార్థుల తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.


# ఇందిరమ్మ ఇండ్లకు తక్కువ ధరకే ఇసుక అందించడమే మా లక్ష్యం

**మిర్యాలగూడ, ఆగస్టు 7 (జనంసాక్షి) :** ఇసుక అక్రమ దందాని అరికట్టి అందుబాటు ధరలో కావలసినంత ఇసుక అందుబాటులో ఉంచేందుకే సాండ్ బజార్ ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్ మైనింగ్ శాఖ ఎండి వైస్ చైర్మన్ భవేష్ మిశ్రా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ లతో కలిసి ప్రారంభించారు. చింతపల్లి ఎక్స్ రోడ్డు లోని 4 ఎకరాల ప్రభుత్వ భూమిలో అందరికీ అందుబాటులో కావాల్సినంత ఇసుక లభ్యమయ్యేలా ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత మిర్యాలగూడలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ఇసుక అక్రమ దందా అరికట్టడంతో పాటు సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉంచేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టన్నుకు 1250 రూపాయలు చొప్పున కావాల్సినంత ఇసుక అందుబాటులో ఉంటుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంకా తక్కువ ధరకే ఇసుక అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా తక్కువ ధరకు ఇసుకతో పాటు స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడి బస్తాకు 50 రూపాయలు చొప్పున తగ్గింపు ధరల్లో అందించనున్నట్లు తెలిపారు. ఇటుకలు కూడా మార్కెట్ రేటు కంటే ఒక్క రూపాయి తక్కువ అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడి జాకోబ్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, హరిబాబు, తహసిల్దార్లు సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# దేశానికి అమృత కాలం.. రిలయన్స్‌కు పునరుజ్జీవం


## 'అదే రిలయన్స్‌కు మంచిది' వాటాదారులకు అంబానీ లేఖ

**జనంసాక్షి:**రిలయన్స్ ఇండస్ట్రీస్ భవిష్యత్తు గురించి ఆ సంస్థ చైర్మన్ ముకేశ్ అంబానీ వాటాదారులకు లేఖలో తెలియజేశారు. 'భారతదేశానికి ఏది మంచిదో అదే రిలయన్స్ కు మంచిది' అనే శీర్షికతో రాసిన ఈ లేఖ కంపెనీ వృద్ధి దేశ పురోగతితో విడదీయరానిదిగా ఉంటుందన్న ముఖేష్ అంబానీ నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది.డిజిటల్ పేమెంట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లీన్ ఎనర్జీ, స్పేస్ టెక్నాలజీలో భారత్ గ్లోబల్ లీడర్‌గా అవతరించిందని అంబానీ కొనియాడారు. 'భారతదేశం కేవలం గ్లోబల్ ట్రెండ్‌లను అనుసరించడమే కాదు.. వాటిని సెట్ చేస్తోంది' అని రాసుకొచ్చారు. 145 కోట్ల భారతీయుల సాధికారతకు కట్టుబడి ఉన్న "జాతీయ సంస్థ"గా రిలయన్స్ అభివృద్ధి చెందుతోందన్నారు.రిలయన్స్ ఒక కొత్త తరం డీప్-టెక్ ఎంటర్‌ప్రైజ్‌లోకి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. కృత్రిమ మేధస్సు, పునరుత్పాదక శక్తి, అడ్వాన్స్ డ్ మెటీరియల్స్, డిజిటల్ ప్లాట్ ఫామ్ వంటి అత్యాధునిక ఆవిష్కరణలపై 1,000 మందికి పైగా శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు పనిచేస్తున్నారు. ఎనర్జీ, రిటైల్ నుంచి టెలికాం, ఎంటర్టైన్మెంట్ వరకు రిలయన్స్ విభిన్న వ్యాపారాల్లో ఈ టెక్నాలజీలను అనుసంధానించనున్నట్లు అంబానీ ఉద్ఘాటించారు.

### వ్యాపార పనితీరు ముఖ్యాంశాలు

రిటైల్: రూ.3.3 లక్షల కోట్ల టర్నోవర్, దేశవ్యాప్తంగా 19,340 స్టోర్లు. జియో: 5జీలో 191 మిలియన్లతో సహా 488 మిలియన్ల యూజర్లు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద డేటా నెట్‌వర్క్. మీడియా అండ్ ఎంటర్‌టైన్మెంట్: డిస్నీతో వ్యూహాత్మక భాగస్వామ్యం, రికార్డు స్థాయిలో ఐపీఎల్ వ్యూయర్‌షిప్. ఆయిల్ అండ్ గ్యాస్: అత్యధిక ఇబిటా, బలమైన దేశీయ ప్లేస్మెంట్. %ూ2జ% (ఆయిల్ టు కెమికల్స్): క్రమశిక్షణతో కూడిన వ్యయ నిర్వహణ ద్వారా స్థిరమైన పనితీరు. సుస్థిరత, సర్క్యులర్ ఎకానమీ సూత్రాలు, సమ్మిళిత వృద్ధికి రిలయన్స్ నిబద్ధతను అంబానీ పునరుద్ఘాటించారు. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా ఎదగాలన్న భారత్ ఆకాంక్షకు మద్దతుగా కంపెనీ తన ఉత్పాదక మౌలిక సదుపాయాలను భవిష్యత్తులో మెరుగుపరచుకుంటోందని ఆయన పేర్కొన్నారు.

# పుంజుకున్న స్టాక్ మార్కెట్లు



**జనంసాక్షి:**ఐటీ, ఫార్మా స్టాక్స్ నేతృత్వంలో భారత్ బెంచ్‌మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ 50 భారీ రికవరీని సాధించాయి. సెన్సెక్స్ 811.97 పాయింట్లు పుంజుకుని రోజు కనిష్ట స్థాయి (79,811.29) నుంచి 80,623.26 వద్ద (0.10 శాతం లేదా 79.27 పాయింట్లు) ముగిసింది.నిఫ్టీ కూడా 252 పాయింట్లు పుంజుకుని 24,344.15 పాయింట్ల వద్ద (21.95 పాయింట్లు లేదా 0.09 శాతం) 24,596.15 వద్ద ముగిసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత వస్తువులపై అదనంగా 25 శాతం సుంకాన్ని ప్రకటించడంతో సెన్సెక్స్, నిఫ్టీలు పతనమయ్యాయి. గత వారం భారత దిగుమతులపై సంతకం చేసిన 25 శాతం సుంకాలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. కొత్తగా ప్రకటించిన టారిఫ్ లు 21 రోజుల నోటీసు పీరియడ్ తర్వాత ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి.బీఎస్ఈలో టెక్ మహీంద్రా, ఎటర్నల్ (జొమాటో), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ టాప్ గెయినర్స్‌గా నిలవగా, అదానీ పోర్ట్స్, ట్రెంట్, హిందుస్థాన్ యూనిలీవర్ (హెచ్‌యూఎల్) నష్టపోయాయి. ఎన్ఎస్ఈలో హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ టాప్ గెయినర్స్‌గా నిలవగా, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, గ్రాసిమ్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి.విస్తృత సూచీలు కూడా కోలుకుని పాజిటివ్ గా ముగిశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 0.33 శాతం లాభపడగా, స్మాల్ క్యాప్ 0.17 శాతం లాభపడింది. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఫార్మా 0.75 శాతం, ఐటీ 0.87 శాతం, మీడియా 0.99 శాతం, ఆటో 0.25 శాతం, పీఎస్ యూ బ్యాంక్ 0.29 శాతం, మెటల్ 0.13 శాతం లాభపడ్డాయి. నిఫ్టీ రియల్టీ 0.13 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 0.19 శాతం చొప్పున నష్టపోయాయి.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.40 | ₹ 4.42 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 94,000 (22 క్యారెట్లు) | ₹ 1,02,550 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,27,000

**భారతదేశంలో పండుగ సీజన్ మొదలవుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని పలు ఎలక్ట్రిక్ వాహన తయారీదారులు.. తమ ఉత్పత్తులపై డిస్కౌంట్స్ లేదా బెనిఫిట్స్ అందించడానికి సిద్ధమయ్యారు.కియా ఈవీ6 కొనుగోలుపైన ఈ నెలలో కంపెనీ సుమారు రూ.10 లక్షల డిస్కౌంట్ అందిస్తోంది. లేటెస్ట్ డిజైన్, అప్డేటెడ్ ఫీచర్స్ కలిగిన ఈ కారు అత్యుత్తమ పనితీరును అందిస్తుంది. ఇది ఒక ఫుల్ ఛార్జితో 600 కిమీ కంటే ఎక్కువ రేంజ్ అందిస్తుంది. ప్రస్తుతం వేరియంట్‌లో మాత్రమే ఈ కారు అమ్మకానికి ఉంది.**

# వందల కోట్లు పెరిగిన ఐశ్వర్యా రాయ్ సంపద



ఐశ్వర్యారాయ్ బచ్చన్.. సినిమాలు చూసే సామాన్యులకు కూడా ఈ పేరు తెలుసు. ఎంటర్‌టైన్మెంట్ ప్రపంచంలో మంచి పేరున్న తారల్లో ఒకరు. ఏ సినిమాలోనైనా ఆమె కొన్ని క్షణాలు కనిపించినా చాలు అని అభిమానులు ఆశిస్తారు.ఆకట్టుకునే అందం, అద్భుతమైన నటనతో విశేష కీర్తిని సంపాదించడమే కాదు.. చేతినిండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లతో బిజినెస్‌లోనూ రాణిస్తూ భారీ సంపదనూ నిర్మించుకున్నారు. భారత సినీ ప్రపంచంలో టాప్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న ఐశ్వర్య రాయ్ బచ్చన్.. సంపదలోనూ అగ్ర స్థానంలో నిలిచారు. సియాసత్ నివేదిక ప్రకారం.. మే 2025 నాటికి ఐశ్వర్య రాయ్ బచ్చన్ రూ .900 కోట్ల నెట్‌వర్త్‌తో భారతదేశంలో రెండవ ధనవంతురాలైన నటి. మిస్ వరల్డ్ కిరీటాన్నిసాధించడమే కాకుండా పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న ఆమె బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం తీసుకునే తారల్లో ఒకరు. న్యూస్ 18 ప్రకారం.. ఆమె ఒక్కో సినిమాకు దాదాపు రూ.10 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటుందని సమాచారం. నటనతో పాటు హైఎండ్ ఇండియన్, ఇంటర్నేషనల్ బ్రాండ్లను ప్రమోట్ చేయడం ద్వారా రూ.6-7 కోట్లు సంపాదిస్తోంది. బిజినెస్ వెంచర్లు, విలాసవంతమైన ఆస్తులు నటన, బ్రాండ్ ఎండార్స్ మెంట్స్ తో పాటు వ్యాపార ప్రపంచంలోకి కూడా ఐష్ అడుగు పెట్టింది. స్మార్ట్ పెట్టుబడుల కారణంగా ఆమెను బాలీవుడ్ అత్యంత విజయవంతమైన వ్యాపారవేత్తలలో ఒకరిగా పరిగణిస్తున్నారు. పాసిబుల్, యాంబీ వంటి స్టార్టప్‌లలో ఆమె పెట్టుబడులు పెట్టారు.రియల్ ఎస్టేట్ విషయానికొస్తే ఆమెకు పలు విలాసవంతమైన ఆస్తులు ఉన్నాయి. ప్రస్తుతం ఆమె ముంబైలోని బాంద్రాలో రూ.50 కోట్లకు పైగా విలువ చేసే భారీ బంగ్లాలో నివసిస్తున్నారు. దుబాయ్ లోని జుమేరా గోల్ఫ్ ఎస్టేట్స్ లోని ఎత్తైన శాంక్చురీ ఫాల్స్ లో అద్భుతమైన విల్లా ఉంది.

# కరెంట్ బిల్లు పరిధి దాటితే ఐటీఆర్ ఫైల్ చేయాల్సిందే!



**జనంసాక్షి:**'నేను ఎలాంటి పన్ను చెల్లించక్కర్లేదు. కాబట్టి నేను ఎందుకు రిటర్నులు వేయాలి?' చాలా మంది ఇలానే భావిస్తుంటారు. ఆదాయపన్ను చట్టం 1961 ప్రకారం..స్థూల ఆదాయంపై ఉన్న పరిమితులు దాటితే తప్పకుండా రిటర్నులు వేయాల్సిందే. చట్టంలో కల్పించిన రాయితీలు, మినహాయింపుల ప్రకారం ఎలాంటి పన్ను చెల్లించక్కర్లేకపోయినా సరే.. రిటర్నులు సమర్పించడం ద్వారానే వాటిని క్లెయిమ్ చేసుకుని, పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. రిటర్నులు దాఖలు చేయకపోతే మినహాయింపులను క్లెయిమ్ చేసుకునే హక్కును కోల్పోతారు. సెప్టెంబర్ 15 ఐటీఆర్ దాఖలుకు చివరి తేదని గుర్తుంచుకోవాలి.ఒక వ్యక్తి వార్షిక ఆదాయం బేసిక్ ఎగ్జెంప్షన్ (ప్రాథమిక మినహాయింపు) పరిమితి దాటితే రిటర్నులు (ఐటీఆర్) తప్పనిసరిగా దాఖలు చేయాలని చట్టం నిర్దేశిస్తోంది. పాత పన్ను విధానంలో 60 ఏళ్లు దాటని వారికి రూ.2,50,000 ప్రాథమిక పన్ను మినహాయింపు పరిమితిగా ఉంది. 60-80 ఏళ్ల మధ్యవయసు వారికి రూ.3,00,000, 80 ఏళ్లు నిండిన వారికి రూ.5,00,000 పరిమితి అమల్లో ఉంది. కొత్త విధానం కింద అన్ని వయసుల వారికి ఈ పరిమితి రూ.3,00,000గా ఉంది. ఆదాయం ఈ పరిమితుల్లోనే ఉన్నా కానీ కొన్ని సందర్భాల్లో పన్ను రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది.ఉదాహరణకు కుమార్ వార్షిక ఆదాయం రూ.2.4 లక్షలు. పింఛను, బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రూపంలో ఈ మొత్తం సమకూరింది. కానీ, వడ్డీ ఆదాయంపై 10 శాతం టీడీఎస్ కింద బ్యాంక్ మినహాయించింది. ఈ కేసులో ఎలాంటి పన్ను చెల్లించక్కర్లేదు. కానీ, బ్యాంక్ నుంచి ఆదాయపన్ను శాఖకు వెళ్లిన టీడీఎస్ మొత్తాన్ని తిరిగి పొందాలంటే (రిఫండ్) రిటర్నులను నిర్ణీత గడువులోపు సమర్పించడం ద్వారానే సాధ్యపడుతుంది.ఎవరైనా ఒక ఆర్థిక సంవత్సరం పరిధిలో తమ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలో రూ.50 లక్షలకు మించి డిపాజిట్ చేస్తే తప్పకుండా ఐటీఆర్ దాఖలు చేయాలి.ఒకటి లేదా ఒకటికి మించిన కరెంట్ ఖాతాలలో కలిపి (వాణిజ్య, కోపరేటివ్ బ్యాంకుల) రూ.కోటి, అంతకు మించి డిపాజిట్ చేస్తే రిటర్నులు సమర్పించాలి. వ్యక్తులకే గానీ వ్యాపార సంస్థలకు ఈ నిబంధన వర్తించదు.ఏడాదిలో అమ్మకాల ఆదాయం రూ.60 లక్షలు మించితే వ్యాపార సంస్థలు రిటర్నులు వేయాలి.ఒక విద్యుత్ బిల్లు రూ.లక్ష మించినా లేదా ఒక ఆర్థిక సంవత్సరం మొత్తం మీద విద్యుత్ బిల్లు రూ.లక్షకు మించిన సందర్భంలోనూ పన్ను రిటర్నులు సమర్పించాల్సి ఉంటుంది.వివిధ రూపాల్లో టీడీఎస్ ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.25,000, అంతకు మించి ఉంటే అప్పుడు కూడా రిటర్నులు వేయాల్సిందే. 60 ఏళ్లు నిండిన వారికి ఈ పరిమితి రూ.50,000గా ఉంది.విదేశీ ఆస్తుల సమాచారాన్ని ఐటీఆర్‌లోని షెడ్యూల్ ఎఫ్ఏ కింద తప్పకుండా వెల్లడించాలి. విదేశీ ఖాతాకు సంతకం చేసే అధికారం కలిగి ఉన్న వారు సైతం రిటర్నులు వేయాల్సిందే. భార్యా, భర్తలు సంయుక్తంగా విదేశాల్లో ఆస్తికి యజమానులుగా ఉంటే అప్పుడు ఇద్దరూ విడిగా రిటర్నులు దాఖలు చేసి, ఆస్తి వివరాలు వెల్లడించాలి. విదేశీ కంపెనీల షేర్లను కలిగి వారు సైతం రిటర్నులు ద్వారా ఆ వివరాలు వెల్లడించాలి. దేశీయ అన్‌లిస్టెడ్ కంపెనీల్లో వాటాలు (షేర్లు) కలిగిన వారు కూడా రిటర్నులు దాఖలు చేసి వెల్లడించాలి.ఒక ఆర్థిక సంవత్సరంలో విదేశీ పర్యటనలపై (తనకోసం, ఇతరుల కోసం) చేసిన ఖర్చు రూ.2 లక్షలకు మించినట్టయితే పన్ను రిటర్నులు తప్పకుండా దాఖలు చేయాలి.మూలధన నష్టాలను క్యారీ ఫార్వార్డ్ (తదుపరి ఆర్థిక సంవత్సరాలకు బదిలీ) చేసుకోవాలని అనుకుంటే సెక్షన్ 139(3) కింద గడువులోపు రిటర్నులు వేయడం తప్పనిసరి. సెక్షన్ 54, 54బి, 54ఈసీ లేదా 54 ఎఫ్ కింద మూలధన నష్టాలపై మినహాయింపులు క్లెయిమ్ చేసుకోవడం రిటర్నుల దాఖలుతోనే సాధ్యపడుతుంది.సెక్షన్ 10(1) కింద వ్యవసాయ ఆదాయంపై పన్ను లేదు. వ్యవసాయంపై ఆదాయానికి అదనంగా.. వ్యవసాయేతర కార్యకలాపాల ద్వారా ఆదాయం ప్రాథమిక మినహాయింపు పరిమితికి మించి ఉంటే అప్పుడు రిటర్నులు సమర్పించాల్సిందే.



# గాజా బాధితులకు ఇండోనేషియా ప్రత్యేక వైద్య సదుపాయం

**జకార్తా:**ఇజ్రాయెల్ సాగిస్తున్న నిరంతర దాడులకు గాజాలో లెక్కలేనంతమంది క్షతగాత్రులుగామారారు. ఈ నేపథ్యంలో గాజాలోని బాధితులను ఆదుకునేందుకు ఇండోనేషియా ముందుకొచ్చింది.తమ దేశానికి చెందిన జనావాసాలు లేని గలాంగ్ ద్వీపంలో గాజా బాధితుల కోసం వైద్య సౌకర్యాలను ఏర్పాటుచేసింది. ఇక్కడ గాజాలో గాయపడిన రెండు వేల మందికి చికిత్స అందించనున్నారు. వారు కోలుకున్న తర్వాత వారిని ఇంటికి తరలించనున్నారని ఇండోనేషియా ప్రతినిధి తెలిపారు.2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ దాడుల అనంతరం ఇండోనేషియా.. గాజాకు మానవతా సహాయం పంపింది. ఇప్పుడు యుద్ధంలో బాధితలైన, గాయపడిన సుమారు రెండు వేల ఇండోనేషియా వైద్య సహాయం అందించనుంది. గాయపడిన గాజా ప్రజలకు చికిత్స అందించేందుకు, వారి కుటుంబసభ్యులకు తాత్కాలికంగా ఆశ్రయం కల్పించేందుకు ఇండోనేషియా సుమత్రా ద్వీపంతోపాటు గలాంగ్ ద్వీపంలో వైద్య సదుపపాయాలను ఏర్పాటు చేస్తోంది. గాయపడిన పాలస్తీనియన్లకు ఆశ్రయం కల్పించేందుకు అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో చేసిన ప్రతిపాదనకు ఇండోనేషియా మతాధికారులు తొలుత వ్యతిరేకించినా తరువాత మద్దతు పలికారు.

# అమెరికా,పాక్ దోస్తీ..

## మరోమారు అమెరికా పర్యటనకు పాక్ ఆర్మీ చీఫ్?



న్యూఢిల్లీ: పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ మరోమారు అమెరికాలో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని పాకిస్తాన్ మీడియా వెల్లడించింది.అసిమ్ మునీర్ రెండు నెలల్లో రెండవసారి అమెరికాను సందర్శిస్తున్నారు. ఇస్లామాబాద్- వాషింగ్టన్ మధ్య సంబంధాలు మరింతగా పెరుగుతున్నాయనడానికి ఈ పర్యటన సూచికగా నిలిచింది.సుంకాల విషయంలో అమెరికా-భారత్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ పాక్ ఆర్మీ చీఫ్ అమెరికాను సందర్శించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పాకిస్తాన్‌తో ట్రంప్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నారనే వార్తలు వినిపిస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. కాగా రష్యన్ ముడి చమురును దిగుమతి చేసుకోవడం కొనసాగిస్తున్నందుకు శిక్షగా ట్రంప్ భారత్ ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. రష్యా చమురును కొనుగోలు చేసే ఇతర దేశాలపై కూడా ఇలాంటి చర్యలే ఉంటాయని హెచ్చరించారు.కాగా పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ మునీర్ గత జూన్‌లో వాషింగ్టన్‌ను సందర్శించారు. ట్రంప్ ఆ సమయంలో అతనికి వైట్ హౌస్‌లో ఆతిథ్యం ఇచ్చారు. అప్పట్లో పాకిస్తాన్ వార్తాపత్రిక డాన్.. మునీర్ మరోమారు ఈ ఏడాది చివర్లో అమెరికాను సందర్శిస్తారని పేర్కొంది. కాగా జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది మరణించిన అనంతరం భారతదేశం తన ప్రతిదాడిని 'ఆపరేషన్ సిందూర్' రూపంలో చూపింది.ఈ నేపథ్యంలో నాటి నుంచి భారత్- అమెరికా మధ్య సంబంధాల్లో అస్థిరత నెలకొంది.. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు తాను మధ్యవర్తిత్వం వహించానని ట్రంప్ పదేపదే పేర్కొన్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ వాదనను తిరస్కరించింది. ఆపరేషన్ సిందూర్‌ను ఆపివేయాలని ప్రపంచంలో ఏ దేశాధి నేతలూ తమను అడగలేదని ప్రధాని మోదీ పార్లమెంటులో పేర్కొన్నారు.

# ఫ్రాన్స్‌లో రగిలిన కార్చిచ్చు.. ఒకరి మృతి



పారిస్: దక్షిణ ఫ్రాన్స్‌లో కార్చిచ్చు వేగంగా వ్యాప్తి చెందుతోంది. స్పెయిన్ సరిహద్దులో అడవిలో నిప్పంటుకుంది. ఈ ఘటనలో ఒకరు మృతిచెందారు. మరో తొమ్మిది మంది గాయపడ్డారు.ఒకరు గల్లంతయ్యారు. ఔదీ ప్రాంతంలోని రిబాటీలో మంగళవారం మధ్యాహ్నం మొదలైన మంటలు బుధవారం మరికొన్ని ప్రాంతాలకు వ్యాపించాయి. మంటలు ఆర్పేందుకు 1,500 మంది అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగారు.రాజధాని పారిస్ విస్తీర్ణంతో సమానమైన ప్రాంతంలో కార్చిచ్చు రగిలినట్లు అధికారులు వెల్లడించారు. కేవలం 12 గంటల వ్యవధిలో 11,000 హెక్టార్ల భూభాగాన్ని మంటలు చుట్టుముట్టాయని తెలిపారు. ఇటీవలి కాలంలో ఇదే అతిపెద్ద కార్చిచ్చు అని స్పష్టంచేశారు. దక్షిణ యూరప్‌లో వేసవి కాలంలో కార్చిచ్చులు రగలడం గత కొన్నేళ్లుగా పరిపాటిగా మారిపోయింది.



# ప్రత్యామ్నాయాలపై భారతీయ తయారీదారుల కన్ను

**జనంసాక్షి:**ప్రపంచవ్యాప్తంగా రేర్ ఎర్త్ అయస్కాంతాల కొరత వాహన తయారీదారులకు సవాలుగా మారుతోంది. ముఖ్యంగా ఇది ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) రంగంలోని వారికి తీవ్ర సంకటంగా మారింది.దీనికి తక్షణ పరిష్కారం కనిపించకపోవడంతో ఇండియన్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ (ఓఈఎం) ఎలక్ట్రిక్ మోటార్లలో అంతర్భాగమైన రేర్ ఎర్త్ అయస్కాంతాలను భర్తీ చేయడానికి ప్రత్యామ్నాయ పదార్థాలు, సాంకేతికతలను అన్వేషిస్తున్నాయి.ఎలక్ట్రిక్ వాహనాలకు శక్తినిచ్చే అధిక పనితీరు మోటార్లకు రేర్-ఎర్త్ అయస్కాంతాలు అవసరం. ఇవి వాహనం సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ పదార్థాలకు సంబంధించి భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది. ముఖ్యంగా భారీగా దిగుమతి చేసుకునే రేర్-ఎర్త్ రకాలపై ప్రపంచ సరఫరాలో 80% పైగా నియంత్రించేది చైనానే. ఈ దేశం అక్కడి అవసరాలకు భారీగా వినియోగిస్తుంది. ఈ సరఫరా గొలుసు అంతరాయం ఆటోమోటివ్ పరిశ్రమ అంతటా ఆందోళనలు కలిగిస్తోంది. దాంతో భారతీయ ఓఈఎంలు ఒత్తిడికి గురవుతున్నాయి.

# ఇండియాకు వెళ్లిపో..

## ఐర్లాండ్‌లో అమానుష ఘటన



**జనంసాక్షి:**విదేశాల్లో భారతీయులపై దాడులు పెరిగిపోతున్న పరిస్థితులు చూస్తున్నదే. తాజాగా ఐర్లాండ్‌లో దారుణం చోటు చేసుకుంది. ఓ ఆరేళ్ల చిన్నారిపై తోటి పిల్లలు జాత్యాంహకారం ప్రదర్శించారు.ఆమెపై ఇష్టానుసారం దాడి చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడి భారతీయుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.ఐర్లాండ్ వాటర్‌ఫోర్డ్ నగరంలో ఆగస్టు 4వ తేదీన దారుణం జరిగింది. భారత సంతతికి చెందిన ఆరేళ్ల బాలికపై జాత్యంహకార దాడి జరిగింది. భారత్‌కు తిరిగి వెళ్లిపో అంటూ తోటి పిల్లల్లో కొందరు ఆమెపై ఈ దాడికి తెగబడడం గమనార్హం. ఈ క్రమంలో ఆమె ప్రైవేట్ భాగాలను గాయపరిచినట్లు తల్లి మీడియాకు వివరించారు.సోమవారం సాయంత్రం కిల్‌బర్రీ ప్రాంతంలోని తన నివాసం బయట నియా నవీన్(6) తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటోంది. ఆ సమయంలో 12-14 ఏళ్ల వయసున్న పిల్లలు కొందరు బాలిక వద్దకు వచ్చారు. అప్పటిదాకా అక్కడే ఉన్న బాలిక తల్లి.. మరో బిడ్డకు పాలిచ్చేందుకు లోపలికి వెళ్లింది. ఇదే అదనుగా భావించిన ఆ బ్యాచ్ సదరు బాలికపై దాడికి తెగబడింది. ఆమె ముఖంపై పిడిగుద్దులు కురిపిస్తూ.. సైకిల్‌తో ప్రైవేట్ భాగాలను గాయపరిచింది.బాలిక కేకలు విని బయటకు పరిగెత్తుకొచ్చింది ఆ తల్లి. ఆ సమయంలో వాళ్లంతా పారిపోగా.. నడవలేని స్థితిలో బాలిక భయంతో వణికిపోతూ కనిపించింది. డర్టీ ఇండియన్.. గో బ్యాక్ టూ ఇండియా అంటూ వాళ్లు అసభ్య పదజాలం ప్రయోగిస్తూ ఆ బాలికను వారించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.తాను ఎనిమిదేళ్లుగా ఇక్కడ నర్సుగా పని చేస్తున్నానని, ఈ మధ్యే ఐర్లాండ్ పౌరసత్వం దక్కిందని బాలిక తల్లి అనుపా అచ్యుతన్ 'ఐరిష్ మిర్రర్' ఇంటర్వ్యూలో తెలిపారు. "మేం అధికారికంగానే ఇక్కడ వచ్చి ఉంటున్నాం.. మంచి వృత్తుల్లో స్థిరపడ్డాం. కానీ, ఇక్కడ భారతీయులెవరికీ భద్రత లేకుండా పోయింది. చివరికి ఇంట్లోనూ భయంతోనే గడపాల్సి వస్తోంది. నా బిడ్డను నేను దాడి నుంచి రక్షించుకోలేకపోయా. ఆమె ఇక నుంచి మునుపటిలా సరదాగా ఆడుకోలేదని నేను భావిస్తున్నా" అని జరిగిన ఘటన గురించి ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బాలిక తల్లి తెలిపింది. ఈ ఘటనపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే పిల్లలపై కఠిన చర్యలు తీసుకోకుండా.. విషబీజాలను వాళ్ల మనసుల్లోంచి తొలగించేలా కౌన్సెలింగ్ ఇప్పించాలని ఆమె కోరుకుంటోంది.ఐర్లాండ్‌లో భారతీయులపై జాత్యాంహకార దాడులు పెరిగిపోయాయి. గత జులై నుంచి ఇప్పటిదాకా ఐదు ఘటనలు చోటు చేసుకున్నాయి. కిందటి నెలలోనూ ఓ భారతీయుడిపై జాత్యహంకార దాడి జరిగింది. రాజధాని నగరం డబ్లిన్‌లోని టల్లాట్‌లో 40 ఏళ్ల వ్యక్తిని దుండగులు దుస్తులు విప్పించి హింసించారు. తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనను భారత రాయబారి ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్థానిక కౌన్సిలర్ బాధితుడిని పరామర్శించి, బాసటగా నిలిచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుడు రెండు నెలల క్రితమే ఆ దేశానికి వెళ్లినట్లు తెలుస్తోంది. భారతీయులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఐర్లాండ్‌లోని భారతీయ రాయబార కార్యాలయం అలర్ట్ అయ్యి.. హెల్ప్‌లైన్ నంబర్లు విడుదల చేసింది.

# మోదీ విదేశాంగ విధానాల వైఫల్యం వల్లే సుంకాల మోత

దుయ్యబట్టారు. " ఈ వైఫల్యానికి కూడా 70 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ కారణమని నిందించే అవకాశం వారికి లేకుండా పోయింది" అని ఎద్దేవా చేశారు.1971 యుద్ధంలో పాక్‌కు మద్దతుగా అమెరికా తన సెవెంత్ ఫ్లీట్‌ను బంగాళాఖాతంలోకి పంపిన విషయం తెలిసిందే. నాడు సోవియట్ మద్దతు భారత్‌కు ఉండటంతో.. అమెరికా ఎత్తులు పారలేదు. అలాగే అణుపరీక్షల తర్వాత మన దేశంపై అమెరికా ఆంక్షలు విధించింది. దానిని తాజాగా ఖర్గే ప్రస్తావించారు. అప్పుడు భారత ప్రభుత్వం ఆత్మగౌరవంతో యూఎస్‌తో సంబంధాలను నెరిపిందన్నారు. కానీ ఇప్పుడు దౌత్యవిధానం దారుణంగా పతనమైందని ధ్వజమెత్తారు. ఇక, 50 శాతం సుంకాలు అమల్లోకి వస్తే.. భారత ఆర్థిక వ్యవస్థపై రూ.3.75 లక్షల కోట్ల భారం పడుతుందని అంచనా వేశారు. దీనివల్ల చిన్న పరిశ్రమలు, వ్యవసాయం, ఫార్మా, వస్త్ర పరిశ్రమలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తంచేశారు.భారత్ దిగుమతులపై ఇప్పటికే 25% సుంకాలను విధించిన ట్రంప్ దానిని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రధాని మోదీ పరోక్షంగా స్పందించారు. "రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు.

# విమానాశ్రయంలో చేతివాటం

## అమెరికన్ డెంటిస్ట్, ఇంజనీర్ భార్యకు జైలు

**జనంసాక్షి:**సింగపూర్‌లోని విమానాశ్రయంలో లగ్జరీ వస్తువులను దొంగిలిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా ఒక అమెరికన్ జంట పట్టుబడింది. పైగా వీరిద్దరూ మామూలు సిటిజన్స్‌కాదు, ఇద్దరూ గౌరవప్రదమైన వృత్తిలో ఉన్నవారు.కానీ కక్కుర్తి పడ్డారు అదీ కఠినమైన చట్టాలు, జీరో టోలరెన్స్ నియమాలకు పెట్టింది పూరైన సింగపూర్ విమానాశ్రయంలో. చివరకు పోలీసులక చిక్కి కటాకటాల ఊచలు లెక్కబెట్టాల్సి వచ్చింది. పూర్తి వివరాలు తెలియాలంటే ఈ కథనం చదవాల్సిందే.కపాడియా హుస్సేన్ జోహెర్ (35), కపాడియా అమతుల్లా (30) ఇద్దరూ భార్యాభర్తలు. జోహెర్ దంతవైద్యుడిగా పనిచేస్తుండగా, అమతుల్లా ఇంజీనీర్‌గా ఉన్నారు. ఈ జంట సింగపూర్ విమానాశ్రయంలో విలాసవంతమైన వస్తువులను దొంగిలిస్తూ దొరికిపోయారు. అమెరికా జాతీయులైన ఈ జంట జూన్ 23న చాంగి విమానాశ్రయంలోని చాంగి విమానాశ్రయం టెర్మినల్ 1లోకి ప్రవేశించిన తర్వాత సాయంత్రం 5 గంటల ప్రాంతంలో చోరీకి పాల్పడ్డారు. భారతదేశానికి కనెక్టింగ్ ఫ్లైట్ ఎక్కడానికి ముందు విమానాశ్రయంలో లూయిస్ విట్టన్ అండ్ డియోర్ నుండి 750 డాలర్లు (సుమారు రూ.65,790) ఎక్కువ విలువైన వస్తువులను దొంగిలించారని పోలీసుఅధికారులు తెలిపారు. విమానాశ్రయం లోపల ఉన్న సీసీటీవీ ఆధారంగా ఇద్దరిని విచారించి దొంగతనం చేసిన అధికారులు జైలు శిక్ష ఖరారు చేశారు. జొహెర్‌కు 18 రోజుల జైలు , అతని భార్యఅమతుల్లాకు వారం రోజుల జైలు శిక్ష విధించారు.600 డాలర్ల విలువైన క్రెడిట్ కార్డ్ హోల్డర్‌ను, ది షిల్లా బ్రాండ్ కాస్మెటిక్స్ పెర్ఫ్యూమ్స్ షాపులో డియోర్ సావేజ్ పెర్ఫ్యూమ్ బాటిల్‌ను జేబులో వేసుకున్నాడు. డబ్బు చెల్లించకుండా దుకాణం నుండి వెళ్లిపోయాడు. తన చోరీని ఎవరు చూడకుండా ఉండేందుకు భార్యను కాపాలాగా ఉంచాడు. తమ పని కానిచ్చి, ఏమీ తెలియనట్టు ముంబై విమానం ఎక్కి కామ్‌గా కూర్చుకున్నారు. కానీ పోలీసులకు చిక్కక తప్పలేదు. విమానం టేకాఫ్‌కు ముందే పోలీసులు వారిని అరెస్ట్ చేయడం విశేషం.

## రాయితీ యూరియా పక్కదారి పట్టొద్దు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** రాయితీ యూరియా పక్కదారి పట్టకుండా జిల్లా కేంద్రంలోని పలు పరిశ్రమలలో జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవిందు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల కొన్ని సొసైటీ ల నుంచి పరిశ్రమల నిర్వహకులు అడ్డదారిలో రాయితీ యూరియాను సేకరించి వినియోగిస్తున్న విషయం వెలుగు చూసింది. రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అదేశాల మేరకు యూరియా వినియోగించే పరిశ్రమలలో గురువారం జిల్లా వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అదేశాల మేరకు యూరియా వినియోగించే పరిశ్రమలలో గురువారం జిల్లా వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాయితీ యూరియాను వాడే అనుమానాస్పద పరిశ్రమను సందర్శించి తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాయితీ యూరియాను వ్యవసాయ అవసరాల మేరకు వాడాలి, వ్యవసాయేతర పరిశ్రమలలో వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి ఏఈఓ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# డొంకేశ్వర్ ఎంఈవోపై కలెక్టర్ గరంగరం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 07 (జనం సాక్షి):** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి డొంకేశ్వర్ మండల విద్యా శాఖ అధికారి రామకృష్ణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలు, సహకార సంఘం ఎరువుల గోడౌన్, ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించారు. పీహెచ్‌సీలో ఓపీ రిజిస్టర్, సిబ్బంది హాజరును పరిశీలించి, ఆరు హెల్త్ సబ్ సెంటర్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. బ్లడ్ శాంపిల్స్ డీ-హబ్‌కు పంపే తీరు, వ్యాక్సినేషన్, టీబీ ముక్త్ భారత్, ఏఎన్‌సీ చెకప్‌లు, ఆరోగ్య శిబిరాల నిర్వహణపై ఆరా తీశారు. సుశిక్షిత స్టాఫ్ నర్సులు ఉన్నప్పటికీ స్థానికంగా కాన్పులు జరగకపోవడంపై ప్రశ్నించి, నెలకు కనీసం రెండు కాన్పులు నిర్వహించాలని, గర్భిణీలకు స్థానికంగా డెలివరీ సౌకర్యం అందుబాటులో ఉందని అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శుభాంకర్‌కు సూచించారు. నార్మల్ డెలివరీలతో పాటు అన్ని వైద్య సేవలు అందితేనే ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరుగుతుందని, పీహెచ్‌సీ పనితీరు సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, సాబేర బేగంలకు ఆదేశించారు. విద్యార్థుల హాజరు ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదు కాకపోవడంపై ఎంఈవో రామకృష్ణను ఫోన్‌లో ప్రశ్నించి, ఎఫ్ఆర్ఎస్ అమలును పర్యవేక్షించనందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంకేతిక ఇబ్బందులుంటే పరిష్కరించుకోవాలని, ముఖ హాజరు విధానం నూటికి



నూరు శాతం అమలు కావాలని ఆదేశించారు. మన ఊరు – మన బడి కింద నిర్మించిన తరగతి గదుల గోడలపై పెయింటింగ్స్ వేయాలని, అవసరమైన సదుపాయాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. క్రీడా పరికరాల గురించి ఆరా తీశారు. సహకార సంఘం ఎరువుల నిల్వలను పరిశీలించి, ఎంపీడీఓ కార్యాలయంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. చిన్నయానాం శివారులోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఏరియాను సందర్శించి, పర్యాటకుల భద్రత కోసం జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ డీఈ రవికి సూచించారు. గోదావరి ప్రవాహం, నీటిమట్టం వివరాలు తెలుసుకుని, భారీ వర్షాల సమయంలో తీర ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా, పరీవాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. బ్యాక్ వాటర్ ఏరియాను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసే ప్రతిపాదనలపై చర్చించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జనం సాక్షి) :** గురువారం కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం లోని మౌలిక వసతులను మరియు రోగులకు అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు..ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనానికి విద్యుత్ సరఫరా గురించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే నీటి వసతి కల్పన గురించి కల్పించుట గురించి కావలసిన ఏర్పాట్లు చేయాలని గ్రామ కార్యదర్శిని మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించినారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.రాత్రి వేళల్లో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవన సముదాయ ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు వారిని ఆదేశించారు.ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం కు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్ లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు. కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్, జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభు దయా కిరణ్ మరియు మండల వైద్యాధికారి డాక్టర్ జోహార్ ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలలో పారమిత విద్యార్థి ప్రతిభ

**కరీంనగర్, ఆగస్టు 07 (జనంసాక్షి) :** ఈ నెల 5 నుండి 7 వ తేదీ వరకు తెలంగాణ జూడో అసోసియే షన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా లో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి జూడో కాడేట్ (జూనియర్స్) ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి టి.రణవీర్ రాజ్ అండర్ -90కి.ల



విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రణవీర్ రాజ్ ను పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు , పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు, గోపికృష్ణ, సమన్వయకర్త రబీంద్రపాత్రో, వ్యాయామ ఉపాధ్యాయుడు గోలి సుధాకర్‌లు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్న పులి శ్రీనివాస్ రావు

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నమ్మిన బంటుగా గుర్తింపు
- రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్

**ఎడపల్లి, ఆగస్టు 7 ( జనంసాక్షి ) :** బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నమ్మిన బంటుగా పేరు సంపాదించడంతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంకు చొరవ చూపే మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ స్పష్టం చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశీర్వాదంతో ఎడపల్లి మండలానికి కోట్లాది నిధులను మంజూరు చేయించుకొని



పనులు చేయడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వారి వెన్నంటే ఉంటూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పులి శ్రీనివాసరావు ముున్ముందు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తిగా ముద్ర వేసుకున్న పులి ఆ సమస్య పరిష్కారం అయ్యేవరకు చూపే చొరవ ప్రత్యేకమైనదన్నారు. ఎడపల్లి మండల అభివృద్ధి కోసం మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ఆయురారోగ్యాలతో ఉండాలని తాహెర్ బిన్ హందాన్ కోరారు. పులి శ్రీనివాసరావు జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ యువ నాయకులు, అభిమానులు రక్తదాన శిబిరం, హెల్త్ క్యాంపు, బాపూనగర్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ, కృష్ణ, సాయ రెడ్డి, కదం ప్రకాష్ రావ్, వినాయక్ రాజు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం విలేకరులు మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మడిగలలో మాదిగల వాటా అడిగినందుకు కుల బహిష్కరణ

### సుబ్బిర్యాల్ విడిసి సభ్యులపై చర్యలు తీసుకోవాలని ఏసిపి కార్యాలయం ఎదుట ధర్నా

**ఆర్మూర్,ఆగస్టు7 (జనంసాక్షి) :** ఆర్మూర్ మండలం సుబ్బిర్యాల్ గ్రామంలోని మడి గలలో మాదిగల వాటా అడిగినందుకు కుల బహిష్కరణ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ఏసిపి కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి మైలారం బాలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పేరుతో విడిసి 51 మాదిగ కుటుంబాలను కుల బహిష్కరణ చేయడం జిల్లాలోనే అవమానకర ఘటన అన్నారు. ఈ ఘటనపై 45 రోజుల క్రితమే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం పోలీసుల నిర్లక్ష్య వైఖరి సుస్పష్టంగా కనిపిస్తుందన్నారు.

కులవృత్తినైనా డప్పులను గ్రామంలో బందు చేయడం,టెంట్, డ్రింకింగ్ వాటర్ సరఫరా చేయడం లేదన్నారు, మాదిగ కులంలో ఎవరైనా చనిపోతే తలారి వారిని రానివ్వడం లేదని చెప్పారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నిర్లక్ష్యం వ్యవహరిస్తే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మాదిగ లంతా చావు డప్పు కొట్టిస్తామని హెచ్చరించారు. మాదిగ సంఘంను కుల బహిష్కరణకు గురిచేసిన వీడీసీ సర్వజన సంఘ సభ్యులపై ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైలారం రాము,సీనియర్ నాయకులు రాజు ఇందరపు,సట్లపల్లి గణేష్,సట్లపల్లి మాల్కన్నమంద సంజయ్,సాగంటి వినోద్,సుధాకర్, గాంధీ,గంగాధర్,నాగయ్య,రాములు,రాజేశ్వర్ సురేఖ, సవిత, నర్సుబాయి, సుస్మిత, గంగుబాయి, మాదిగ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## యూరియా అందుబాటులో ఉంది

- రైతులు ఆందోళన చెందొద్దు
- రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** జిల్లా వ్యవసాయానికి సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఏ ఒక్క రైతు ఆందోళన కు గురి కావాల్సిన అవసరం లేదని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయానికి సంబంధించిన విషయాలపై మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులు, వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫార్మర్ అండ్ అగ్రికల్చర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు గడుగు గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతాంగానికి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా వ్యవసాయ మార్కెట్ సభ్యులు రాష్ట్ర రైతు కమిషన్ దృష్టికి తేవాలన్నారు. వ్యవసాయ మార్కెట్ పాలకమండలి పనితీరును అదేవిధం గా హార్టికల్చర్ డిపార్ట్మెంట్ కల్చరల్ జెడి అధికారులతో వ్యవసాయానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రైతన్నకి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సేవలను ఆరా తీశారు. రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మార్కెటింగ్ పాలక మండలి సభ్యులు వైస్ చైర్మన్ రాంచంధర్, డైరెక్టర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాడైపోతున్న ప్యాడి క్లీనర్లు పట్టించుకునేది ఎవరు?



**గంభీరావుపేట ఆగస్టు 7 (జనంసాక్షి) :** రైతులు పండించిన వరి ధాన్యంలో తాలు తొలగించడం కోసం ఐకేపీ సెంటర్లకు కేటాయించిన ధాన్యం శు భ్రపరిచే యంత్రాలు (ప్యాడీ క్లీనర్) ఐకెపి అధికారుల నిర్లక్ష్యంతో పనికి రాకుండా పోతున్నాయి. వివరాల్లోకి వెళితే గంభీరావుపేట మండలం పరిధిలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోను గోలు కేంద్రంలో గత రబీ సీజన్లో రైతుల సౌకర్యార్థం ప్యాడి క్లీనర్ ను కేటా యించారు. రబీ సీజన్ ముగిసి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న ధాన్యం శుభ్రపరిచే యంత్రాలను మండల కేంద్రంలోని శ్రీరామ కాలేజీలో పడి వేశారు, ఐకేపీ సెంటర్ నిర్వహించిన ప్రాంతంలోనే, నిర్లక్ష్యంగా వదిలివేయడంతో వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ పనికి రాకుండా పోయింది. దీనితో పలువురు రైతులు, మరియు బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ మాట్లాడుతూ,ఐకెపి అధికారుల పై సెంటర్ నిర్వాహకుల పనితీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయల ప్రభుత్వ సొమ్ముతో కొనుగోలు చేసిన ప్యాడి క్లీనర్ లను సీజన్ పూర్తి కాగానే భద్రపరచాల్సిన ఐకెపి అధికారుల వాటి నిర్వహణను గాలికి వదిలేయడంతో ఎక్కడివి అక్కడే తుప్పుపట్టే పరిస్థితి వచ్చిందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సెంటర్ సభ్యులు నిర్లక్ష్యం వీడాలని గ్రామ రైతులు, బిజెపి మండల అధ్యక్షుడు కోరుతున్నారు.

# గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల నిర్లక్ష్యం తగదు





- పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- జిల్లాలో డెంగ్యూ మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకొండి
- ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి
- సీజనల్ వ్యాధుల నియంత్రణ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 07 (జనంసాక్షి):** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై ఎం.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు, ఏ.ఎన్.ఎం.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని, ఫీవర్ కేసులకు తప్పనిసరిగా డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చుట్టుపక్కల ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పిచ్చి మొక్కల తొలగింపు, నీటి నిల్వ నివారణ, నీరు నిలిచే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు చేపట్టాలని, హై రిస్క్ ఏరియాలను గుర్తించి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆశా, ఏ.ఎన్.ఎం.లు ఇంటింటి సర్వేల ద్వారా నీటి నిల్వ వల్ల కలిగే నష్టాలు, దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లలో వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని, ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది రెగ్యులర్‌గా ఫాలో అప్ చేయాలని సూచించారు. డెంగ్యూ కేసులను తక్కువ చేసి చూపించాల్సిన అవసరం లేదని, ఎన్ని కేసులను గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తే అంత బాగా పనిచేసినట్లు పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. డెంగ్యూ నిర్ధారణ అయిన కేసులకు నిర్దేశిత ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందించడంతో పాటు, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు జరిగేలా చూడాలని, రక్త కణాల పరిశీలన చేయాలని ఆదేశించారు. చిన్న నిర్లక్ష్యం వల్ల కుటుంబం సభ్యులను కోల్పోయే ప్రమాదం ఉందని, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని హెచ్చరించారు.

సిరిసిల్ల, వేములవాడ ఆసుపత్రులకు రోగులు అధికంగా వస్తుంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు సరిగా లేదని అర్థమవుతుందని, అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లను 20% బఫర్ స్టాక్‌తో అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రజిత, సిరిసిల్ల, వేములవాడ ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లు, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్దీన్, ఎం.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు, ఏ.ఎన్.ఎం.లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గదు







- నేత కార్మికుల సంక్షేమానికి కృషి... చేనేత కార్మికులకు హెల్త్ క్యాంపులు
- కార్మికులందరికీ హెల్త్ కార్డులు... బీమా
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 07 (జనంసాక్షి) :** చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గేది కాదని, నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నేత కార్మికులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని చేనేత కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేయిస్తామని అన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య కార్డు అందించి సంవత్సరంలో నాలుగు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్య సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభించే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి మాత్రలు తీసుకోవాలని అన్నారు. నేత కార్మికులు కోరిన రుణాలు, గురుకులాల్లో వారి పిల్లలకు సీట్లు కేటాయింపు వంటి అంశాలను ప్రభుత్వానికి విన్నవిస్తామని అన్నారు. నేత కార్మికుల్లో అర్హులు ఉంటే కచ్చితంగా ఇందిరమ్మ మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా నుండి చేనేత పురస్కారాలు అందుకున్న పలువురు నేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. చేనేత కార్మిక సంఘాలకు రుణాల మంజూరు చెక్కులు అందజేశారు. కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి నేత వస్త్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన సాంప్రదాయ చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విద్యాసాగర్, పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు వాసాల రమేష్, వివిధ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పద్మశాలి సంఘం నాయకులు, నేత కార్మికులు పాల్గొన్నారు.

# వితరణ చేసిన రాజన్న కోడెలు పక్కదారికేనా?

- అధికారులకు గ్రామస్తుడి ఫిర్యాదు
- కోడెలు విక్రయించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఏదో ఒక వార్త వస్తూ విమర్శలకు దారి తీస్తుంది.రాజన్నకు కోడె మొక్కులు ఎంతో ప్రీతి పాత్రమై నది కావడంతో భక్తులు మొక్కుబడి కింద నిజ కోడెలను అందజేస్తున్నారు. భక్తులు భక్తితో అప్పజెప్పిన కోడెల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. భక్తులు అప్పజెప్పిన కోడెలను ఆలయ అధికారులు గోశాలలో సంరక్షిస్తారు. గోశాలలో కోడెల సంఖ్య పెరిగిన క్రమంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు గోశాల్లో ఉన్న కోడెలను రైతులకు అందజేస్తున్నారు. రైతులు తీసుకెళ్లిన కోడెలను తమ వ్యవసాయ భూమి సాగు నిమిత్తం సంరక్షించుకోవాలని అధికారులు ఆదేశాలు జారీచేసిన ఆదేశాలన్నీ అమలులో విశాలమవుతున్నాయి.గోశాల నుండి రైతులు కోడెలు తీసుకెళ్లా పిదప వాటిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో,కోడెలు రైతుల వద్ద ఉంటున్నాయా, లేదా అక్కడి నుండి ఇతర చోట్లకు వెళ్తున్నాయనే ఆరోపణలు



వ్యక్తమవుతున్నాయి.

### కోడెల విక్రయంపై కలెక్టర్ కు, ఈవోకు ఫిర్యాదు చేసిన గ్రామస్తుడు

రాజన్న గోశాల నుండి రైతుల సాగుకుంటామని తీసుకెళుతుంటారు.కొందరు కోడెలను సాదుకుంటామని నమ్మబలికి తీరా వాటిని కసాయి వాడికి విక్రయించిన భాగోతంపై పలువురు జిల్లా కలెక్టర్ కు,రాజన్న ఆలయ ఈఓకు ఫిర్యాదు చేశారు. బోయినపల్లి మండలం గుండన్నపల్లె గ్రామానికి చెందిన ఒక రైతు గోశాల నుండి రెండు కోడెలను సాదుకుంటానని తీసుకెల్లాడు. కొంత కాలం కోడెలతో వ్యవసాయం పనులు చేసుకున్న రైతు ఇటీవల కాలంలో వాటిని ఇతరులకు విక్రయించాడు.ఈ విషయం గ్రామంలోని పలువురికి తెలియడంతో ఆ రైతుపై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు. దీనిపై కలెక్టర్ ఎంక్వయిరీకి సిఫారసు చేయగా, ఎంక్వయిరీకి వెళ్ళిన అధికారి నామమాత్రంగానే ఎంక్వయిరీ చేసి వెళ్లినట్లు గ్రామస్తుడు ఆరోపిస్తున్నాడు. మరోమారు రాజన్నఆలయ ఈవోకు ఫిర్యాదు చేశాడు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, రాజన్న ఆలయ ఈవో స్పందించి అధికారులను మోసం చేసి కోడెలను అమ్ముకొని భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న ఆ రైతుపై విచారణ చేపట్టి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసారు.

# సెప్టెంబర్‌లో భారత్‌లో ఆస్ట్రేలియా ఏ జట్టు

## నాలుగు రోజుల వన్డే మ్యాచ్‌ల కోసం కంగారూ కుర్రాళ్లు సిద్ధం



భారత గడ్డపై క్రికెట్ ఆడేందుకు ఆస్ట్రేలియా ఏ జట్టు సన్నద్ధమవుతోంది. భారత ఉపఖండం పరిస్థితులను అనుభవించేందుకు ఆసీస్ యువ క్రికెటర్లు సెప్టెంబర్‌లో భారత్‌కు రానున్నారు. భారత ఏ జట్టుతో నాలుగు రోజుల మ్యాచ్‌లు, వన్డే సిరీస్‌లో తలపడనున్న కంగారూ ఏ జట్టు కోసం ఆస్ట్రేలియా సెలెక్టర్లు గురువారం 14 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆడిన నాథన్ మెక్‌స్వీనే, సామ్ కొన్‌స్టాస్, స్పిన్నర్ టాడ్ మర్ఫీ ఈ జట్టులో ఉన్నారు. భారత ఉపఖండం క్రికెటర్లకు సవాళ్లతోపాటు నైపుణ్యాలను పెంచుకునే అవకాశాలను అందిస్తుందని, ఇలాంటి సిరీస్‌లు భవిష్యత్ పర్యటనలకు ఆటగాళ్లను సిద్ధం చేస్తాయని చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలిపారు. సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు ఇరు జట్లు పోటీపడనున్నాయి. సెప్టెంబర్ 16న లక్నోలో తొలి నాలుగు రోజుల మ్యాచ్‌తో సిరీస్ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 23-26న అదే మైదానంలో మరో నాలుగు రోజుల మ్యాచ్ జరుగనుంది. ఆ తర్వాత కాన్పూర్‌లో సెప్టెంబర్ 30, అక్టోబర్ 3, అక్టోబర్ 5 తేదీల్లో మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనున్నాయి. నాలుగు రోజుల మ్యాచ్‌ల స్క్వాడ్‌లో గ్జావియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నొలి, జాక్ ఎడ్వర్డ్స్, అరోన్ హార్డీ, క్యాంప్‌బెల్ కెల్లవే, సామ్ కొన్‌స్టాస్, నాథన్ మెక్‌స్వీనే, లాన్సే మోరిస్, టాడ్ మర్ఫీ, ఫెర్గూస్ ఓనీల్, ఒలివర్ పీకే, జోష్ ఫిలిప్, కొరే రిచిసిలో, లియామ్ స్కాట్ ఉన్నారు. వన్డే స్క్వాడ్‌లో కూపర్ కొన్నొలి, హ్యారీ డిక్సన్, జాక్ ఎడ్వర్డ్స్, సామ్ ఎలాయిట్, జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్, అరోన్ హార్డీ, మెకెంజీ హార్వే, టాడ్ మర్ఫీ, తన్వీర్ సంగా, లియామ్ స్కాట్, లచీ షా, టామ్ స్ట్రేకర్, విల్ సథర్‌లాండ్, కల్లమ్ విడ్లర్ ఉన్నారు.

# సిరాజ్‌కు తగిన గుర్తింపు రాలేదన్న సచిన్

అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగాడు. ఓవల్ టెస్టులో ఐదో రోజు తొలి సెషన్‌లో సంచలన స్పెల్‌తో మూడు వికెట్లు పడగొట్టి, రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. సిరీస్ సమం కావడంలో కీలక పాత్ర పోషించిన సిరాజ్‌పై మాజీ క్రికెటర్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. బుమ్రా గైర్హాజరీలో పేస్ దళానికి నాయకత్వం వహించి, ఐదు టెస్టులు ఆడిన సిరాజ్‌కు తగిన గుర్తింపు రాలేదని సచిన్ టెండూల్కర్ అభిప్రాయపడ్డాడు.

# పాడుబడిన కుండిలో ఫ్యాక్స్ చైర్మన్ తల్లి మృతదేహం

## మేన్నేని రాజనర్సింగరావు తల్లి ప్రేమలత హత్య కేసులో కీలక పురోగతి

### సురభి రఘునందన్ రావు లొంగుబాటు



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 07 (జనం సాక్షి):** నాచుపెల్లి గ్రామానికి చెందిన ఫ్యాక్స్ చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు తల్లి ప్రేమలత దారుణ హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. స్థానికుల సమాచారం ప్రకారం, గత కొన్నేళ్లుగా ఒంటరిగా నివసిస్తున్న ప్రేమలతను బుధవారం అర్ధరాత్రి దారుణంగా కొట్టి చంపినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. హత్యానంతరం ఆమె మృతదేహాన్ని ఇంటి సమీపంలోని పొదల్లో ఉన్న పాడుబడిన నీటి సంపులో విసిరినట్లు తెలుస్తోంది. గురువారం తెల్లవారుజామున స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, డాగ్ స్క్వాడ్ సహాయంతో పరిసర ప్రాంతాలను గాలించారు. జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, మల్యాల సీఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్ఐ సందీప్ క్రైమ్ స్పాట్‌ను పరిశీలించారు. సంఘటనా స్థల పరిశీలనలో హత్యను ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు చేసినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. నిందితుడికి ఆ ప్రాంతంపై ముందస్తు అవగాహన ఉన్నట్లు స్పష్టమవుతోంది. మృతదేహాన్ని మాయం చేసేందుకు నిందితుడు మొదట పాడుబడిన బావి వైపు లాక్కెళ్లినట్లు రక్తపు మరకలు సూచిస్తున్నాయి. అయితే, బావి గతంలో పూడ్చివేయడంతో, తిరిగి ఇంటి సమీపంలోని పొదల్లో ఉన్న నీటి సంపులో మృతదేహాన్ని పడేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో కీలక పురోగతిగా, సురభి రఘునందన్ రావు అనే వ్యక్తి పోలీసుల ముందు లొంగిపోయి, తానే ప్రేమలతను హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. హత్య వెనుక గల కారణాలు, ఇతర వివరాలను లోతుగా విచారించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలిని హత్య చేయాల్సిన అవసరం ఎవరికి ఉందనేది ఇప్పటికీ ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది.

# బీసీసీఐ కొత్త కోచ్‌ల వేట

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో యువ క్రికెటర్ల భవిష్యత్తును మెరుగు పరిచేందుకు కొత్త కోచ్‌ల వేటను ప్రారంభించింది. ప్రస్తుత బౌలింగ్ కోచ్ ట్రాయ్ కూలే కాంట్రాక్ట్ త్వరలో ముగియనుండటంతో, ఆ స్థానంలో భారత మాజీ పేసర్‌ను నియమించాలని బీసీసీఐ భావిస్తోంది. ఆగస్టు 20లోపు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ బీసీసీఐ ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమైన సీఓఈలో బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటాక్ టీమిండియా బృందంలో చేరగా, స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహతులే ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్‌లో సహాయక సిబ్బందిగా చేరారు. ఈ నేపథ్యంలో బ్యాటింగ్, బౌలింగ్, స్పోర్ట్స్ సైన్స్ మెడిసిన్ కోచ్‌ల నియామకాల కోసం బీసీసీఐ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. కోచ్‌ల ఎంపికకు ఫస్ట్ క్లాస్ లేదా అంతర్జాతీయ క్రికెట్ అనుభవం, బీసీసీఐ లెవల్ 2 లేదా లెవల్ 3 కోచింగ్ సర్టిఫికెట్, రాష్ట్ర లేదా యూత్ స్థాయిలో కనీసం ఐదేళ్ల కోచింగ్ అనుభవం తప్పనిసరి అని బీసీసీఐ స్పష్టం చేసింది. 2021 నుంచి ఎన్‌సీఏలో బౌలింగ్ కోచ్‌గా పనిచేస్తున్న ఆస్ట్రేలియా మాజీ ఫస్ట్ క్లాస్ క్రికెటర్ ట్రాయ్ కూలే యువ బౌలర్ల నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు గణనీయమైన కృషి చేశాడు. అయితే, అతడి కాంట్రాక్ట్ పొడిగింపుపై బీసీసీఐ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కూలే స్థానంలో మాజీ పేసర్ వీఆర్‌వీ సింగ్ నియామకం లాంఛనమేనని, అతడు గతంలో కూలే ఆధ్వర్యంలో పనిచేసిన అనుభవం ఉన్నట్లు సమాచారం. సీఓఈని జై షా, రోజర్ బిన్నీ, రాజీవ్ శుక్లా ప్రారంభించారు.

# కప్ అందిస్తాడా!

- దులీప్ ట్రోఫీలో నార్త్‌జోన్ సారథిగా శుభ్‌మన్ గిల్
- ఇంగ్లండ్ సిరీస్ స్ఫూర్తితో కప్ కొట్టేనా?



ఇంగ్లండ్ గడ్డపై సీనియర్లు లేకున్నా సిరీస్ సమం చేసి నాయకుడిగా ముద్ర వేసిన శుభ్‌మన్ గిల్ దేశవాళీ క్రికెట్‌లోనూ సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. ఆగస్టు నెలాఖర్లో ప్రారంభమయ్యే దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ కెప్టెన్‌గా గిల్ ఎంపికయ్యాడు. గురువారం సెలెక్టర్లు గిల్ నాయకత్వంలో 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించారు. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానాతో పేస్ విభాగం బలంగా ఉంది. గిల్ ఆసియా కప్‌లో ఆడితే శుభం రొహిల్లా కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని సెలెక్టర్లు తెలిపారు. నార్త్ జోన్ స్క్వాడ్‌లో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శుభం ఖజురియా, అంకిత్ కుమార్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదొని, యశ్ దయాల్, అంకిత్ కల్సి, నిశాంత్ సింధు, సాహిల్ లొత్రా, మయాంక్ దగర్, యధ్‌వీర్ సింగ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, అన్షుల్ కంభోజ్, అఖీబ్ నబీ, కన్హయ్య వధావన్ (వికెట్ కీపర్) ఉన్నారు. గిల్, అర్ష్‌దీప్, హర్షిత్‌లు ఆసియా కప్‌కు ఎంపికైతే వారి స్థానంలో శుభం రొహిల్లా, గుర్నూర్, అనుజ్ థక్రాల్ ఆడతారు. స్టాండ్‌బై ఆటగాళ్లుగా శుభం అరోరా, జస్కరణ్‌వీర్ సింగ్, రవి చౌహన్, అబిడ్ ముస్తాక్, నిషంక్ బిర్లా, ఉమర్ నజీర్, దివేవ్ శర్మ ఉన్నారు. ఇంగ్లండ్ పర్యటనలో గిల్ టెస్టు కెప్టెన్‌గా అద్భుతంగా రాణించాడు. లీడ్స్‌లో ఓటమితో సిరీస్ ఆరంభమైనా, బర్మింగ్‌హామ్‌లో రెండు శతకాలతో చెలరేగి రికార్డు విజయం సాధించాడు. లార్డ్స్‌లో 21 పరుగుల తేడాతో ఓటమి చెందినా, మాంచెస్టర్‌లో సుందర్, జడ్డూల శతకాలతో డ్రా సాధించాడు. ఓవల్ టెస్టులో యశస్వీ జైస్వాల్ సెంచరీ, సిరాజ్ స్పెల్‌తో అద్భుత విజయంతో సిరీస్ సమం చేశాడు. 754 రన్స్‌తో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన గిల్, దులీప్ ట్రోఫీలోనూ అదే ఉత్సాహంతో నార్త్ జోన్‌ను టైటిల్ వైపు నడిపించేందుకు సిద్ధమవుతున్నాడు.

**నార్త్ జోన్ స్క్వాడ్:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శుభం ఖజురియా, అంకిత్ కుమార్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదొని, యశ్ దయాల్, అంకిత్ కల్సి, నిశాంత్ సింధు, సాహిల్ లొత్రా, మయాంక్ దగర్, యధ్‌వీర్ సింగ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, అన్షుల్ కంభోజ్, అఖీబ్ నబీ, కన్హయ్య వధావన్ (వికెట్ కీపర్). రీప్లేస్‌మెంట్స్: శుభం రొహిల్లా (గిల్), గుర్నూర్ (అర్ష్‌దీప్ సింగ్), అనుజ్ థక్రాల్ (హర్షిత్ రానా). స్టాండ్‌బైస్: శుభం అరోరా, జస్కరణ్‌వీర్ సింగ్, రవి చౌహన్, అబిడ్ ముస్తాక్, నిషంక్ బిర్లా, ఉమర్ నజీర్, దివేవ్ శర్మ.

# ఢిల్లీకి అక్రమంగా గంజాయి

- ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా బోర్డర్ నుండి తెలంగాణా మీదుగా..
- అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్
- 65 లక్షల విలువ చేసే 250 కిలోల గంజాయి, రెండు కార్లు స్వాధీనం
- చిట్యాల పీఎస్ వివరాలు వెల్లడించిన నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి



**నల్గొండ బ్యూరో (జనంసాక్షి) :**
గంజాయి అక్రమ రవాణా అడ్డుకునేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. గంజాయి మాఫియా ఎక్కడా తగ్గడం లేదు. ఒక రూట్లో పోలీసులు కట్టడి చేస్తే మరో రూట్లో సరఫరా చేస్తూ పట్టుబడుతున్నారు. గురువారం నల్గొండ జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడటం కలకలం రేపింది. నల్లగొండ జిల్లా చిట్యాల హైవే 65పై గంజాయి రవాణా చేస్తున్నారన్న సమాచారంతో పోలీ సుల తనిఖీలు నిర్వహించారు. రహస్యంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నారు. మూడు కార్లలో గంజాయి రవాణా చేస్తున్న ఏడుగురు నిందితులలో ఆరుగురు పరారయ్యారు. ఒకరిని అరెస్టు చేశారు. మొత్తం 125 ప్యాకెట్లలో సుమారు 250 కేజీల గంజాయి, రెండు కార్లు (డీఎల్ 4సి ఏఎన్ 8182, డీఎల్ 9సి ఏఎన్ 6689), 6 సెల్ ఫోన్స్, ఏపీ రిజిస్ట్రేషన్ ఉన్న నెంబర్ ప్లేట్స్ స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని ఢిల్లీకి తరలిస్తుండగా పక్క సమాచారంతో మాటువేసి చిట్యాల పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న నూర్ మహ్మద్ అలియజ్ రాజా అనే ఏ3పై కేసు నమోదు చేసి రిమండ్ కి తలించారు. పరారిలో ఉన్న నిందితులను ఢిల్లీ, యూపీకి చెందిన వారిగా గుర్తించారు. త్వరలోనే వారిని పట్టుకుంటామని నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి వెల్లడించారు. దుండగులు గంజాయిని తరలించేందుకు ప్రత్యేక యాప్ క్రియేట్ చేసి రవాణా చేస్తున్నారు. ప్రధాన నిందితుడు మోనిస్ అలియాస్ రాహుల్ మిశ్రా ప్రత్యేక అప్ తో ఢిల్లీ నుంచి గంజాయి తరలింపును మానిటరింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. స్మగలర్లకు ఒక్కరికి రూ.20 వేల చొప్పున ఇస్తూ దిశానిర్దేశం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్షరదాం, కశ్మీర్ గేట్ వరకు తరలించి అక్కడ వేరే వ్యక్తుల అప్పగిస్తారని డీఎస్పీ తెలిపారు. కేసును చేదించిన నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సీఐ కే నాగరాజు ఆధ్వర్యంలో చిట్యాల ఎస్సై ఎం రవి కుమార్, వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మల్లేష్, మొహసిన్ పాషా, కానిస్టేబుల్ వెంకన్న, రాజేష్, మహేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# సమన్వయంతో పనిచేయండి

## రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 07 (జనం సాక్షి) :**
అధ్యాపకులు సమన్వయంతో పని చేస్తూ మంచి ఫలితాలను సాధించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న ఆదేశించారు. ఆయన గురువారం ఉదయం నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ కూడా ఆయన వెంట ఉన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ బుద్ధిరాజ్ అధ్యక్షతన కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. అధ్యాపకులందరూ రాష్ట్ర ఇంటర్ బోర్డు సూచించిన టైం టేబుల్ ప్రకారమే తరగతులు నిర్వహించాలని, అలాగే ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఎంసెట్ జేఈఈ మెయిన్స్ లో ర్యాంకులు సాధించేందుకు గాను ఫిజిక్స్ వాళ్ల యాప్ ఆన్లైన్ తరగతులను నిర్వహించి విద్యార్థులను చైతన్యవంతం చేయాలని అన్నారు. కళాశాల మైదానాన్ని, తరగతి గదులను ఆయన స్వయంగా పరిశీలించి ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కల పెంపకం, మైదానం చదును చేయించి విద్యార్థులకు చదువుకోవాలనే ఆహ్లాదకర వాతావరణం కల్పించి సౌకర్యవంతంగా తీర్చిదిద్దడం పై ఆయన అభినందించారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెరగడం పట్ల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ చేస్తున్న కృషిని అభినందించారు.

## డా.బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో

# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 04 (జనంసాక్షి) :**
నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మహిళల కోసం ఉచితగా కుట్టు శిక్షణా కార్యక్రమం గురువారం రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డా. బి.ఎన్.రావు మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో హుజూరాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, నూకపల్లి నాక్ కేంద్రాల ద్వారా పలువురు నిరుపేద మహిళలను ఎంపిక చేసి నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. ఈ శిక్షణ ప్రోగ్రాం ప్రారంభ వేడుకలో ఫౌండేషన్ చైర్మన్ డా. బి.ఎన్. రావు, సెక్రటరీ ఝాన్సీ, గంగ, నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్ , నాక్ సిబ్బంది పాల్గొన్నారు. ట్రైనింగ్ పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రామాణిక శిక్షణా సర్టిఫికెట్ లు పంపిణీ చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, మహిళా శక్తి ని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ఫౌండేషన్ ముందుకు సాగుతుందని డా.బి.ఎన్. రావు అన్నారు. రానున్న రోజులలో మరిన్ని నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నామని ఫౌండేషన్ చైర్మన్ డా. బి.ఎన్. రావు, నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. రమేష్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## అల్ఫోర్స్ హైస్కూల్ లో ఉత్కంఠ భరితంగా సీబీఎస్ఇ

# క్లస్టర్ 7 టేబుల్ టెన్నిస్ పోటీలు



**కరీంనగర్, ఆగస్టు 07 (జనంసాక్షి) :** క్రీడల ద్వారా విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందని విజయం సాధించడానికి ఆసక్తి పెంపొందించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ హైస్కూల్ (సిబిఎస్ఇ) ప్రాంగణంలో నిర్వహిస్తున్నటువంటి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బుధవారం రోజు ప్రారంభించినటువంటి టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నదని తెలిపారు. వివిధ పాఠశాల నుంచి విచ్చేసినటువంటి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి చాటుతూ క్రీడా రంగానికి వన్నెతెస్తున్నానని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు తెలిపారు. ఈ క్రమంలో రెండో రోజులో భాగంగా నిర్వహించేటువంటి టీం ఈవెంట్లలో అండర్ 14 బాలికల విభాగంలో టీం ఈవెంట్లో విపిఎస్ పబ్లిక్ స్కూల్, టైం స్కూల్ పై ఒక పాయింట్ తేడాతో గెలిచింది. అండర్ 17 విభాగంలో శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ 3-0 పాయింట్ల తో సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్‌పై గెలిచింది. అండర్ 19 విభాగంలో శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల సర్ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ పై 0-3 పాయింట్ల తేడాతో గెలిచిందని వారు తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

- సాగుకు రైతులు ముందుకు రావాలి
- నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 07 (జనం సాక్షి):** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గురువారం డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీల సందర్భంగా సహకార సంఘం ఎరువుల గోడౌన్ వద్ద స్థానిక రైతులతో సమావేశమై, ఆయిల్ పామ్ సాగు యొక్క ప్రయోజనాలను వివరించారు. నూత్‌పల్లి గ్రామ ఆదర్శ రైతు గోపిడి గంగారెడ్డి తన అనుభవాలను పంచుకుంటూ, మూడేళ్ల క్రితం నాలుగు ఎకరాల్లో ప్రభుత్వ సబ్సిడీతో ఆయిల్ పామ్ సాగు చేసి, తొలి దిగుబడి పొందినట్లు తెలిపారు. అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం సమకూరిందని, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందాయని చెప్పారు. ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేట, సత్తుపల్లిలో ఆయిల్ పామ్ సాగును అధ్యయనం చేసి, ఈ పంట అధిక లాభదాయకమని గుర్తించి సాగు చేసినట్లు వివరించారు. పసుపు, మొక్కజొన్నలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు శ్రేయస్కరమని, ప్రీ-యూనిక్ కంపెనీ మద్దతు ధరతో పంటను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పంట సాగులో శ్రమ తక్కువని, ఇబ్బందులు లేవని గంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ గంగారెడ్డిని అభినందిస్తూ, ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ సాగుతో ఆర్థిక పరిపుష్టి సాధించాలని సూచించారు. జిల్లాలో ఈ పంటకు అనుకూల వాతావరణం, చేపూర్ వద్ద నాణ్యమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని, స్థానికంగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని తెలిపారు. వంట నూనె, ఇతర ఉత్పత్తుల్లో ఆయిల్ పామ్‌కు మంచి డిమాండ్ ఉందని, ఎకరానికి రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చని చెప్పారు. ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, ఎకరానికి సాలీనా రూ.4200 నాలుగేళ్లపాటు ఇన్‌పుట్ సబ్సిడీ, మొక్కలపై సబ్సిడీ అందిస్తోందని, ఆయిల్ పామ్ బోర్డు ద్వారా మద్దతు ధరతో కంపెనీలు పంటను కొనుగోలు చేస్తాయని వివరించారు. ఒక్కసారి సాగు చేస్తే 30 ఏళ్లపాటు ఆదాయం పొందవచ్చని, ఎకరానికి 10 టన్నుల దిగుబడి, అంతర పంటలతో అదనపు లాభాలు సాధ్యమని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకొచ్చే రైతులకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## ఢిల్లీలో కేంద్ర పౌరవిమానయాన శాఖ

# మంత్రిని కలిసిన సుడా చైర్మన్




**కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :**
కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడును ఢిల్లీలోని రాజ్ భవన్ మంత్రిత్వ కార్యాలయంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లా కేంద్రమైన కరీంనగర్ సమీపంలో విమానాశ్రయం ఏర్పాటుకు సర్వే జరిపి నిధులు మంజూరు చేయాలని కోరారు. గతంలో సర్వే చేయడం జరిగిందని ఆది కార్యరూపం దాల్చలేదని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక మంది దేశ విదేశాలలో నివసిస్తున్నారని అంతే కాకుండా గ్రానైట్ పరిశ్రమ విస్తరించి ఉండడం వల్ల వ్యాపారకార్య కలపాలకు అనుకూలంగా ఉంటుందని పరిశీంచవలసిందిగా నరేందర్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరినట్టు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో ఒక అధికార బృందాన్ని పంపిస్తామని విమానాశ్రయానికి అనుకూలమైన ప్రదేశాలను చూపించాల్సిందిగా నరేందర్ రెడ్డి కి సూచించినట్టు పేర్కొన్నారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో నరేందర్ రెడ్డి తో పాటు సుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి ఉన్నారు.

# ఎప్పటికీ ఎల్లో జెర్సీలోనే ఆడుతా : ఎంఎస్ ధోనీ

హైదరాబాద్: చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్ ఎంస్ ధోనీ.. ఆ జట్టుతోనే భవిష్యత్తులో కొనసాగనున్నాడు. ఇటీవల జరిగిన ఓ ఈవెంట్‌లో అతను ఆ క్లారిటీ ఇచ్చాడు. 2008 నుంచి ఐపీఎల్‌లో చెన్నై టీమ్‌తోనే ధోనీ ఆడుతున్నాడు. అతని సారథ్యంలో ఆ జట్టు అయిదుసార్లు టైటిల్ కూడా నెగ్గింది. అయితే గత కొన్ని సీజన్ల నుంచి సీఎస్కే జట్టు సరిగా పర్ఫార్మ్ చేయడం లేదు. దీంతో ధోనీ కెప్టెన్సీ సామర్థ్యంపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. చివరి సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ .. సీఎస్కే కెప్టెన్‌గా బాధ్యలు చేపట్టాడు. ధోనీ కెరీర్ ముగిసిందా అన్న అనుమానాలకు అతనే తెరదింపాడు.మళ్లీ పసుపు రంగు జెర్సీలోనే ఐపీఎల్ ఆడుతారా అని అడిగిన ప్రశ్నకు ఎంస్ ధోనీ సమాధానం ఇచ్చారు. తన నిర్ణయం తాను తీసుకునేందుకు చాలా సమయం ఉందని, ఎప్పుడూ ఎల్లో జెర్సీలోనే ఆడుతానన్నాడు.

జనంసాక్షి www.janamsakshi.org
శుక్రవారం 8 ఆగస్టు 2025

# పెండింగ్ నిధులు విడుదల చేయండి

- కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవితో తెలంగాణ మంత్రి సీతక్క భేటీ
- అనేక అభివృద్ధి పథకాలపై చర్చ
- ములుగు జిల్లాకు నిర్భయ నిధి కింద రూ.10 కోట్లు మంజూరు
- ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క



**ఢిల్లీ, ఆగస్ట్ 7 (జనంసాక్షి) :** కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ నిధుల విడుదల కోసం విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం మహిళా, శిశు సంక్షేమ రంగాల్లో అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని, అందుకు అదనపు నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. మిషన్ వత్సల్య పథకం కింద 22 వేల మంది అనాథ పిల్లల సంరక్షణ కోసం రూ.105 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పీవీటీజీ ప్రాంతాల్లో 216 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం కోసం రూ.5 కోట్లు, పోషణ అభియాన్ కింద పెండింగ్‌లో ఉన్న రూ.71 కోట్లతో పాటు, అదనంగా రూ.17 కోట్లు మంజూరు చేయాలని అభ్యర్థించారు. కౌమార బాలికల నైపుణ్యాభివృద్ధి కోసం రూ.220 కోట్లు, అలాగే అడోలెసెంట్ గర్ల్స్ ప్రోగ్రామ్ కింద రూ.7 కోట్లు విడుదల చేయాలని కోరారు. గత ఆర్థిక సంవత్సరంకి చెందిన 4వ త్రైమాసిక నిధులు రూ.54 కోట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 1వ త్రైమాసికానికి రూ.200 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిధులు అంగన్‌వాడీ సేవల బలోపేతానికి ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ విజ్ఞప్తులపై స్పందించిన కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి, ములుగు జిల్లాకు నిర్భయ ఫండ్ కింద రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే, పెండింగ్ నిధులను త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి హామీకి మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, తెలంగాణ చేనేత చీరను కేంద్ర మంత్రికి సీతక్క బహుకరించగా ..కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి అభినందించారు.

# తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి

- షూటింగ్‌లకు అనుగుణంగా ఆకర్శించేలా చర్యలు
- జయేశ్ రంజన్ అధ్యక్షతన ప్రత్యేక భేటీలో నిర్ణయం



**హైదరాబాద్, ఆగస్ట్7 (జనంసాక్షి) :** సినిమా షూటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై అధికారుల స్థాయిలో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక , సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు గాను ఈ సమావేశం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్ లు, ఎగ్జిబిషన్‌లు ఈవెంట్ వేదికలు, ట్రావెల్, హాస్పిటాలిటీ, ఏవియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాల నుండి దాదాపు 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర ర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. పరిశ్రమ స్టేక్తో హోల్డర్లతో పాటు-, ఈ సమావేశంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శ్రీమతి స్నేహజ , వల్లూరు క్రాంతి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకలు కూడా పాల్గొన్నారు. ఈ అంశంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఆగస్టు చివరి నాటికి లేదా ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి ప్రకటించ జరుగుతుందని జయేష్ రంజన్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారితో కలిసి ఫిల్మ్ టూరిజం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ- మేనేజ్‌మెంట్ గచ్చిబౌలి కు సంబంధించి స్టేక్ హోల్డర్ల సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఫిల్మ్ స్టూడియోలు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్, ఫారెస్ట్, ఎండోమెంట్స్ ,హెరిటేజ్ తెలంగాణ వంటి ప్రభుత్వ విభాగాల నుండి దాదాపు ఇరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుండి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ పాలసీలపై చర్చించారు.



# జర్నలిస్టులకు ఇంటి స్థలాలివ్వండి

- ఢిల్లీలో సీఎం రేవంత్ కు డీజేహెచ్ఎస్ విన్నపం

**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** తెలంగాణలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్ఎస్) కోరింది. ఈ మేరకు ఢిల్లీలో గురువారం డీజేహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి, డైరెక్టర్ ప్రతాపరెడ్డి, సభ్యులు నవీన్ దుమ్మాజీ, సతీష్ యాదవ్ తదితరులు ఆయన నివాసంలో కలిశారు. ఫ్యూచర్ సిటీలో ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాలు విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఉన్న విషయాన్ని సీఎం ప్రస్తావించారు. ఎలాగైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బొల్లోజు రవి, ప్రతాప్ రెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# మన జిల్లాకో పనికిమాలిన మంత్రి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



**మెదక్, ఆగస్ట్7 (జనంసాక్షి) :** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌లను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మెదక్ జిల్లాకి ఓ పనికి మాలిన మంత్రి ఉన్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంట్లో నుంచి బయటికి రాడని.. కమీషన్లు, పర్సెంటేజీల గురించి మాత్రమే పట్టించుకుంటాడని విమర్శించారు. జిల్లా మంత్రి ఒకరైతే.. జిల్లా మీద పెత్తనం చేలాయించేటాయన ఇంకో జిల్లావారు అంటూ మండిపడ్డారు. రైతు ధర్నాలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులపై ఫైర్ అయ్యారు. మన జిల్లా మంత్రి ఒకడైతే.. జిల్లా మీద పెత్తనం చేలాయించేటోడు ఇంకో జిల్లావాడు. వేరే జిల్లా వాడికి మన జిల్లా గురించి ఏం తెలుసు అంటూ వ్యాఖ్యానించారు.

# శిబూసోరేన్ అంత్యక్రియలకు వెళ్లారు

- రాహుల్, ఖర్గే అందుకే జంతర్‌మంతర్ ధర్నాకు రాలేదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరణ



**న్యూఢిల్లీ, ఆగస్ట్7 (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరుతూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గైర్హాజరైన అంశంపై చిట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరణ ఇచ్చారు. ఢిల్లీ ధర్నాకు ఇండియా కూటమి నేతలు వచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జార్ఖండ్ మాజీ సీఎం శిబుసోరేన్ అంత్యక్రియలకు వెళ్లారని అందుకే గైర్హాజరైనట్టు- తెలిపారు. ఇండియా కూటమిలో కీలక నేత చనిపోతే పోకుంటే ఎలా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కి పుస్తకాలు రాసే అలవాటు ఉంటే. పదేళ్లలో ఎన్నో పుస్తకాలు రాసే వాళ్ళమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేటీఆర్.. 20 నెలలకే పేర్లు రాసి పెడతా అంటున్నారని.. తాము పదేళ్లలో ఎంతో ఇబ్బంది పడ్డామన్నారు. వాళ్ళ లాగ తాము అరెస్టులు.. కేసులు పెట్టడం లేదన్నారు. నో పాలిటిక్స్... తనకు అభివృద్ధి ముఖ్యమన్నారు. నేషనల్ హైవే పనుల మీద ఢిల్లీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్ఎలబిసి పనులు పూర్తి చేద్దాం అనుకుని పని మొదలుపెడితే... దిష్టి తగిలినట్టుంది.. కూలిందన్నారు. జగదీష్ రెడ్డి లాంటి వాళ్ళ పేర్లు నా ముందు తియ్యకండి. జగదీశ్ రెడ్డి లెవెల్‌కి నన్ను దిగజార్చకండని అసహనం వ్యక్తం చేశారు. సినిమా కార్మికుల సమస్యలపై స్పందిస్తూ.. రేపు సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దిల్ రాజు వాళ్ళను రేపు రమ్మని చెప్పానని, కార్మికుల సమస్యలపై చర్చ చేసి మాట్లాడతానన్నారు.

# కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్

### హైదరాబాద్‌లో పనిచేయడం అదృష్టమని వ్యాఖ్య



**హైదరాబాద్, ఆగస్ట్7 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లో కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో యుఎస్ కాన్సుల్ జనరల్‌గా పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో గర్వకారణమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా అంతటా యుఎస్-ఇండియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి తాను ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. భారత్, అమెరికా మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపర్చడానికి తాను ప్రాధాన్యమిస్తానని స్పష్టం చేశారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. హైదరాబాద్‌ను గొప్ప ప్రాంతంగా అభివర్ణించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ స్థానంలో లారా విలియమ్స్ వచ్చారు. ఆమె గతంలో యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్‌లో ఎంటర్‌ప్రైజ్ సర్వీసెస్‌కు డిప్యూటీ- చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా పనిచేశారు. వాషింగ్టన్‌లోని దౌత్యవేత్తలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాయబార కార్యాలయాలను అనుసంధానించే సమాచార సాంకేతిక వేదికల సూట్‌ను నిర్వహించారు. తన కెరీర్ మొత్తంలో సున్నితమైన డేటాను భద్రపరచడం, ప్రజా దౌత్యాన్ని విస్తృతం చేయడానికి వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటి విధులు చేపట్టారు. నికోసియా, అల్జీర్స్, రోమ్, మెక్సికో నగరాల్లోని అమెరికా రాయబార కార్యాలయాలలో విధులు నిర్వర్తించారు. వాషింగ్టన్, డి.సి.లోని విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయంలో సైతం డిప్లొమాటిక్ టెక్నాలజీ బ్యూరో, సెక్రటరీ ఆపరేషన్స్ సెంటర్, రిక్రూట్‌మెంట్ ఆఫీస్, ఫారిన్ సర్వీస్ ఇన్స్టిట్యూట్ స్కూల్ ఆఫ్ అప్లైడ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సైబర్‌స్పేస్, డిజిటల్ పాలసీ బ్యూరో, సెంటర్ ఫర్ అనలిటిక్స్ వంటి పదవులతో సహా విభిన్న పోర్ట్‌ఫోలియోలను నిర్వహించారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించండి

### సింగరేణి సిఎండికి వినతి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కొరిమి రాజకుమార్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పలు కార్మిక సమస్యలపై చర్చలు జరిపారు. అందులో భాగంగా ప్రథమంగా సిఎండి, డైరెక్టర్ల స్ట్రక్చర్ సమావేశంలో ఒప్పుకున్న పలు కార్మికుల సమస్యలపై 15 రోజుల్లో సర్క్యులర్లు యాజమాన్యం విడుదల చేస్తుందని తెలిపారు. కాగా మైనింగ్, ట్రేడ్స్ మెన్ ఉద్యోగులు మెడికల్ అన్‌ఫిట్ అయితే వారికి సర్ఫేస్ లో సుటబుల్ జాబ్ ఇవ్వడానికి, ఈపి ఆపరేటర్లకు. డీ టు సీ, సీ టూ బీ గ్రేడ్ వారికి వెకెన్సీస్ తో సంబంధం లేకుండా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అదే విధంగా మారుపేర్ల విషయంపై అడ్వకేట్ జనరల్ దగ్గర ఉన్నందున యాజమాన్యం మారు పేర్ల సమస్యని వెంటనే పరిష్కారం అయ్యేలా ప్రభుత్వంతో పాటు అడ్వకేట్ జనరల్‌ను సంప్రదించి సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అదేవిధంగా ఇటీవల జరిగిన మెడికల్ బోర్డులో 55 మంది బోర్డుకి హాజరు అవ్వగా ఐదుగురుని మాత్రమే అన్‌ఫిట్ చేశారని, వారికి మళ్ళి మెడికల్ బోర్డు పెట్టాలని కోరుతూ మెమొరాండం అందించారు. ఈ విషయంపై సిఎండి సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు.

# ఆర్టీసీలో ఉద్యోగాల పేరుతో ఎర

- బ్రోకర్లతో జాగ్రత్త అంటూ సజ్జన్నార్ హెచ్చరిక



**హైదరాబాద్, ఆగస్ట్7 (జనంసాక్షి) :** టీజీఎస్ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఉద్యోగాలు పైరవీలతో రావని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు- ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడ నుందన్నారు. ఈ నియామక ప్రక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. అడ్డదారుల్లో ఎవరికీ కూడా ఉద్యోగాలు రావు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్టీసీలో ఉద్యోగాల పేరిట ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోందని పేర్కొన్నారు.

# నకిలీ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

- మూడు రాష్ట్రాల్లో ఈడీ సోదాలు

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 7 (జనంసాక్షి) :** రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జీఎస్టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మూడు రాష్ట్రల్లోని సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి.



# ప్రధాని మోడీతో కమలహాసన్ భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్ట్7 (జనంసాక్షి) :** ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన నటుడు కమలహాసన్ ప్రధాని నరేంద్ర మోదీని గురువారం కలిశారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. కీళడి గురించి చర్చించా. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరానని తెలిపారు. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్.. రాజ్యసభ ఎంపీగా జులైలో ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'థగ్‌లైఫ్'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు.

# నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టివేత



**హైదరాబాద్, ఆగస్ట్7 (జనంసాక్షి) :** నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టుబడింది. ఇటీవల దాడులుచేయడంతో పాటు కూపీ లాగడంతో పాటు పలుచోట్ల నిఘా పెట్టారు. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.. నగరంలోని చైతన్యపురిలో ఓ వ్యక్తి వద్ద గంజాయి లభించడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. వాటిని విక్రయిస్తున్న వ్యక్తులు చిక్కారు. వారి నుంచి 11.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్యపురిలో భూక్య శ్రీకాంత్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి అతడి నుంచి 340 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అది ఎక్కడ నుంచి వచ్చిందని అతడిని ప్రశ్నించినప్పుడు అబ్బాస్ అనే వ్యక్తి వద్ద నుంచి తీసుకొచ్చానని నిందితుడు చెప్పాడు. అతడు ఇచ్చిన సమాచారంతో అతడి ఇంటికి వెళ్తే 850 గ్రాముల గంజాయి లభించింది. పోలీసులు అతడిని కూడా అరెస్టు చేసి విచారించారు. రెండో నిందితుడిని ఆరా తీయగా.. నడిమింటి మమత అనే మహిళ ఇంట్లో 10.693 కిలోల గంజాయి పట్టుబడింది. వీటి విలువ రూ.6లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ రెండు కేసుల్లో నలుగురిపై కేసు నమోదు చేశామని, ముగ్గురిని అరెస్టు చేయగా.. ఒకరు పరారీలో ఉన్నారని చెప్పారు.

# ఎంజీయూలో విద్యార్థుల ఆందోళన

**నల్లగొండ (జనంసాక్షి) :** నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్శిటీలో గురువారం విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. అటెండెన్స్ లోపం కారణంగా పలువురు విద్యార్థులను డిటెండ్ చేసిన యూనివర్సిటీ చర్యను వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆర్ట్స్ కాలేజీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. వైస్ ఛాన్సలర్ విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు వీసీ చొరవ తీసుకోవాలన్నారు లేదంటే నిరసన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ, బీఆర్ఎస్వీ, పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370